

టీటీడీకి రూ.కోటి విరాళం అందజేసిన కోల్‌కతా ట్రస్టు

# అఖండ భూమి

AKANDA BHOOMI TELUGU DAILY

ఎడిటర్ : యం. ఈశ్వరయ్య సంచలన దినపత్రిక



ఖమేనీ అంత్యక్రియల షెడ్యూల్ ఖరారు.. జూలై 4న షురూ

పచురణ: కర్నూలు,ఆంధ్రప్రదేశ్ సంపుటి : 04 సంచిక : 109 ఎడిటర్ : ఎం ఈశ్వరయ్య పేజిలు : 08, సోమవారం 15-06-2026 సెల్ : 9440912389, 9490315559 వెల రూ. 2 రూ/

Published From kurnool : Circulated at Srikakulam,VishakaPatanam,Vijayanagaram, East Godavari, West Godavari, Krishna, Guntur, Prakasam, Nellore, Chittoor, Kurnool,


## మరావతి పనులు ఆగలేదు జోరుగా సాగుతున్నాయి



- అమరావతి రాజధాని పనులు శరవేగంగా జరుగుతున్నాయన్న మంత్రి
- పనులపై జరుగుతున్న విష ప్రచారాన్ని ఆపాలని హితవు
- వర్షం వస్తే పనులు ఆగిపోతాయన్న వార్తలను ఖండించిన లోకేశ్

పనుల పురోగతిని చూపిస్తూ 'ఎక్స్' వేదికగా వీడియో విడుదల ఆంధ్రప్రదేశ్ రాజధాని అమరావతిలో - మిగతా 2 లో

# సింగపూర్‌లో చంద్రబాబుకు ఘనస్వాగతం పలికిన తెలుగు ప్రజలు

- రెండు రోజుల పర్యటన కోసం సింగపూర్ చేరుకున్న సీఎం చంద్రబాబు
- ముఖ్యమంత్రికి ఘన స్వాగతం పలికిన తెలుగు ఎన్ఆర్ఐలు
- కుటుంబాలతో తరలివచ్చి అభిమానం చాటుకున్న ప్రవాసులు
- అందరినీ ఆప్యాయంగా పలకరించి ఫోటోలు దిగిన చంద్రబాబు
- తెలుగు ప్రజలు చూపిన ప్రేమ ఎంతో ఆనందాన్నిచ్చిందని వెల్లడి



2లో

ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి చంద్రబాబు రెండు రోజుల (జూన్ 15, 16) పర్యటన నిమిత్తం సింగపూర్ చేరుకున్నారు. ఈ సందర్భంగా అక్కడి తెలుగు ప్రజలు, ప్రవాస భారతీయులు (ఎన్ఆర్ఐలు) ఆయనకు

## మా ఫేస్‌బుక్ పేజీని బ్లాక్ చేశారు

కూటమి ప్రభుత్వంపై జగన్ ఆగ్రహం



- సోషల్ మీడియాలో కనిపించని వైసీపీ అధికారిక ఫేస్‌బుక్ పేజీ
- చంద్రబాబు ప్రభుత్వంపై జగన్ తీవ్ర ఆరోపణలు
- ప్రభుత్వ వైఫల్యాలను ప్రశ్నిస్తున్నందుకే ఈ చర్యలన్న జగన్
- పేజీని వెంటనే పునరుద్ధరించాలని డిమాండ్

న్యాయపరంగా పోరాడతామని స్పష్టీకరణ

వైసీపీ అధినేత జగన్ ఏపీ కూటమి ప్రభుత్వంపై తీవ్ర స్థాయిలో విరుచుకుపడ్డారు. తమ పార్టీ - మిగతా 2 లో

## భారతీయ నావికుల మృతి

ఈ బలహీన ప్రధాని దేశాన్ని కాపాడలేరంటూ రాహుల్ గాంధీ ఫైర్



- హర్మూజ్ జలసంధిలో భారత నావికుల మృతిపై మోదీ సర్కార్‌ను నిలదీసిన రాహుల్ గాంధీ
- అమెరికాకు ప్రభుత్వం దాసోహం అంటోందని తీవ్ర విమర్శలు
- భారతీయుల మృతి పట్ల అమెరికాలో పశ్చాత్తాపం లేదని ఆవేదన
- ఈ ఘటనపై అమెరికా బేషరతుగా క్షమాపణ చెప్పాలని కాంగ్రెస్ డిమాండ్
- ప్రభుత్వ స్పందన బలహీనంగా ఉందని విపక్షాల ఆరోపణ

హర్మూజ్ జలసంధిలో అమెరికా సైనిక దాడుల్లో ముగ్గురు భారతీయ నావికులు మరణించిన ఘటనపై - మిగతా 2 లో

## బెంగాల్ టీఎంసీలో ముదిరిన సంక్షోభం.. మమతకు లీగల్ నోటీసు



- టీఎంసీలో తీవ్రమైన అసమ్మతి సెగలు
- మమతా బెనర్జీకి రెబల్ ఎంపీ కుమారుడి లీగల్ నోటీసు
- ఇద్దరు రెబల్ ఎంపీలను పార్టీ పదవుల నుంచి తొలగించిన అధిష్ఠానం
- పార్టీకి రాజీనామా చేసిన సీనియర్ నేత మానస్ భూనియా
- ఎన్డీఏలో చేరేందుకు సిద్ధమైన టీఎంసీ రెబల్ ఎంపీలు

పశ్చిమ బెంగాల్‌లోని ప్రతిపక్ష తృణమూల్ కాంగ్రెస్ (టీఎంసీ)లో అంతర్గత సంక్షోభం - మిగతా 2 లో

# జీ7లో మోదీ-ట్రంప్ భేటీ భారత్‌కు భారీ లాభాలు తెచ్చే ఒప్పందం రానుందా?

- ప్రపంచ దృష్టి ఇప్పుడు ఫ్రాన్స్‌లో జరగనున్న జీ7 శిఖరాగ్ర సమావేశాలపై నిలిచింది
- ఈ సమావేశాల సందర్భంగా ప్రధాని నరేంద్ర మోదీ, అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ మరోసారి ముఖాముఖి భేటీ కానుండటం ఆసక్తిని రేకెత్తిస్తోంది.
- భారత్-అమెరికా వాణిజ్య ఒప్పందం, పెట్టుబడులు, వ్యూహాత్మక భాగస్వామ్యం వంటి కీలక అంశాలు



2లో

ఈ చర్చల్లో ప్రధానంగా ఉండే అవకాశం కనిపిస్తోంది అంతర్జాతీయ రాజకీయ ముఖచిత్రంపై మరో కీలక పరిణామానికి రంగం సిద్ధమైంది. అగ్రరాజ్యం అమెరికా, ప్రపంచంలోనే అత్యంత వేగంగా అభివృద్ధి చెందుతున్న భారతదేశం మధ్య బంధాన్ని మరింత బలోపేతం చేసే దిశగా అడుగులు పడుతున్నాయి. తూర్పు ఫ్రాన్స్‌లోని సుందర నగరమైన 'ఎవియాన్-లెస్-బైన్స్' వేదికగా జూన్ 16, 17 తేదీలలో జరగనున్న ప్రతిష్టాత్మక

## నౌకల కదలికలపై కఠిన చర్యలు

ఇరాన్ నావికాదళం ఆడియో రికార్డింగ్ కలకలం!

- హర్మూజ్ జలసంధిని పూర్తిగా మూసివేసినట్లు ఇరాన్ నావికాదళం రేడియో ప్రకటన
- హెచ్చరికలను ధిక్కరించి నౌకలు ప్రయాణిస్తే కఠిన చర్యలు ఉంటాయని ఐఆర్‌జీసీ హెచ్చరిక



- వాణిజ్య నౌకలపై దాడికి వచ్చిన ఇరాన్ డ్రోన్లను అమెరికా సైన్యం కూల్చివేత
- ఇరాన్‌తో ఆదివారం శాంతి ఒప్పందం ముగిశాకే జలసంధి తెరుచుకుంటుందని ట్రంప్ వెల్లడి

అంతర్జాతీయ చమురు, సహజ వాయువుల రవాణాకు అత్యంత కీలకమైన హర్మూజ్ జలసంధి వద్ద ఉద్రిక్తతలు పరాకాష్టకు చేరాయి. ఈ వ్యూహాత్మక జలసంధిని ఇరాన్ పూర్తిగా - మిగతా 2 లో

## మీనాక్షి నటరాజన్‌కు వెన్నుపోటు పొడించింది రేవంత్ రెడ్డే

- ఆమెకు రాజ్యసభ సీటు రాకుండా బీజేపీతో రేవంత్ కుమ్మక్కయ్యారని ఆరోపణ
- కాంగ్రెస్ ప్రభుత్వం హామీల అమలులో పూర్తిగా విఫలమైందని విమర్శలు
- ఖైరతాబాద్‌లో ఉపఎన్నిక రావడం ఖాయమని జోస్యం



- ఓటర్ల జాబితాపై అప్రమత్తంగా ఉండాలని పార్టీ శ్రేణులకు పిలుపు

తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిపై బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ సంచలన ఆరోపణలు చేశారు. సొంత పార్టీ నేత, రాహుల్ గాంధీకి సన్నిహితురాలైన మీనాక్షి నటరాజన్‌కు - మిగతా 2 లో

## హైదరాబాద్ జంట జలాశయాలకు పెరిగిన వరద ప్రవాహం

- భారీ వర్షాలతో ఉస్మాన్‌సాగర్, హిమాయత్‌సాగర్‌కు తాజా ఇన్‌ఫ్లో
- ప్రస్తుతం 800 క్యూసెక్కుల నీరు జలాశయాల్లోకి వస్తున్నట్టు వెల్లడి
- మూసీ నది పరీవాహక ప్రాంతాల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని హెచ్చరిక
- పరిస్థితిని నిశితంగా గమనిస్తున్నామని తెలిపిన జలమండలి అధికారులు

హైదరాబాద్ నగర శివారు ప్రాంతాల్లో శనివారం కురిసిన భారీ వర్షాలకు హైదరాబాద్ తాగునీటి అవసరాలు తీర్చే జంట జలాశయాలకు వరద ప్రవాహం పెరిగింది. ఉస్మాన్‌సాగర్ (గండిపేట), హిమాయత్‌సాగర్‌కు ఇన్‌ఫ్లో పెరగడంతో అధికారులు మూసీ నది పరీవాహక ప్రాంతాల ప్రజలను అప్రమత్తం చేశారు. లోతట్టు ప్రాంతాల - మిగతా 2 లో



# సీఎం రేవంత్ రెడ్డి ఫస్టాఫ్ పాలన అట్టర్ ఫ్లాప్

- కాంగ్రెస్‌పై మరోసారి నిప్పులు చెరిగిన కేటీఆర్.. ఏమన్నారంటే..?
- హిట్లర్‌ను ఆదర్శంగా తీసుకున్న రేవంత్ వల్ల ప్రజలకు న్యాయం జరగదని కేటీఆర్ ఫైర్ అయ్యారు
- ప్రజలు ఎన్నుకున్న ఎమ్మెల్యే కాంగ్రెస్‌లో చేరి ప్రజా తీర్పును అవమానించారని ఎమ్మెల్యేల ఫిరాయింపులపై మరోసారి కీలక వ్యాఖ్యలు చేశారు
- త్వరలో ఉప ఎన్నికలు వస్తాయని, మళ్లీ BRS అభ్యర్థే గెలుస్తారని కేటీఆర్ ధీమా వ్యక్తం చేశారు



2లో

తెలంగాణ రాజకీయాలు చల్లని వర్షాకాలంలో కూడా హీట్ ను పుట్టిస్తున్నాయి. ఇటీవల తెలంగాణ కాంగ్రెస్ ఇన్ చార్జ్ , కాంగ్రెస్ అభ్యర్థి మీనాక్షి నటరాజన్ రాజ్యసభకు అభ్యర్థిత్వాన్ని ఎన్నికల కమిషన్ తిరస్కరించిన విషయం తెలిసిందే. దీనిపై తెలంగాణ రాజకీయాల్లో హాట్ హాట్ గా ఆరోపణలు, ప్రత్యారోపణలు జరుగుతున్నాయి. మీనాక్షి నటరాజన్ ను అసలు టార్గెట్ చేసుకుంది కాంగ్రెస్ కు చెందిన నేతలు అంటూ బీఆర్ఎస్ తీవ్రమైన ఆరోపణలు చేస్తుంది. దీనిపై కాంగ్రెస్ హైకమాండ్ కూడా సీరియస్ గా ఉంది. అసలు ఈ కేసు విషయంను బీజేపీకి చేరవేసింది ఎవరన్న దానిపై అంతర్గత విచారణ కొనసాగుతుంది.

## జులై 4 నుంచి అలీ ఖమేనీ అంత్యక్రియలు

ఇరాన్ మీడియా అధికారిక ప్రకటన!

- జులై 4-5 తేదీలలో టెహ్రాన్‌లోని ఇమామ్ ఖమేనీ ముసల్లాలో వీడ్కోలు సభలు
- ఫిబ్రవరి 28న జరిగిన అమెరికా-ఇజ్రాయెల్ ఉమ్మడి వైమానిక దాడుల్లో ఖమేనీ మృతి
- జులై 9న మషద్‌లో ఖమేనీ పార్థివ దేహానికి అంతిమ సంస్కారాలు



ఇరాన్ దేశాన్ని సుదీర్ఘ కాలం పాటు పరిపాలించిన మాజీ సుప్రీం లీడర్ అయాతొల్లా అలీ ఖమేనీ అంత్యక్రియల అధికారిక షెడ్యూల్ ఖరారైంది. వచ్చే నెల (జులై) 4వ తేదీ నుంచి రాజధాని టెహ్రాన్‌లో ఈ అంత్యక్రియల ప్రక్రియ ప్రారంభం కానుందని ఇరాన్ ప్రభుత్వ అధికారిక మీడియా ఆదివారం వెల్లడించింది. ఖమేనీ సంస్మరణ బాధ్యతలను - మిగతా 2 లో

అఖండ భూమి

సోమవారం 15-06-2026

## మరావతి పనులు ఆగలేదు జోరుగా సాగుతున్నాయి

మొదటిపేజీ తరువాయి – నిర్మాణ పనులు శరవేగంగా, ఎక్కడా విరామం లేకుండా కొనసాగుతున్నాయని రాష్ట్ర మంత్రి నారా లోకేశ్ స్పష్టం చేశారు. రాజధాని పనులు ఆగిపోయాయని, చిన్న వర్షానికే మునిగిపోతోందని కొందరు చేస్తున్న విష ప్రచారాన్ని ఆయన తీవ్రంగా ఖండించారు. ఈ మేరకు నిర్మాణ పనుల పురోగతిని చూపిస్తూ ఆయన తన 'ఎక్స్' (ట్విట్టర్) ఖాతాలో ఒక వీడియోను పోస్ట్ చేశారు. "అమరావతిలో పనులు ఏమాత్రం ఆగడం లేదు. వర్షం కురిస్తే మునిగిపోయిందంటూ కొందరు ప్రచారం చేస్తున్నారు. కానీ, నిర్మాణాలు జోరుగా కొనసాగుతున్నాయి. రాజధానిలో ఐకానిక్ టవర్లు, అసెంబ్లీ, హైకోర్టు, ప్రధాన రహదారులు, రిజర్వాయర్ల పనులు వేగంగా జరుగుతున్నాయి. వీటితో పాటు ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీల కోసం నిర్మిస్తున్న టవర్లు, మంత్రుల బంగ్లాల నిర్మాణాలు కూడా చురుగ్గా సాగుతున్నాయి. ఇకనైనా విష ప్రచారాన్ని ఆపండి" అని చెప్పిన ఓ వీడియోను మంత్రి లోకేశ్ 'ఎక్స్' ద్వారా పంచుకున్నారు. క్షేత్రస్థాయిలో జరుగుతున్న పనులను వీడియో రూపంలో ప్రజల ముందు ఉంచి, అమరావతిపై జరుగుతున్న దుష్ప్రచారానికి మంత్రి లోకేశ్ గట్టిగా బదులిచ్చారు.

## బెంగాల్ టీఎంసీలో ముదిరిన సంక్షోభం.. మమతకు లీగల్ నోటీసు

మొదటిపేజీ తరువాయి – మరింత తీవ్రరూపం దాల్చింది. ఒకవైపు పార్టీ అధినేత్రి మమతా బెనర్జీకే రెబల్ ఎంపీ కుమారుడు లీగల్ నోటీసులు పంపగా, మరోవైపు పార్టీ వ్యతిరేక కార్యకలాపాలకు పాల్పడుతున్నారన్న ఆరోపణలపై ఇద్దరు లోక్‌సభ సభ్యులపై అధిష్ఠానం వేటు వేసింది. ఇదే సమయంలో ఓ సీనియర్ నేత పార్టీకి రాజీనామా చేయడంతో రాష్ట్ర రాజకీయాలు వేడెక్కాయి. బీజేపీ నేతలతో సమావేశమయ్యారన్న వార్తల నేపథ్యంలో టీఎంసీ అధిష్ఠానం కఠిన చర్యలకు ఉపక్రమించింది. కోల్‌కతా (ఉత్తర) ఎంపీ సుదీప్ బందోపాధ్యాయ్‌ను ఆ నియోజకవర్గ పార్టీ అధ్యక్ష పదవి నుంచి తొలగించింది. ఆయన స్థానంలో మమత విధేయుడైన ఎమ్మెల్యే కునాల్ ఘోష్‌ను నియమించింది. అదేవిధంగా, జాదవ్‌పూర్ ఎంపీ సాయోని ఘోష్‌ను కూడా పార్టీ యువజన విభాగం అధ్యక్ష పదవి నుంచి తప్పించింది. శనివారం సుదీప్ బందోపాధ్యాయ్, మరో రెబల్ ఎంపీ శతాబ్ది రాయ్‌తో కలిసి ఢిల్లీలో కేంద్ర మంత్రి భూపేంద్ర యాదవ్‌తో భేటీ అయిన కొన్ని గంటల్లోనే ఈ నిర్ణయం తీసుకోవడం గమనార్హం. మరోవైపు, టీఎంసీ రెబల్ ఎంపీ కాకలీ ఘోష్ దస్తీదార్ కుమారుడు వైద్యనాథ్ ఘోష్ దస్తీదార్.. మమతా బెనర్జీతో పాటు పలువురు టీఎంసీ నేతలకు లీగల్ నోటీసులు పంపారు. తనపై తప్పుడు, పరువునష్టం కలిగించే వ్యాఖ్యలు చేశారని ఆరోపించారు. బరాసత్ అసెంబ్లీ టికెట్ ఆశించడం వల్లే తన తల్లి కాకలీ ఘోష్ తిరుగుబాటు చేశారన్న ప్రచారాన్ని ఆయన ఖండించారు. తనపై చేసిన వ్యాఖ్యలకు బహిరంగ క్షమాపణ చెప్పాలని, లేదంటే పరువునష్టం దావా వేస్తానని హెచ్చరించారు. ఇదిలా ఉండగా, కాకలీ ఘోష్ నేతృత్వంలోని రెబల్ ఎంపీలు ఇప్పటికే బీజేపీ నేతృత్వంలోని ఎన్డీఏలో చేరాలని నిర్ణయించుకున్నట్లు తెలుస్తోంది. ఈ రాజకీయ పరిణామాల మధ్య, టీఎంసీ సీనియర్ నేత, మాజీ మంత్రి మానస్ రంజన్ భూనియా పార్టీ ప్రాథమిక సభ్యత్వానికి రాజీనామా చేశారు. ప్రస్తుత పరిస్థితుల్లో పార్టీలో కొనసాగే అవకాశం కనిపించడం లేదని పేర్కొంటూ ఆయన తన రాజీనామా లేఖను మమతా బెనర్జీకి పంపారు.

## జులై 4 నుంచి అలీ ఖమేనీ అంత్యక్రియలు

మొదటిపేజీ తరువాయి – పర్యవేక్షిస్తున్న ప్రధాన కమిటీ ఈ మేరకు ఒక అధికారిక ప్రకటనను విడుదల చేసింది. ప్రకటన వివరాల ప్రకారం.. జూలై 4, 5 తేదీలలో టెహ్రాన్‌లోని ప్రసిద్ధ ఇమామ్ ఖమేనీ ముసల్లా ప్రార్థనా మందిరంలో ఖమేనీ పార్థివ దేహానికి వీడ్కోలు వేడుకలు నిర్వహిస్తారు. అనంతరం జూలై 6, 7 తేదీలలో రాజధాని టెహ్రాన్, పవిత్ర నగరం కోమ్ (ఉశీఎ) లలో భారీ అంతిమ యాత్రలు (ఖీబఅవత్‌ుశ్రీ ౌతీశీఎవంంఱశీఅం) సాగుతాయి. 9న దేశ ఈశాన్య ప్రాంతంలోని మషద్ (వీుంష్ట్రష్ట్రుఎ) నగరంలో తుది వీడ్కోలు కార్యక్రమం ముగుస్తుంది. అదే రోజున షియా ముస్లింలు అత్యంత పవిత్రంగా భావించే ఎనిమిదో ఇమామ్ 'ఇమామ్ రెజా' పవిత్ర క్షేత్రంలో ఖమేనీ దేహాన్ని ఖననం చేయనున్నారు. నిజానికి మార్చి నెలలోనే జరగాల్సిన ఈ అంత్యక్రియలు యుద్ధ పరిస్థితుల కారణంగా వాయిదా పడుతూ వచ్చాయి.

### అమెరికా–ఇజ్రాయెల్ దాడుల నేపథ్యం

86 ఏళ్ల అలీ ఖమేనీ.. ఫిబ్రవరి 28 న అమెరికా, ఇజ్రాయెల్ సంయుక్తంగా జరిపిన భారీ వైమానిక దాడుల్లో మరణించారు. ఈ దాడితో ఇరాన్‌పై ఆయన సాగించిన 36 ఏళ్ల పాలన ముగిసింది. ఖమేనీ మరణం తర్వాత మార్చి మొదటి వారంలో ఆయన కుమారుడు మొజ్తబా ఖమేనీ ఇరాన్ నూతన సుప్రీం లీడర్‌గా బాధ్యతలు చేపట్టారు. కాగా, ఈ దాడుల్లో ఖమేనీతో పాటు ఆయన కుమార్తె, మనవడు, అల్లుడితో పాటు నలుగురు కుటుంబ సభ్యులు కూడా ప్రాణాలు కోల్పోయారు.

## మీనాక్షి నటరాజన్‌కు వెన్నుపోటు పొడించింది రేవంత్ రెడ్డే

మొదటిపేజీ తరువాయి – బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ సంచలన ఆరోపణలు చేశారు. సొంత పార్టీ నేత, రాహుల్ గాంధీకి సన్నిహితురాలైన మీనాక్షి నటరాజన్‌కు రేవంత్ రెడ్డి వెన్నుపోటు పొడిచారని, ఆమెపై తప్పుడు కేసు బనాయించి వేధించారని విమర్శించారు. ఆమెకు మధ్యప్రదేశ్ నుంచి రాజ్యసభ సీటు రాకుండా అడ్డుకునేందుకు బీజేపీతో కుమ్మక్కయ్యారని ఆరోపించారు. ఆదివారం ఖైరతాబాద్ నియోజకవర్గ పార్టీ కార్యకర్తల సమావేశంలో కేటీఆర్ మాట్లాడారు. రేవంత్ రెడ్డి అవినీతి, భూ ఒప్పందాలపై మీనాక్షి నటరాజన్ కాంగ్రెస్ అధిష్ఠానానికి ఫిర్యాదు చేశారని, దీనికి ప్రతీకారంగానే హైదరాబాద్‌లో ఆమెపై తప్పుడు కేసు పెట్టించారని అన్నారు. సొంత పార్టీ నేతలనే వెన్నుపోటు పొడిచే నైజం రేవంత్ రెడ్డిదని ఆయన దుయ్యబట్టారు. హిట్లర్ తన ఆదర్శం అని సీఎం చెప్పడం సిగ్గుచేటని వ్యాఖ్యానించారు. కాంగ్రెస్ పాలనను 'అట్టర్ ఫ్లాప్ సినిమా'గా అభివర్ణించిన కేటీఆర్, ప్రభుత్వం హామీల అమలులో పూర్తిగా విఫలమైందని అన్నారు. ఏడాదికి 2 లక్షల ఉద్యోగాల హామీ ఏమైందని, కనీసం 4,000 ఉద్యోగాలు కూడా భర్తీ చేయలేదని ప్రశ్నించారు. రూ.4,000 నిరుద్యోగ భృతి హామీని కూడా విస్మరించారని మండిపడ్డారు. కోటి మంది మహిళలను లక్షాధికారులను చేశామని నిరూపిస్తే తాను రాజీనామా చేస్తానని సవాల్ విసిరారు. ఖైరతాబాద్‌లో ఉపఎన్నిక రావడం ఖాయమని కేటీఆర్ జోస్యం చెప్పారు. ప్రజాతీర్పును ధిక్కరించి దానం నాగేందర్ కాంగ్రెస్‌లోకి ఫిరాయించడమే దీనికి కారణమని స్పష్టం చేశారు. జూన్ 25 నుంచి జరిగే ఓటర్ల జాబితా ప్రత్యేక సవరణ కార్యక్రమంలో చురుగ్గా పాల్గొనాలని, డిజిటల్ సభ్యత్వ నమోదును రికార్డు స్థాయిలో చేపట్టాలని పార్టీ శ్రేణులకు ఆయన దిశానిర్దేశం చేశారు.

## మా ఫేస్‌బుక్ పేజీని బ్లాక్ చేశారు

మొదటిపేజీ తరువాయి – అధికారిక ఫేస్‌బుక్ పేజీని భారతదేశంలో కనిపించకుండా చేశారని, ఇది ప్రతిపక్షాల గొంతు నొక్కే చర్యేనని ఆయన ఆరోపించారు. ప్రభుత్వ వైఫల్యాలను, అవినీతిని ప్రశ్నిస్తున్నందుకే కక్షపూరితంగా ఇలాంటి చర్యలకు పాల్పడుతున్నారని మండిపడ్డారు. ఈ ఏడాది ప్రారంభంలో తమ పార్టీ ఇన్‌స్టాగ్రామ్ ఖాతాను తొలగించారని, ఇప్పుడు ఫేస్‌బుక్ పేజీని లక్ష్యంగా చేసుకున్నారని జగన్ ఒక ప్రకటనలో తెలిపారు. "ఇది కేవలం వైసీపీపై జరిగిన దాడి కాదు. ప్రజాస్వామ్య విలువలు, భావప్రకటనా స్వేచ్ఛపై జరిగిన దాడి" అని ఆయన పేర్కొన్నారు. ఇలా ప్రతిపక్ష పార్టీ అధికారిక ఖాతాలను నిలిపివేయడం ప్రమాదకరమని, ఇది పూర్తిగా అప్రజాస్వామికమని అన్నారు. అమరావతి రాజధాని ఖర్చులు, డీఎస్సీ ప్రక్రియలో అవకతవకలు, టీటీడీ నెయ్యి టెండర్లు వంటి అంశాలపై ఆధారాలతో సహా అవినీతిని బయటపెడుతుండటంతోనే ప్రభుత్వం ఇలాంటి చర్యలకు దిగుతోందని జగన్ ఆరోపించారు. ప్రభుత్వ అప్రజాస్వామిక చర్యలపై న్యాయపరంగా, రాజ్యాంగబద్ధంగా పోరాడతామని ఆయన స్పష్టం చేశారు. బెదిరింపులు, సెన్సార్‌షిప్‌తో తమ గొంతును అణచివేయలేరని, ప్రజా సమస్యలపై ప్రభుత్వాన్ని నిలదీయడంలో వెనక్కి తగ్గేది లేదని తేల్చి చెప్పారు. ప్రజాస్వామ్య స్ఫూర్తిని కాపాడేందుకు, తమ ఫేస్‌బుక్ పేజీని తక్షణమే పునరుద్ధరించాలని జగన్ డిమాండ్ చేశారు.

## హైదరాబాద్ జంట జలాశయాలకు పెరిగిన వరద ప్రవాహం

మొదటిపేజీ తరువాయి – ప్రజలు జాగ్రత్తగా ఉండాలని హెచ్చరికలు జారీ చేశారు. హైదరాబాద్ జలమండలి (ుబీఔూదీ) అధికారులు ఎప్పటికప్పుడు నీటి మట్టాలను, ఇన్‌ఫ్లోను నిశితంగా గమనిస్తున్నారు. ఆదివారం ఉదయం 6 గంటల సమయానికి అందిన సమాచారం ప్రకారం.. జలాశయాల్లోకి సుమారు 800 క్యూసెక్కుల వరద నీరు వచ్చి చేరుతోంది. ఉస్మాన్‌సాగర్ పూర్తిస్థాయి నీటిమట్టం (ఖీూ) 1,790 అడుగులు కాగా, ప్రస్తుతం 1,784.30 అడుగుల వద్ద నీరు ఉంది. అదేవిధంగా, హిమాయత్‌సాగర్ పూర్తిస్థాయి నీటిమట్టం 1,763.50 అడుగులు కాగా, ప్రస్తుతం 1,760.60 అడుగుల వద్ద కొనసాగుతోంది. ఈ నేపథ్యంలో జలమండలి ఎండీ అశోక్ రెడ్డి.. జీహెచ్ఎంసీ, రెవెన్యూ, పోలీస్, హైడ్రా (నీణ=ూూూ) విభాగాలను అప్రమత్తం చేశారు. అందరూ సమన్వయంతో పనిచేయాలని ఆదేశించారు. ఈ రుతుపవనాల సీజన్‌లో జలాశయాలకు ఇదే మొదటి చెప్పుకోదగ్గ వరద ప్రవాహం. ప్రస్తుతానికి గేట్లు తెరిచేంత ప్రమాదం లేదని, ఒకవేళ పరిస్థితిని బట్టి గేట్లు ఎత్తివేయాల్సి వస్తే ఆ సమాచారాన్ని ముందుగానే ప్రజలకు తెలియజేస్తామని అధికారులు స్పష్టం చేశారు.

# భారతీయ నావికుల మృతి

మొదటిపేజీ తరువాయి – లోక్‌సభ ప్రతిపక్ష నేత రాహుల్ గాంధీ, ప్రధాని నరేంద్ర మోదీ ప్రభుత్వంపై తీవ్ర స్థాయిలో విమర్శలు గుప్పించారు. ఈ విషయంలో కేంద్రం అమెరికాకు ఒక నమ్మకమైన సేవకుడిలా వ్యవహరిస్తోందని ఆయన ఆరోపించారు. ఈ ఘటనపై రాహుల్ గాంధీ 'ఎక్స్' వేదికగా స్పందించారు. అమెరికా ఏమాత్రం పశ్చాత్తాపం చూపకపోగా, వారి ఆదేశాలను పాటించని నౌకలను సహించబోమని అమెరికా విదేశాంగ మంత్రి మార్కో రూబియో హెచ్చరించడాన్ని ఆయన తప్పుబట్టారు. "అమెరికా దాడుల్లో మన ముగ్గురు నావికులు చనిపోయి కొద్ది రోజులే అయింది. అయినా ఇంతవరకు వారి నుంచి కనీసం పశ్చాత్తాపం లేదు, క్షమాపణ లేదు. పైగా, మనకు ఆదేశాలు జారీ చేస్తున్నారు. "అమెరికా సైన్యం ఆదేశాలను తక్షణమే పాటించాలి. ఎలాంటి ఉల్లంఘనలైనా సహించేది లేదు" అన్న వారి మాటలు చూడండి. ఒక స్వతంత్ర దేశం ఇలాంటి భాషను ఎప్పటికీ సహించదు. కానీ మన బలహీన ప్రధాని మాత్రం నోరు మెదపడం లేదు. ఒక విధేయుడైన సేవకుడిలా వారి ఆదేశాలను వింటున్నారు, పాటిస్తున్నారు. ఈ బలహీన ప్రధాని దేశ గౌరవాన్ని కాపాడలేరు. ఎందుకంటే, దేశాన్ని అవమానించే వాళ్లే ఆయన నియంత్రణలో ఉన్నారు. అందుకే మన వాళ్లను చంపినా, మనల్ని అవమానించినా ఆయన మౌనంగా ఉండిపోతున్నారు. ఇది దేశ ప్రజలందరూ గమనించాలి" అంటూ రాహుల్ గాంధీ ట్వీట్ చేశారు. కాంగ్రెస్ పార్టీకి చెందిన ఇతర నేతలు కూడా కేంద్రంపై విరుచుకుపడ్డారు. ఈ ఘటనపై అమెరికా బేషరతుగా క్షమాపణ చెప్పాలని పవన్ ఖేరా డిమాండ్ చేశారు. విదేశాంగ మంత్రి జైశంకర్ స్పందన చాలా బలహీనంగా ఉందని, ఆయన కేవలం "ఇది సమర్థనీయం కాదు" అనడం సరికాదని అన్నారు. మరో నేత మనీశ్ తివారీ మాట్లాడుతూ, అమెరికా మంత్రి వ్యాఖ్యలు బెదిరింపుగా ఉన్నాయని, నావికుల మృతికి వారే కారణమన్నట్లుగా ఉన్నాయని ఆరోపించారు. మరోవైపు, ఈ ఘటనపై భారత విదేశాంగ మంత్రి ఎస్. జైశంకర్ అమెరికాతో మాట్లాడి, నావికుల మృతిపై తీవ్ర నిరసన తెలిపినట్లు వెల్లడించారు. వాణిజ్య నౌకలపై ప్రాణాంతక దాడులు సమర్థనీయం కాదని స్పష్టం చేసినట్లు తెలిపారు. మధ్యప్రాచ్యంలో ఉద్రిక్తతల నేపథ్యంలో జరిగిన ఈ ఘటన, ప్రస్తుతం కేంద్ర ప్రభుత్వ విదేశాంగ విధానంపై ప్రతిపక్షాలకు ప్రధాన అస్త్రంగా మారింది.

# నౌకల కదలికలపై కఠిన చర్యలు

మొదటిపేజీ తరువాయి – మూసివేసింది. ఈ పరిసర ప్రాంతాల్లో ప్రయాణించే వాణిజ్య నౌకలు హార్ముజ్ జలసంధి వైపు రావద్దని ఇరాన్ ఇస్లామిక్ రివల్యూషనరీ గార్డ్ కార్ప్స్ (×=+జ) నావికాదళం హెచ్చరికలు జారీ చేసింది. పబ్లిక్ మారిటైమ్ రేడియో ఛానల్ ద్వారా ఇరాన్ నావికాదళం పంపిన ఈ హెచ్చరికల ఆడియో రికార్డింగ్ ఇప్పుడు అంతర్జాతీయంగా కలకలం రేపుతోంది. ఆ ప్రాంతంలో ప్రయాణిస్తున్న ఒక వాణిజ్య నౌక సిబ్బంది అందించిన ఆడియో రికార్డింగ్ ప్రకారం.. పర్షియన్ గల్ఫ్, ఒమన్ గల్ఫ్ పరిధిలో ఉన్న అన్ని నౌకలను ఉద్దేశించి ఐఆర్‌జీసీ హెచ్చరికలు జారీ చేసింది. "హార్ముజ్ జలసంధిని ప్రస్తుతం పూర్తిగా మూసివేయడం జరిగింది. ఈ జలసంధి గుండా ఎలాంటి నౌకల కదలికలు ఉన్నా వాటిని చాలా కఠినంగా ఎదుర్కొంటాం. మీ ఆరోగ్యం, భద్రత దృష్ట్యా, తదుపరి ఆదేశాలు వచ్చే వరకు హార్ముజ్ జలసంధి వైపు రాకుండా దూరంగా ఉండండి" అని ఆ రేడియో సందేశంలో ఇరాన్ స్పష్టం చేసింది.

### ట్రంప్ శాంతి ఒప్పందం – డ్రోన్ల కూల్చివేత

ఈ ఉద్రిక్తతల నడుమ అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ శనివారం ఒక కీలక ప్రకటన చేశారు. ఇరాన్‌తో ఆదివారం (జూన్ 14) ఒక శాంతి ఒప్పందం కుదరబోతోందని, ఆ ఒప్పందంపై సంతకాలు ముగిసిన వెంటనే హార్ముజ్ జలసంధిని తిరిగి తెరుస్తారని ట్రంప్ వెల్లడించారు. అయితే, మరోవైపు క్షేత్రస్థాయిలో ఘర్షణ వాతావరణం కొనసాగుతూనే ఉంది. హార్ముజ్ జలసంధిలోని వాణిజ్య నౌకలను లక్ష్యంగా చేసుకుని ఇరాన్ పంపిన పలు డ్రోన్లను తాము విజయవంతంగా కూల్చివేసినట్లు అమెరికా సైన్యం శుక్రవారం రాత్రి ప్రకటించింది. అంతర్జాతీయ మారిటైమ్ ఆర్గనైజేషన్ (×మీూ) విడుదల చేసిన గణాంకాల ప్రకారం.. జూన్ 11 నాటికి హార్ముజ్ జలసంధి, పశ్చిమాసియా పరిసర ప్రాంతాల్లో అంతర్జాతీయ నౌకలపై 46 దాడులు జరిగాయి. ఈ దాడుల వల్ల ఇప్పటివరకు 14 మంది అంతర్జాతీయ నావికులు ప్రాణాలు కోల్పోయారు. బుధవారం ఒక చమురు ట్యాంకర్‌పై జరిగిన దాడిలో ముగ్గురు నావికులు మరణించగా, ఆ దాడిని తామే చేసినట్లు అమెరికా సైన్యం ఆ తర్వాత ధ్రువీకరించింది. ఈ నేపథ్యంలో ఆదివారం జరగబోయే శాంతి ఒప్పందం కోసం అంతర్జాతీయ వాణిజ్య వర్గాలు ఆసక్తిగా ఎదురుచూస్తున్నాయి.

# సీఎం రేవంత్ రెడ్డి ఫస్టాఫ్ పాలన అట్టర్ ఫ్లాప్

మొదటిపేజీ తరువాయి – ఈ నేపథ్యంలో బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ మరోసారి తెలంగాణ కాంగ్రెస్ ప్రభుత్వంపై తీవ్రమైన ఆరోపణలు గుప్పించారు. ఎన్నికల్లో అమలుకు సాధ్యం కానీ 420 హామీలు ఇచ్చి కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిందని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ ఏకిపారేశారు. ఖైరతాబాద్ నియోజకవర్గం దీ=ూ జనరల్ బాడీ సమావేశంలో ఈ మేరకు కేటీఆర్ కీలక వ్యాఖ్యలు చేశారు. కేటీఆర్ మాట్లాడుతూ.. సొంత పార్టీ నేతలనే వెన్నుపోటు పొడిచిన చరిత్ర రేవంత్ రెడ్డిదని ఘాటు విమర్శలు చేశారు. మీనాక్షి నటరాజన్‌పై తప్పుడు కేసులు పెట్టించిన ఘనత కూడా రేవంత్ రెడ్డిదేనని పేర్కొన్నారు. సొంత పార్టీ నేతలను రేవంత్ వెన్నుపోటు పొడిచిండని, మీనాక్షి నటరాజ్ కు టిక్కెట్ రాకుండా చేసింది కూడా సీఎం రేవంత్ రెడ్డి అని విమర్శించారు. గతంలో ఒకసారి మీనాక్షి నటరాజ్ పేదల ఇళ్లను కూల్చివేయడం వద్దని చెప్పడంతో పాటు, రాహుల్ గాంధీకి రేవంత్ పై రిపోర్టు ఇవ్వడంతో, ఆమెపై పగపెంచుకున్నాడని కేటీఆర్ మాట్లాడారు. తెలంగాణ ప్రజలకు.. ఇంకా రెండున్నర ఏళ్ళు రేవంత్ రెడ్డి పాలన భరించడం తప్పదన్నారు. సీఎం రేవంత్ రెడ్డి.. హిట్లర్ నాకు ఆదర్శం అనడంచాలా సిగ్గు చేటని మాట్లాడారు. హైడ్రాను హిట్లర్ తో తెచ్చిండనం మరింత దారుణమన్నారు. రేవంత్ ఫస్టాఫ్ పాలన అట్టర్ ఫ్లాప్ అని కేటీఆర్ పేర్కొన్నారు. హిట్లర్‌ను ఆదర్శంగా తీసుకున్న రేవంత్ వల్ల ప్రజలకు న్యాయం జరగదన్నారు. ప్రజలు ఎన్నుకున్న ఎమ్మెల్యే కాంగ్రెస్‌లో చేరి ప్రజా తీర్పును అవమానించారని ఫైర్ అయ్యారు. త్వరలో ఉప ఎన్నికలు వస్తాయని, మళ్లీ దీ=ూ అభ్యర్థి గెలుస్తారని జోస్యం చెప్పారు. కేసీఆర్ పథకాలను కనుమరుగు చేయాలని కాంగ్రెస్ ప్రయత్నిస్తున్నా అది సాధ్యం కాదన్నారు. రెండున్నర ఏళ్లలో కాంగ్రెస్ చేసింది శూన్యమన్నారు. ట్రైలర్ రిలీజ్ కాగానే సినిమా హిట్ లేదా ఫ్లాప్ అని చెబుతున్నట్లే, కాంగ్రెస్ ప్రభుత్వం ఇంటర్వెల్‌కే ఫ్లాప్ అయిందని సెటైర్లు వేశారు. కోటి మంది మహిళలను కోటీశ్వరులు చేస్తా అంటున్నాడని, కనీసం లక్షాధికారి కూడా చేయలేదని ఎద్దేవా చేశారు. కోటి మందిని కోటీశ్వరులను చేస్తానన్న హామీ నెరవేరితే నేను రాజీనామాకు సిద్ధమని సవాల్ విసిరారు. అలవి కానీ హామీలతో కాంగ్రెస్ అధికారంలోకి వచ్చిందని, 100 రోజుల్లో 6 గ్యారంటీలు అమలు చేస్తామని చెప్పిన కాంగ్రెస్ ఎందుకు అమలు చేయలేదన్నారు. మొదటి సంవత్సరంలో 2 లక్షల ఉద్యోగాలు ఇస్తామని చెప్పి, ఇప్పటి వరకు 4 వేల ఉద్యోగాలు కూడా ఇయ్యలేదన్నారు. ఒక్కరికి లక్షా..25 వేలు కాంగ్రెస్ ప్రభుత్వం బాకీ ఉందన్నారు. నిరుద్యోగుల 4 వేల నిరుద్యోగ భృతి ఇస్తా అని అది కూడా ఎగ్గొట్టాడన్నారు. కేటీఆర్, కేసీఆర్ ఉద్యోగాలు ఊడగొడితే 2 లక్షల ఉద్యోగాలు ఇస్తానన్న రేవంత్ రెడ్డి హామీఏమైందని పంచ్ లు వేశారు. ఒక్క ఇటుక కూడా వేయకపోయినా పేదల ఇళ్లు కూలగొట్టిన ఘనత కాంగ్రెస్ ప్రభుత్వానికి మాత్రమే దక్కుతుందని కేటీఆర్ తీవ్ర స్థాయిలో రేవంత్ పాలనపై విమర్శలు గుప్పించారు. ఖైరతాబాద్ ఎమ్మెల్యే దానం నాగేందర్ బీఆర్ఎస్ జెండాపై గెలిచి కాంగ్రెస్ లో చేరాడని ఎద్దేవా చేశారు. ఎంపీ ఎన్నికల్లో హస్తంపార్టీ గుర్తు మీద బరిలో నిలబడ్డారని ఆయన పదవి పోవడం ఖాయన్నారు. ప్రజలకు ఉపఎన్నికలకు రెడీగా ఉండాలని, కాంగ్రెస్ పార్టీకి గట్టిగా బుద్ధి చెప్పాలని కార్యకర్తల్లో, బీఆర్ఎస్ శ్రేణుల్లో కేటీఆర్ ఫుల్ జోష్ ను నింపారు.

## 'జీ7 లో మోదీ-ట్రంప్ భేటీ భారత్‌కు భారీ లాభాలు తెచ్చే ఒప్పందం రానుందా?

మొదటిపేజీ తరువాయి – 'జీ7 (+7)' శిఖరాగ్ర సమావేశం ఇందుకు వేదిక కానుంది. ఈ సమావేశాల సందర్భంగా జూన్ 17వ తేదీ, బుధవారం నాడు భారత ప్రధానమంత్రి నరేంద్ర మోదీ, అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ ముఖాముఖి సమావేశం కానున్నారు. ఈ ఏడాది ఫిబ్రవరిలో వాషింగ్టన్‌లో వీరిద్దరూ కలుసుకున్న తర్వాత, మళ్లీ ఇప్పుడు నేరుగా కలుస్తుండటం సర్వత్రా ఆసక్తిని రేకెత్తిస్తోంది.

### ఉద్రిక్తతల నడుమ జరుగుతున్న కీలక భేటీ..

అయితే, ఈ సమావేశం అత్యంత కీలకమైన, సున్నితమైన సమయంలో జరుగుతుండటం గమనార్హం. ఇటీవల ప్రపంచ చమురు రవాణాకు అత్యంత కీలకమైన 'హోర్ముజ్ జలసంధి'లో అమెరికా జరిపిన క్షిపణి దాడులు ఇరు దేశాల మధ్య సత్సంబంధాలపై సన్నని నీలినీడలు కమ్మేలా చేశాయి. ముఖ్యంగా జూన్ 10న జరిగిన ఒక దాడిలో భారత్‌కు చెందిన వాణిజ్య నౌక దెబ్బతినడమే కాకుండా, అందులో పనిచేస్తున్న ముగ్గురు భారతీయ నావికులు ప్రాణాలు కోల్పోవడం దేశవ్యాప్తంగా తీవ్ర ఆందోళన రేకెత్తించింది. ఈ విషాదకర సంఘటన తర్వాత భారత్, అమెరికా మధ్య కొంతమేర విభేదాలు తలెత్తాయి. ఇలాంటి ప్రతికూల పరిస్థితుల నడుమ మోదీ, ట్రంప్ భేటీ కానుండటం, ఈ విభేదాలను పరిష్కరించుకుని ముందుకు సాగడానికి ఒక అద్భుతమైన అవకాశంగా భావిస్తున్నారు. ఈ జీ7 సమావేశాల సందర్భంగా ఇద్దరు అగ్ర నేతల మధ్య జరిగే చర్చలలో వాణిజ్య సంబంధాలే (ుతీుఎవ ఐఎుశ్రీ) ప్రధాన అజెండాగా ఉండనున్నాయని అమెరికా సీనియర్ అధికారులు స్పష్టం చేస్తున్నారు. ఇరు దేశాల మధ్య సమగ్ర వాణిజ్య ఒప్పందానికి సంబంధించిన చర్చలు ఇప్పటికే ముమ్మరంగా సాగుతున్నాయని వారు తెలిపారు. ఈ ఏడాది ప్రారంభంలోనే భారత్, అమెరికాలు ఒక 'ఉమ్మడి చట్ర ఒప్పందం' (జీశీఱఅత్ ఖీతీుఎవఎశీతీని ూస్త్రతీవవఎవఅత్)పై సంతకాలు చేశాయి. దీనికి కొనసాగింపుగా గత కొన్ని వారాల క్రితం ఒక అమెరికా బృందం భారతదేశాన్ని సందర్శించి సుదీర్ఘ చర్చలు జరిపింది. ఈ క్రమంలో మోదీ, ట్రంప్ ల మధ్య జరిగే భేటీలో ఈ ఒప్పందం ప్రస్తావన కచ్చితంగా వస్తుందని వైట్‌హౌస్ అధికారులు ధృవీకరిస్తున్నారు. చర్చలు సానుకూలంగా జరుగుతున్నప్పటికీ, ఫ్రాన్స్‌లో జరిగే ఈ జీ7 సమావేశాల్లోనే వాణిజ్య ఒప్పందంపై తుది సంతకాలు జరిగే అవకాశం లేదని అమెరికా అధికారులు కుండబద్దలు కొట్టారు. తుది ఒప్పందానికి రావడానికి ముందు రెండు దేశాల మధ్య సాంకేతికపరమైన అంశాలపై మరింత స్పష్టత రావాల్సి ఉందన్నారు. అందుకోసం, ఈ శిఖరాగ్ర సమావేశం ముగిసిన వారం రోజుల తర్వాత అమెరికా వాణిజ్య ప్రతినిధి (ఖూ ుతీుఎవ =వజూతీవంవత్‌ఆజవ) జేమీసన్ గ్రీర్ భారతదేశంలో పర్యటించనున్నారు. అత్యుత్తమమైన ఒప్పందాన్ని కుదుర్చుకునే దిశగా ఆయన పర్యటన అదనపు పురోగతిని సాధిస్తుందని అధికారులు ఆశాభావం వ్యక్తం చేస్తున్నారు. భారతదేశం, అమెరికాలు రెండు సహజమైన ఆర్థిక భాగస్వాములని, ఇంధనం, వ్యవసాయం, పారిశ్రామిక ఉత్పత్తుల రంగాల్లో ఇరు దేశాల మధ్య వాణిజ్య విస్తరణకు అపారమైన అవకాశాలు ఉన్నాయని అమెరికా భావిస్తోంది. అదే సమయంలో భారతదేశంలోని కొన్ని వాణిజ్య విధానాలపై అమెరికా అసంతృప్తిగా ఉంది. తమ అమెరికన్ కంపెనీలు భారత మార్కెట్లో వ్యాపారం చేయడానికి అక్కడి కొన్ని విధానాలు, పన్ను నిబంధనలు అడ్డంకిగా మారుతున్నాయని అమెరికా అధికారులు బహిరంగంగానే అంగీకరిస్తున్నారు. రాబోయే ఒప్పందంలో ఈ అడ్డంకులను తొలగించుకునేలా అమెరికా ప్రయత్నాలు చేస్తోంది.

## సింగపూర్‌లో చంద్రబాబుకు ఘనస్వాగతం పలికిన తెలుగు ప్రజలు











మొదటిపేజీ తరువాయి – అపూర్వ రీతిలో ఘన స్వాగతం పలికారు. చంద్రబాబు రాక గురించి తెలుసుకున్న తెలుగు ఎన్ఆర్ఐలు, వారి కుటుంబ సభ్యులు పెద్ద సంఖ్యలో విమానాశ్రయానికి తరలివచ్చారు. ముఖ్యమంత్రి పట్ల తమ అభిమానాన్ని చాటుకుంటూ సందడి చేశారు. వారి ఆప్యాయతకు స్పందించిన చంద్రబాబు, ప్రతి ఒక్కరినీ పేరుపేరునా పలకరిస్తూ, వారితో కలిసి ఫోటోలు దిగారు. ఈ సందర్భంగా చంద్రబాబు తనను కలవడానికి వచ్చిన తెలుగు ప్రజలకు ధన్యవాదాలు తెలిపారు. "నాకు, నా బృందానికి ఘన స్వాగతం పలికిన తెలుగు ప్రజలందరికీ నా హృదయపూర్వక ధన్యవాదాలు. మీరు మీ కుటుంబాలతో కలిసి వచ్చి చూపిన ప్రేమ, ఆప్యాయత నాకు ఎంతో ఆనందాన్నిచ్చాయి. మీ అందరితో మాట్లాడటం నాకు చాలా సంతోషాన్ని కలిగించింది. మీలో ప్రతి ఒక్కరి మద్దతును ఎప్పటికీ మరువలేను" అని చంద్రబాబు పేర్కొన్నారు.రెండు రోజుల పాటు సింగపూర్‌లో జరగనున్న పలు అధికారిక కార్యక్రమాల్లో చంద్రబాబు పాల్గొననున్నారు.

## ప్రత్తిపాడులో "ఫిట్ ఇండియా" సైకిల్ ర్యాలీ నిర్వహించిన ఎస్సై లక్ష్మీకాంతం

"డ్రగ్స్ వద్దు బ్రో-సైకిల్ తొక్కు బ్రో" అంటూ ఎస్సై లక్ష్మీకాంతం యువతకు సందేశం




**ప్రత్తిపాడు, జూన్ 14 (అఖండ భూమి న్యూస్):** ఫిట్ ఇండియా కార్యక్రమంలో భాగంగా ఎస్పీ జి బిందుమాధవ్ ఐపీఎస్ ఉత్తర్వులతో,పెద్దాపురం డిఎస్పీ ఏబీజీ తిలక్ ఆదేశాలతో, సిఐ బిఎస్ అప్పారావు సూచనలతో ప్రత్తిపాడులో ఆదివారం సైకిల్ ర్యాలీ నిర్వహించారు.ప్రత్తిపాడు ఎస్సై లక్ష్మీకాంతం ఆధ్వర్యంలో జరిగిన ఈ ర్యాలీలో పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.ప్రత్తిపాడు పోలీస్ స్టేషన్ నుంచి ప్రారంభమైన ర్యాలీ కిర్లంపూడి రోడ్ శివారు వరకు కొనసాగింది.ఈ సందర్భంగా ఎస్సై లక్ష్మీకాంతం మాట్లాడుతూ ఆరోగ్యకర జీవనశైలికి నిత్య వ్యాయామం ఎంతో అవసరమన్నారు.ప్రతి ఒక్కరూ సైక్లింగ్,నడక వంటి శారీరక శ్రమకు ప్రాధాన్యం ఇవ్వాలని సూచించారు.వ్యాయామం ద్వారా శారీరక, మానసిక ఆరోగ్యాన్ని మెరుగుపరుచుకోవచ్చన్నారు.యువత ఆరోగ్యంపై ప్రత్యేక దృష్టి పెట్టాలని కోరారు.ఫిట్ ఇండియా లక్ష్యాలను ప్రజల్లోకి తీసుకెళ్లేందుకు ఈ కార్యక్రమాన్ని నిర్వహించినట్లు తెలిపారు.ప్రజల్లో ఆరోగ్యంపై అవగాహన పెంపొందించడమే ప్రధాన ఉద్దేశమన్నారు.ఈ సందర్భంగా "డ్రగ్స్ వద్దు బ్రో-సైకిల్ తొక్కు బ్రో" అంటూ ఎస్సై లక్ష్మీకాంతం యువతకు సందేశమిచ్చారు.చెడు అలవాట్లకు దూరంగా ఉండాలని సూచించారు.యువత క్రీడలు, వ్యాయామంపై ఆసక్తి పెంచుకోవాలని కోరారు.అనంతరం ఎస్సై లక్ష్మీకాంతం పోలీసు సిబ్బందితో కలిసి సైకిల్ ర్యాలీలో పాల్గొన్నారు.ఈ కార్యక్రమానికి స్థానికుల నుంచి మంచి స్పందన లభించింది.

## ఎటపాక జవహర్ నవోదయకు శ్రీ భారతి విద్యార్థిని ఎంపిక

కంటా రత్నప్రశాంతికి అభినందనలు తెలిపిన అధినేత సుంకర వీరబాబు




**ప్రత్తిపాడు, జూన్ 14 (అఖండ భూమి న్యూస్):** ప్రత్తిపాడు మండలం ఒమ్మంగిలోని శ్రీ భారతి విద్యా సంస్థల విద్యార్థిని కంటా రత్నప్రశాంతి 9వ తరగతి ప్రవేశానికి ఎటపాక జవహర్ నవోదయ విద్యాలయానికి ఎంపికయ్యింది.ఈ సందర్భంగా శ్రీ భారతి విద్యా సంస్థల అధినేత సుంకర వీరబాబు హర్షం వ్యక్తం చేసి,విద్యార్థిని రత్నప్రశాంతిని అభినందించారు.ప్రతిభావంతులైన విద్యార్థులను తీర్చిదిద్దడంలో తమ విద్యా సంస్థలు ఎప్పుడూ ముందంజలో ఉంటాయని ఆయన పేర్కొన్నారు.తక్కువ ఫీజులతో నాణ్యమైన విద్యను అందిస్తున్నామని,అన్ని తరగతులకు అడ్మిషన్లు కొనసాగుతున్నాయని కరెస్పాండెంట్ సుంకర వీరబాబు తెలిపారు.

## పెద్దనాపల్లిలో ఘనంగా గుబ్బాలమ్మ తల్లి 12వ జాతర మహోత్సవాలు




**ఏలేశ్వరం, జూన్ 14 (అఖండ భూమి న్యూస్):** కాకినాడ జిల్లా ఏలేశ్వరం మండలం పెద్దనాపల్లి గ్రామంలో గుబ్బాలమ్మ తల్లి అమ్మవారి 12వ జాతర మహోత్సవాలు ఘనంగా ముగిశాయి.స్థానిక ఎమ్మెల్యే వరుపుల సత్యప్రభ ఆశీస్సులతో మూడు రోజుల పాటు సాగిన ఈ ఉత్సవాలు గ్రామమంతా భక్తి శ్రద్ధలతో ఉత్సాహభరిత వాతావరణాన్ని నెలకొల్పాయి.జాతర సందర్భంగా వివిధ సాంస్కృతిక కార్యక్రమాలు,గరగ నృత్యాలు,బోనాల ఊరేగింపులు భక్తులను ఆకట్టుకున్నాయి.మహిళలు పెద్ద సంఖ్యలో పాల్గొని బోనాలు సమర్పించి అమ్మవారికి మొక్కులు చెల్లించారు.ఆలయ ప్రాంగణం విద్యుత్ దీపాలతో ప్రత్యేకంగా అలంకరించగా,భక్తులకు ఎటువంటి ఇబ్బంది కలగకుండా ఆలయ కమిటీ అన్ని ఏర్పాట్లు చేసింది.గ్రామ ప్రజల సహకారం, ఆలయ కమిటీ సమన్వయంతో ఈ జాతరను విజయవంతంగా నిర్వహించినట్లు తాజా మాజీ సర్పంచ్ బుద్ద సూర్యప్రకాష్, యువ నాయకులు బుద్ద కృష్ణబాబు తెలిపారు.ఈ కార్యక్రమంలో గ్రామ పెద్దలు బుద్ధ ఈశ్వరరావు, బుద్ధ నాగభూషణం,మళ్ల పార్వతయ్య, దాడి గంగాధర్, పెదకంశెట్టి గోవిందరావు, బుద్ద సన్యాసిబాబు, గుబ్బాలమ్మ తల్లి ఆలయ కమిటీ యూత్ సభ్యులు పాల్గొన్నారు.

## వారపు సంతల్లో కల్తీ వస్తువులు అమ్మితే కఠిన చర్యలు

మంప ఎస్ఐ "సీదరి శ్రీనివాసరావు"





**కొయ్యూరు అల్లూరి జిల్లా జూన్ 14 (అఖండ భూమి న్యూస్):** వారపు సంతల్లో గిరిజనులకు నకిలీ వస్తువులు విక్రయించినట్లయితే కఠిన చర్యలు తప్పవని వ్యాపారస్తులకు మంప ఎస్సై సీదరి శ్రీనివాసరావు హెచ్చరించారు. ఆదివారం మండలంలో కొయ్యూరు వారపు సంతలో గిరిజనులకు వివిధ అంశాలపై అవగాహన కల్పించారు. ఈ మేరకు మంప ఎస్సై శ్రీనివాసరావు సంతకు మారుమూల ప్రాంతాల నుండి వచ్చే గిరిజనులతో మాట్లాడి వారి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. వ్యాపారులు నాణ్యమైన వస్తువులనే విక్రయించాలని ప్రజలను మోసగించకూడదని ఆయన సూచించారు. రోడ్డు భద్రత నియమాలు తప్పనిసరిగా ప్రతి ఒక్కరు పాటించాలన్నారు హెల్మెట్ ధరించి వాహనాలను అతి ప్రమాదంగా నడపకూడదని యువతకు హెచ్చరించారు. మహిళలు భద్రత యువతలకు రక్షణ ప్రభుత్వం , పోలీసులుతీసుకుంటున్న చర్యలను వివరించారు. ఎవరికి ఎటువంటి సమస్య ఏర్పడిన పోలీసులు సంప్రదించాలని దిశ యాప్ ఉంటే ఉపయోగించుకోవాలని తెలిపారు ఆన్లైన్ మోసాల పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని కోరారు అపరిచిత వ్యక్తులకు ఓటీపీలు బ్యాంకు వివరాలు చెప్పకూడదని సూచించారు. గంజాయి డ్రగ్స్ వంటి అలవాట్లకు దూరంగా ఉండాలని పిలుపునిచ్చారు. మాదక ద్రవ్యాల వల్ల జీవితాలు ఎలా నాశనం అవుతున్నాయో వివరిస్తూ వాటి నిర్మూలనకు ప్రజలందరూ పోలీసులకు సహకరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో వివిధ మరుమూల గ్రామాల ప్రజలు వ్యాపారస్తులు స్థానిక పోలీస్ స్టేషన్ సిబ్బంది పాల్గొన్నారు

## రైతుల హక్కులు కాపాడకపోతే భారీ ఉద్యమం

గోల్డ్ మైన్స్ భూసేకరణపై బీఎస్పీ నేతల హెచ్చరిక



**తుగ్గలి, జూన్ 14 (అఖండ భూమి న్యూస్):** తుగ్గలి మండలం పగిడిరాయి గ్రామంలో జియో మైసూర్ గోల్డ్ మైన్స్ కంపెనీ చేపడుతున్న భూసేకరణ అంశంపై బహుజన్ సమాజ్ పార్టీ (బీఎస్పీ) నాయకులు ఆదివారం రైతులతో సమావేశమై వారి అభిప్రాయాలు తెలుసుకున్నారు. ఈ సందర్భంగా బీఎస్పీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి చెందనూరు నాగరాజు, రాష్ట్ర కార్యదర్శి గద్దల నాగభూషణం, అనంతపురం పార్లమెంట్ ఇంచార్జ్ బైనేని శ్రీనివాసరాజు, గుంతకల్లు నియోజకవర్గ అధ్యక్షుడు విజయ్, గుత్తి మండల నాయకుడు మండల రామాంజనేయులు మాట్లాడుతూ రైతుల హక్కులు, ప్రయోజనాలను కాపాడకుండా భూములు సేకరించే ప్రయత్నాలను సహించబోమని హెచ్చరించారు. అసైన్ ల్యాండ్స్, డీకేటీ భూములు అయినప్పటికీ ఇతర రైతులకు ఇచ్చే విధంగానే ఎకరాకు రూ.30 లక్షల పరిహారం చెల్లించాలని, భూమి కోల్పోయిన వారికి ప్రత్యామ్నాయ భూమి కేటాయించాలని, ప్రతి కుటుంబంలో ఒకరికి ప్రభుత్వ ఉద్యోగం కల్పించాలని డిమాండ్ చేశారు. ఈ న్యాయమైన డిమాండ్లు నెరవేర్చిన తర్వాతే రైతులు భూములు ఇచ్చే అంశాన్ని పరిశీలిస్తారని పేర్కొన్నారు. రాజకీయ ఒత్తిళ్లు లేదా అధికార యంత్రాంగాన్ని ఉపయోగించి రైతుల నుంచి బలవంతంగా భూములు తీసుకునే ప్రయత్నాలు జరిగితే బీఎస్పీ రైతులతో కలిసి ఉద్యమ బాట పడుతుందని స్పష్టం చేశారు. రైతుల జీవనాధారమైన భూములను కోల్పోయే పరిస్థితి వస్తే తీవ్రంగా ప్రతిఘటిస్తామని తెలిపారు. అధికారులు ప్రైవేట్ కంపెనీలకు కాకుండా రైతుల ప్రయోజనాలకు ప్రాధాన్యత ఇవ్వాలని సూచించిన నాయకులు, భూసేకరణపై చర్చలు జరపాలంటే కంపెనీ ప్రతినిధులే నేరుగా రైతులతో సమావేశం కావాలని డిమాండ్ చేశారు. ఈ నెల 21 తర్వాత పత్తికొండ నియోజకవర్గ కేంద్రంలో భారీ నిరసన కార్యక్రమం నిర్వహించనున్నట్లు ప్రకటించారు. ఈ కార్యక్రమంలో పగిడిరాయి, పరిసర గ్రామాల రైతులు పెద్ద సంఖ్యలో పాల్గొంటారని తెలిపారు. ఈ సమావేశంలో రైతులు దేవేంద్ర, రంగస్వామి, పీఎం రంగన్న, నాగరాజు, చెన్నయ్య, వెంకటరాముడు తదితరులు పాల్గొన్నారు.

## చిన్ననాటి బడిలో రాజ్యసభ ఎంపీ చింతకాయల విజయ్ సందడి



**జూన్ 14 (అఖండ భూమి న్యూస్):** రాజ్యసభ ఎంపీ చింతకాయల విజయ్ తాను విద్యాభ్యాసం చేసిన గుడిలోవలోని విజ్ఞాన విహార పాఠశాలను ఈరోజు సందర్శించారు. ఐదో తరగతి నుంచి పదో తరగతి వరకు అక్కడే చదువుకున్న ఆయన.. తన చిన్ననాటి జ్ఞాపకాలను నెమరువేసుకున్నారు. ఈ పర్యటనలో ఆయన వెంట తనతో పాటే చదువుకున్న చిన్ననాటి స్నేహితుడు బత్తి అప్పలనాయుడు కూడా ఉన్నారు. వీరిరువురూ కలిసి పాఠశాల ఉపాధ్యాయులు, విద్యార్థులతో ఆత్మీయంగా గడిపారు. ఆనాడు పాఠశాలలో తాను నేర్చుకున్న క్రమశిక్షణ, విద్యాబోధనే నేడు తనను ఈ ఉన్నత స్థాయికి తీసుకువచ్చాయని విజయ్ సగర్వంగా చెప్పారు. అప్పట్లో తన ప్రిన్సిపాల్గా ఉన్న డి.రామకృష్ణ గారు ప్రస్తుతం పాఠశాల డైరెక్టర్గా ఉండటం తనకు ఎంతో సంతోషాన్ని ఇచ్చిందన్నారు. ఇక్కడ నేర్చుకునే క్రమశిక్షణ జీవితంలో ఎలాంటి కష్టాలనైనా ఎదుర్కొనే ధైర్యాన్ని ఇస్తుందని పదో తరగతి విద్యార్థులకు ఆయన దిశానిర్దేశం చేశారు. గురువులు, సిబ్బంది అయిన ఫిజిక్స్ ప్రొఫెసర్ గంటి రామకృష్ణ, హాస్టల్ ఇంచార్జ్ సతీష్, పీటీ శ్రీనివాస్, నాన్ టీచింగ్ స్టాఫ్ జనార్దన్ మరియు ఆఫీస్ స్టాఫ్ సూరిబాబు, రామకృష్ణ, సురేష్లను కూడా ఆప్యాయంగా పలకరించారు.

## పింఛన్లపై కూటమి ప్రభుత్వ వైఫల్యం- పేదల పక్షాన పాఠంశెట్టి సూర్యచంద్ర ఆందోళన



**కిర్లంపూడి, జూన్ 14 (అఖండ భూమి న్యూస్):** జగ్గంపేట నియోజకవర్గంలో పేదల కష్టాలను వివరిస్తూ పాలకులను,అధికారులను ఇండిపెండెంట్ ఎమ్మెల్యే అభ్యర్థి పాటంశెట్టి సూర్యచంద్ర నిలదీశారు.బూరుగుపూడి గ్రామంలో పింఛన్లు రాక అవస్థలు పడుతున్న బాధితులు సూర్యచంద్రను కలిసి తమ సమస్యలను వివరించారు.సమస్యలు విన్న ఆయన వారికి ధైర్యం చెప్పి, అండగా ఉంటామని హామీ ఇచ్చారు.ఎన్నికల్లో ఇచ్చిన వాగ్దానాలు నెరవేర్చే వరకు పేదల పింఛన్లు, ప్రభుత్వ పథకాలు పూర్తి స్థాయిలో అందేలా పేదల పక్షాన పోరాటం కొనసాగిస్తామని ఆయన స్పష్టం చేశారు.స్థానిక ఎమ్మెల్యే జ్యోతుల నెహ్రూతో పాటు కూటమి ప్రభుత్వం ప్రజలను నిలువునా వంచించిందని ఆయన విమర్శించారు.ఎన్నికల ముందు రంగురంగుల హామీలు ఇచ్చి,అధికారంలోకి వచ్చి రెండేళ్లు గడుస్తున్నా పేదలకు సామాజిక పింఛన్లు అందించడంలో కూటమి ప్రభుత్వం పూర్తిగా విఫలమైందని ఆయన ఆరోపించారు.జగ్గంపేట నియోజకవర్గంలో వృద్ధులు, వితంతువులు, వికలాంగులు పింఛన్లు అందక తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని పేర్కొన్నారు.

## మునుగోడులో రేపు బూత్ లెవల్ ఏజెంట్ల అవగాహన సదస్సు...!

ముఖ్య అతిథిగా హాజరుకానున్న ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజ్ గోపాల్ రెడ్డి



**ప్రతినిధి కురుపాటి గణేష్ మునుగోడు జూన్ 14 (అఖండ భూమి న్యూస్):** ఓటర్ల జాబితా ప్రత్యేక సమగ్ర సవరణ ప్రక్రియపై బూత్ లెవల్ ఏజెంట్లకు (బి.ఎల్.ఎ) పూర్తిస్థాయి అవగాహన కల్పించేందుకు మునుగోడు మండల కేంద్రంలో ఒక ముఖ్యమైన సమావేశాన్ని ఏర్పాటు చేయడం జరిగింది..మునుగోడు నియోజకవర్గ కేంద్రంలోని స్థానిక శాసనసభ్యుల కార్యాలయంలో ఈ అవగాహన సదస్సు నిర్వహించనున్నారు..ఈ కార్యక్రమానికి మునుగోడు నియోజకవర్గ ప్రజల ఆదరాభిమానాలు చూరగొన్న మన ప్రియతమ నాయకులు, స్థానిక శాసనసభ్యులు (ఎమ్మెల్యే) కోమటిరెడ్డి రాజ్ గోపాల్ రెడ్డి ముఖ్య అతిథిగా విచ్చేయనున్నారు..భారత ఎన్నికల సంఘం ఆదేశాల ప్రకారం ఓటర్ల జాబితా ప్రత్యేక సమగ్ర సవరణ కార్యక్రమంలో బూత్ లెవల్ ఏజెంట్ల పాత్ర అత్యంత కీలకమైనది..అర్హులైన ప్రతి ఒక్కరికీ ఓటు హక్కు కల్పించడం, జాబితాలోని తప్పులను సరిదిద్దడం, మరియు నకిలీ ఓట్ల తొలగింపు వంటి అంశాలపై ఈ సమావేశంలో క్షేత్రస్థాయి ఏజెంట్లకు ఎమ్మెల్యే సమక్షంలో నిపుణులు పూర్తి అవగాహన కల్పించనున్నారు..ఈ అవగాహన కార్యక్రమానికి మునుగోడు నియోజకవర్గంలోని, మండలంలోని బూత్ లెవల్ ఏజెంట్లు, ముఖ్య నాయకులు, మరియు కార్యకర్తలు అందరూ కూడా నిర్దేశిత సమయానికి హాజరుకావాలని కోరుతున్నారు, ప్రతి ఒక్కరూ బాధ్యతగా విచ్చేసి, ఈ సమావేశాన్ని విజయవంతం చేయాలని అన్నారు...

## చండూరు 'మరియానికేతన్' విద్యాసంస్థల్లో అడ్మిషన్లు ప్రారంభం...!

ఉజ్వల భవిష్యత్తుకు భరోసా...

**ప్రతినిధి కురుపాటి గణేష్ చండూరు మండలం జూన్ 14 (అఖండ భూమి న్యూస్):** నల్లగొండ జిల్లా మునుగోడు నియోజకవర్గ పరిధిలోని ప్రముఖ విద్యాసంస్థ, చండూరు మండల కేంద్రంలో విద్యాకుసుమాలను విరియిస్తున్న మరియానికేతన్ ఇంగ్లీష్ మీడియం హైస్కూల్ లో నూతన విద్యా సంవత్సరానికి (2026-27) గాను అడ్మిషన్లు ప్రారంభమైనట్లు పాఠశాల యాజమాన్యం ఒక ప్రకటనలో తెలిపింది..మారుతున్న కాలానికి అనుగుణంగా, గ్రామీణ ప్రాంత విద్యార్థులకు సైతం కార్పొరేట్ స్థాయి నాణ్యమైన విద్యను అందించడమే ధ్యేయంగా తమ సంస్థ కృషి చేస్తోందని పేర్కొన్నారు..మన విద్యాసంస్థ ప్రత్యేకతలు అనుభవజ్ఞులైన సీనియర్ అధ్యాపకులు, విద్యార్థులకు సబ్జెక్టులపై పూర్తి పట్టు సాధించేలా, ఎంతో అనుభవం, అంకితభావం కలిగిన సీనియర్ టీచర్స్ ద్వారా బోధన అందించబడుతుంది..ఐఐటి ఫౌండేషన్ కేవలం అకడమిక్ విద్యే కాకుండా, విద్యార్థులు భవిష్యత్తులో జాతీయ స్థాయి పోటీ పరీక్షల్లో రాణించేందుకు వీలుగా ప్రత్యేక ఐఐటి ఫౌండేషన్ తరగతులు నిర్వహించబడతాయి..అత్యుత్తమ హాస్టల్ వసతి దూరప్రాంత విద్యార్థుల కోసం సురక్షితమైన, క్రమశిక్షణతో కూడిన వసతి గృహ (హాస్టల్) సౌకర్యం కలదు..రుచికరమైన, పరిశుభ్రమైన పౌష్టికాహారం అందించబడుతుంది..ప్రశాంతమైన వాతావరణం – ల్యాబ్స్ విద్యార్థులు చదువుకోవడానికి అనుకూలమైన ప్రశాంత వాతావరణం, అత్యాధునిక కంప్యూటర్, సైన్స్ ల్యాబొరేటరీలు అందుబాటులో ఉన్నాయి..విద్యతో పాటు ఆటలు, సాంస్కృతిక కార్యక్రమాలు, నైతిక విలువలపై ప్రత్యేక శ్రద్ధ వహించబడుతుంది.. యాజమాన్యం పిలుపు : మీ పిల్లల ఉజ్వల భవిష్యత్తుకు పునాది వేయడానికి మరియానికేతన్ ఒక సువర్ణావకాశం..పరిమితమైన




సీట్లు మాత్రమే కలవు కాబట్టి, తల్లిదండ్రులు త్వరపడి మీ పిల్లల అడ్మిషన్లను త్వరగా నమోదు చేసుకోవాల్సిందిగా కోరుతున్నాము..మరిన్ని వివరాలకు సంప్రదించండి : మరియానికేతన్ ఇంగ్లీష్ మీడియం విద్యాసంస్థలు చండూరు మండల కేంద్రం, మునుగోడు నియోజకవర్గం, నల్లగొండ జిల్లా, ఫోన్ నంబర్ : ‌78937686560 / 93813766750...

## డీసీసీబీకి పాత పాలకవర్గాల కొనసాగింపు...!

తదుపరి ఉత్తర్వులు వచ్చే వరకు పాలకవర్గాల రద్దు జీఓ సస్పెన్షన్

హైకోర్టు ఉత్తర్వులు అమలు చేయాలని ప్రభుత్వం ఆదేశం

జిల్లా సహకార శాఖ స్పెషల్ కమిషనర్ శుక్రవారం నాడు ఉత్తర్వులు జారీ

నల్లగొండ డీసీసీబీ చైర్మన్ గా కుంభం శ్రీనివాస్ రెడ్డి, ఇతర డైరెక్టర్ లు మళ్లీ బాధ్యతలు స్వీకరించనున్నారు




**ప్రతినిధి కురుపాటి గణేష్ నల్లగొండ జిల్లా జూన్ 14 (అఖండ భూమి న్యూస్):** తెలంగాణ రాష్ట్రంలో జిల్లా సహకార కేంద్ర బ్యాంకు (డీసీసీబీ) పాత పాలక వర్గాలను కొనసాగించాలని ప్రభుత్వం నిర్ణయించింది..హైకోర్టు ఆదేశాల మేరకు.. వెంటనే ఆయా పాలకవర్గ లను కొనసాగించే ప్రక్రియను చేపట్టాలని జిల్లా సహకార అధికారులకు (డీసీవో) సహకార శాఖ స్పెషల్ కమిషనర్ శుక్రవారం ఉత్తర్వులు జారీ చేశారు. దీంతో నల్లగొండ డీసీసీబీ చైర్మన్ గా కుంభం శ్రీనివాస్ రెడ్డి, ఇతర డైరెక్టర్లు మళ్లీ బాధ్యతలు స్వీకరించనున్నారు..సోమ, బుధవారాల్లో ఆయా పాలకవర్గాలు బాధ్యతలను స్వీకరించనున్నాయి. డీసీసీబీ పదవీ కాలం గత ఏడాది ఫిబ్రవరితో ముగియడం తో ప్రభుత్వం ఆరు నెలలు పొడిగించింది..ఆ తరువాత మళ్లీ పాలకవర్గం పదవీ కాలాన్ని పొడగించకుండా, గత ఏడాది డిసెంబరు నెలలో వాటిని రద్దు చేసింది. జిల్లా కలెక్టర్లను పర్సన్ ఇన్చార్జీలుగా నియమించింది. దీనిపై డీసీసీబీలకు చెందిన కొందరు డైరెక్టర్లు హైకోర్టును ఆశ్ర యించారు. దీంతో హైకోర్టు జీవో 598పై స్టే విధిస్తూ గత నెల 21న ఆదేశాలు జారీ చేసింది..అంతేకాదు తదుపరి ఉత్తర్వులు ఇచ్చే వరకు..డీసీసీబీల పాలకవర్గాలను రద్దు చేస్తూ జారీ చేసిన ఆ ఉత్తర్వులను సస్పెండ్ చేసింది..దీంతో ప్రభుత్వం హైకోర్టు ఆదేశాల అమలుకు చర్యలు చేపట్టింది. పాత పాలకవర్గాలకు బాధ్యతలు అప్పగించే లా చర్యలు చేపట్టాలని జిల్లాల సహకార అధికారులకు ప్రభుత్వం ఆదేశాలు జారీచేసింది..తదుపరి ఎన్నికలు నిర్వహించే వరకు, లేదంటే హైకోర్టు తదుపరి ఆదేశాలు జారీ చేసే వరకు డీసీసీబీకి పాత పాలకవర్గమే ఉంటుంది..

# వైసీపీ నాయకులపై జగ్గంపేట జనసేన ఇంచార్జ్ తుమ్మలపల్లి రమేష్ ఫైర్




### పవన్ కళ్యాణ్ ని విమర్శించే నైతిక హక్కు వైసీపీ కి లేదు

**జగ్గంపేట జూన్ 14 (అఖండ భూమి న్యూస్):** రెండేళ్ల దగ అంటూ నిరసన చేపట్టిన వైసిపి నాయకులపై జగ్గంపేట నియోజకవర్గం జనసేన పార్టీ ఇన్చార్జి తుమ్మలపల్లి రమేష్ మండిపడ్డారు. శనివారం జగ్గంపేటలోని కాపు కళ్యాణ మండపం వద్ద తుమ్మలపల్లి రమేష్ మీడియా సమావేశం నిర్వహించారు.. ఈ సందర్భంగా తుమ్మలపల్లి రమేష్ మీడియాతో మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం ఏర్పడిన వెంటనే ఎన్నికల హామీలను ఎంతో ప్రతిష్టాత్మకంగా అమలు చేస్తూ, సూపర్ సిక్స్ పథకాలను అందించిన ఘనత కూటమి ప్రభుత్వానికి దక్కుతుందన్నారు... ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఉపముఖ్యమంత్రి, పవన్ కళ్యాణ్ , ప్రధాని మోడీ ఆధ్వర్యంలో ఆంధ్ర రాష్ట్రం అభివృద్ధి పథంలో సంక్షేమ పాలన అందిస్తుంటే చూసి ఓర్వలేని వైసిపి నాయకులు రోడ్డెక్కి ఆందోళన చేపట్టడం విడ్డూరంగా ఉందన్నారు.. గత వైసిపి ప్రభుత్వంలో రోడ్లపై పెద్ద పెద్ద గుంతలు ఏర్పడితే ఒక తట్ట మట్టి పెట్టి గుంతలు పూడ్చిన దాఖలాలు లేవన్నారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన వెంటనే పల్లెలు, పట్నాలు, పుంత రోడ్లు అనే తేడా లేకుండా చక్కని రహదారులు,సిమెంట్ రోడ్లు నిర్మించడం జరిగిందన్నారు. పూర్తిగా మద్యపాన నిషేధం చేస్తానని గద్దెనెక్కిన మాజీ సీఎం జగన్ ఏమి చేశాడని ప్రశ్నించారు..అదేవిధంగా పెన్షన్ 2000 ఇస్తానని నాలుగు సంవత్సరాలు మాత్రమే ఇచ్చిచులుగా పెంచడంతో ప్రజలు ఏ స్థాయిలో గుర్తించారు తెలుసుకోవాలన్నారు.. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన వెంటనే చెప్పిన విధంగా ముందు రెండు నెలల నుంచి పెన్షన్ సొమ్ములు మొత్తం ఒక్కసారి పెంచి అందించడం జరిగిందన్నారు.. ముఖ్యంగా జగ్గంపేట నియోజకవర్గం లో మాజీ మంత్రి వైసిపి నాయకులు తోట నరసింహం డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ పై చేసిన వ్యాఖ్యలను ఖండించారు. పవన్ కళ్యాణ్ ను విమర్శించే ముందు ఆయన ఒక్కసారి ఆత్మ పరిశీలన చేసుకోవాలని రమేష్ తోట నరసింహంకు సూచించారు... దేశంలో ఏ రాష్ట్రానికి ఇవ్వని విధంగా కేంద్రం నుంచి ఎక్కువ నిధులు తీసుకువచ్చి రాష్ట్రాన్ని అభివృద్ధి చేయడం జరుగుతుందన్నారు...

# ఓటర్ల జాబితా సమగ్ర సవరణ (SIR-2026)

### .ఎమ్మార్వో పి రామకృష్ణ
### కార్యక్రమంలో ప్రజలు, రాజకీయపార్టీల ప్రతినిధులు చురుకుగా పాల్గొనాలి

**గోకవరం జూన్ 14 (అఖండ భూమి న్యూస్):** భారత ఎన్నికల సంఘం ఆదేశాల మేరకు గోకవరం మండల పరిధిలో ాజావఎఖ్ఖుశ్రీ ×త్వఅంఅజవ =వజఅంఅశీఅ - ా×= 2026 కార్యక్రమం నిర్వహించబడుచున్నది. ఈ కార్యక్రమంలో భాగంగా ప్రస్తుతం అమలులో ఉన్న 2025 ఓటర్ల జాబితాలోని ఓటర్ల వివరాలను 2002 ప్రత్యేక సమగ్ర సవరణ (ా×=-2002) ఓటర్ల జాబితాతో అనుసంధానం (మీఖజూజూఅఅస్త్ర) చేసి, ఓటర్ల జాబితా యొక్క ఖచ్చితత్వం, పారదర్శకత మరియు సమగ్రతను నిర్ధారించేందుకు చర్యలు చేపట్టబడుతున్నాయి. ప్రారంభ ఎన్యూమరేషన్ దశలో 15-06-2026 నుండి 14-07-2026 వరకు బూత్ స్థాయి అధికారులు (దీూాలు) ఇంటింటికి వెళ్లి ప్రతి నమోదిత ఓటరికి ఎన్యూమరేషన్ ఫారమ్ అందజేస్తారు. ఓటర్లు తమ వ్యక్తిగత వివరాలను సరిచూసుకుని, అవసరమైన సమాచారాన్ని లో పూర్తిగా నమోదు చేసి సంబంధిత దీూాలకు తిరిగి అందజేయవలసిందిగా కోరడమైనది. ప్రతి ఓటరు ఎన్యూమరేషన్ ఫారమ్ను తప్పనిసరిగా పూరించి సమర్పించడం ద్వారా ఓటర్ల జాబితా మరింతఖచ్చితంగా రూపొందించబడుతుంది. అదేవిధంగా, 01-07-2026 ను అర్హత తేదీగా పరిగణించి, ఆతేదీ నాటికి 18 సంవత్సరాల వయస్సు పూర్తి చేసుకున్న అర్హులైన పౌరులు ఓటరుగా నమోదు కొరకు ఫారం-6 దరఖాస్తును సమర్పించవలసిందిగా తెలియజేయడమైనది. అర్హులైన యువత ఈ అవకాశాన్ని వినియోగించుకొని తమ పేర్లను ఓటర్ల జాబితాలో నమోదు చేసుకోవాలని కోరడమైనది.

ప్రత్యేక సమగ్ర సవరణ కార్యక్రమానికి సంబంధించిన ముఖ్యమైన తేదీలు క్రింది విధంగా ఉన్నాయి:

ఇంటింటి ఎన్యూమరేషన్ మరియు ధృవీకరణ కార్యక్రమం 15-06-2026 నుండి 14-07-2026 వరకు

ముసాయిదా ఓటర్ల జాబితా ప్రచురణ 21-07-2026

క్లెయిమ్స్ మరియు అబ్జెక్షన్స్ స్వీకరణ 21-07-2026 నుండి 20-08-2026 వరకు

తుది ఓటర్ల జాబితా ప్రచురణ 22-09-2026

గుర్తింపు పొందిన అన్ని రాజకీయ పార్టీలకు చెందినబూత్ స్థాయి ఏజెంట్లు (దీూాం) ఈ కార్యక్రమంలో చురుకుగా పాల్గొని, దీూా లతో సమన్వయం చేసుకుంటూ ఓటర్ల జాబితాల పరిశీలన, అర్హులైన ఓటర్ల గుర్తింపు, వివరాల ధృవీకరణ మరియు అవసరమైన సూచనలు అందించడం ద్వారా కార్యక్రమం విజయవంతం కావడానికి సహకరించాలని కోరడమైనది. అదేవిధంగా, అన్ని రాజకీయ పార్టీలు తమ దీూాూ నియామకం, శిక్షణ మరియు క్షేత్ర స్థాయి పర్యవేక్షణ పై ప్రత్యేక దృష్టి సారించి ా×=-2026 కార్యక్రమాన్ని సమర్థవంతంగా అమలు చేయుటకు ఎన్నికల యంత్రాంగానికి సహకరించవలసిందిగా విజ్ఞప్తిచేయడమైనది. ప్రజలు, రాజకీయ పార్టీలు, బూత్ స్థాయి ఏజెంట్లు (దీూాం), బూత్ స్థాయి అధికారులు (దీూాలు) మరియు ఎన్నికల సిబ్బంది అందరూ సమన్వయంతో పనిచేసి పారదర్శకమైన, ఖచ్చితమైన మరియు సమగ్రమైన ఓటర్ల జాబితా రూపకల్పనకు సహకరించాలని విజ్ఞప్తిచేయడమైనది.అని ఎమ్మార్వో కి రామకృష్ణ ఆదివారం తెలిపారు



## ఎంఎంఆర్ చారిటబుల్ ట్రస్ట్ ద్వారా పలువురికి ముదునూరి ఆర్థిక సహాయం



**ప్రత్తిపాడు,జూన్ 14 (అఖండ భూమి న్యూస్):** ప్రత్తిపాడు మండలం ధర్మవరం గ్రామంలో వైసీపీ నాయకులు,ఎంఎంఆర్ చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్,నరసాపురం పార్లమెంట్ పరిశీలకులు ముదునూరి మురళీకృష్ణం రాజు పర్యటించారు.ఈ సందర్భంగా మొదట జువ్వల దొరబాబు కుటుంబాన్ని పరామర్శించారు.దొరబాబు భార్య నాగమణి ఇటీవల కాలికి ఆపరేషన్ చేయించుకున్న నేపథ్యంలో ఆమె ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసుకున్నారు.కుటుంబానికి రూ.5,000 ఆర్థిక సాయం అందజేశారు.తరువాత చిట్టూరి ఏసుబాబు కుటుంబాన్ని పరామర్శించారు.ఏసుబాబు ఇటీవల కాలికి గాయం కావడంతో ఆపరేషన్ చేయించుకున్న నేపథ్యంలో ఆయన ఆరోగ్య వివరాలు తెలుసుకున్నారు.కుటుంబానికి రూ.5,000 ఆర్థిక సాయం అందజేశారు.ఏ కష్టం వచ్చినా అండగా ఉంటానని భరోసా ఇచ్చారు.ఈ కార్యక్రమంలో మాజీ వైస్ సర్పంచ్ జువ్వల సత్యనారాయణ,జువ్వల దొరబాబు,తూపాటి బాబ్జి,దాడి పుత్రయ్య,జువ్వల రాంబాబు తదితరులు పాల్గొన్నారు.

## ఈ నెల 17న కొయ్యూరులో ఎంపీ , ఎమ్మెల్యే పర్యటన

### ఐదు లక్షలతో నిర్మించిన బస్సు షెల్టర్ ప్రారంభోత్సవం
### ఎంపీపీ "బడుగు రమేష్ బాబు"



**కొయ్యూరు అల్లూరు జిల్లా జూన్ 14 (అఖండ భూమి న్యూస్):** ఈ నెల 17న అరకు పార్లమెంటు సభ్యురాలు డాక్టర్ గుమ్మ తనుజరాణి, అల్లూరి జిల్లా వైఎస్ఆర్సిపి అధ్యక్షుడు పాడేరు ఎమ్మెల్యే కొయ్యూరు లో పర్యటిస్తారని ఎంపీపీ బడుగు రమేష్ బాబు తెలిపారు. ఆదివారం స్థానిక విలేకరులకు విడుదల చేసిన ప్రకటనలో ఎంపీపీ రమేష్ బాబు మాట్లాడుతూ ఎంపీ తనుజరాని నిధులతో కొయ్యూరులో మాజీ జెడ్పిటిసి వారా నూకరాజు పేరుతో నిర్మించిన భాషలను ప్రారంభోత్సవం చేస్తారని తెలిపారు. ఈ కార్యక్రమానికి మండలంలో ఉన్న మాజీ సర్పంచులు ఎంపీటీసీలు వైస్ ఎంపీపీలు పార్టీ పదవులు అలంకరించిన నాయకులు విధిగా హాజరై ఎంపీ ఎమ్మెల్యే పర్యటన విజయవంతం చేయాలని కోరారు

## విశాఖపట్నం ల్యాబ్ కు పోస్టుమార్టం నమూనాలు

### ఏమి తేలుతుందో అనేది సస్పెన్స్



**తుని ఎస్ అగ్రహారం జూన్ 14 (అఖండ భూమి న్యూస్):** కాకినాడ జిల్లా తుని మండలం సిహెచ్ అగ్రహారం గ్రామంలో చిన్నారి జ్ఞానేశ్వరి మిస్సింగ్ కేసులో కీలక క్లూ గా ఉన్న కుక్క మరణించడంతో దానికి ఆదివారం ఉదయం పోస్టుమార్టం నిర్వహించారు పోస్టుమార్టం అనంతరం నమూనాలను విశాఖ వరుణ్ ల్యాబ్ కు పంపించారు అక్కడ నమూనాలను విశ్లేషించి నివేదిక ఇవ్వనన్నారు పోస్టుమార్టం నివేదిక ఎలా ఉంటుందని దానిపై టెన్షన్ నెలకొంది రిపోర్ట్ ఎలా వస్తుందో అనే దానిపై ప్రజలు చర్చించుకుంటున్నారు

## సాయి ట్రస్ట్ ఆధ్వర్యంలో జస్టిస్ రంగారెడ్డి వర్ధంతి సందర్భంగా అన్నదాన కార్యక్రమం







**అనంతపురం, ( ఎబి నెట్వర్క్ ) జూన్ 14 (అఖండ భూమి న్యూస్):** అనంతపురం రూరల్ మదిగుబ్బ గ్రామం లో పుట్టి కష్టపడి చదువుకొని అంచెలంచెలుగా ఎదిగి హై కోర్ట్ జడ్జి గా భాద్యత నిర్వహించి పదవీ విరమణ అనంతరం మృతి చెంది 5 సంవత్సరాలు పూర్తి అయిన సందర్భంగా జస్టిస్ రంగారెడ్డి వర్ధంతి సందర్భంగా వారి కుటుంబ సభ్యులు ఆర్థిక సహాయంతో సాయి ట్రస్ట్ ఆధ్వర్యంలో స్థానిక ప్రభుత్వ ఆసుపత్రిలో నారాయణ సేవ(అన్నదానం) దాదాపు 300 మందికి వివిధ రకాల పిండి వంటలతో పంచి పెట్టమని సాయి ట్రస్ట్ అద్యక్షుడు విజయసాయి కుమార్ తెలిపారు. ఆయన ఇద్దరు కుమారులు వెంకట సుబ్బా రెడ్డి, హై కోర్ట్ అడ్వకేట్ వారి సతీమణి ప్రతిమ రెడ్డి జనగాం జిల్లా జడ్జి గా రెండవ కుమారుడు డా.రమేష్ డాక్టర్ గా, హైదరాబాద్ లో స్థిర పడ్డారు. సొంత గడ్డ మీద మమకారం లో ఇక్కడ ఈ దినం నారాయణ సేవ నిర్వహించారు. ఈ కార్యక్రమం లో సాయి ట్రస్ సభ్యులు రాఘవేంద్ర, విజయ భాస్కర్, వెంకట శేషయ్య,ఫణి,సుధాకర్,తదితరులు పాల్గొన్నారు.

## యువతను మత్తు పదార్థాలకు దూరం చేసి, పర్యావరణ పరిరక్షణకు ప్రోత్సాహం



**నాతవరం, జూన్ 14 (అఖండ భూమి న్యూస్):** 100 డేస్ యాంటీ డ్రగ్ అవేర్నెస్ కార్యక్రమంలో భాగంగా పోలీసు ఉన్నతాధికారుల సూచనలు మేరకు పాండవ చైర్మన్ కరక సత్యనారాయణ గారి సహకారంతో ఈరోజు నాతవరం మండలంలోని తాండవ జలాశయం పరిసర ప్రాంతాల్లో ప్రత్యేక పరిశుభ్రత కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో నాతవరం పోలీసు సిబ్బంది, యూనిటీ ఆఫ్ ది రైజ్ సంఘం యువకులతో కలిసి జలాశయం పరిసర ప్రాంతాలు, ఆలయ ప్రాంగణాలు మరియు సందర్శకులు అధికంగా వచ్చే ప్రాంతాల్లో పేరుకుపోయిన ప్లాస్టిక్ వ్యర్థాలు, మద్యం సీసాలు మరియు ఇతర చెత్తను తొలగించి పరిశుభ్రం చేశారు. అనంతరం పర్యావరణ పరిరక్షణలో భాగంగా మొక్కలు నాటే కార్యక్రమాన్ని నిర్వహించారు. యువత పర్యావరణ సంరక్షణలో భాగస్వాములు కావాలని, సమాజానికి ఆదర్శంగా నిలవాలని పోలీసు అధికారులు పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా పోలీసు అధికారులు మాట్లాడుతూ, పర్యాటక ప్రాంతమైన తాండవ జలాశయం పరిసర ప్రాంతాల్లో, తాండవ కాలువ గట్లపై మరియు బహిరంగ ప్రదేశాల్లో , వ్యవసాయ పొలాల్లో ఎవరైనా మద్యపానం చేసినట్లయితే వారిపై చట్టపరమైన చర్యలు తీసుకుని కేసులు నమోదు చేసి కోర్టులో హాజరు పరుస్తామని హెచ్చరించారు. అలాగే యువత మత్తు పదార్థాలకు దూరంగా ఉండి, ఆరోగ్యకరమైన జీవన విధానాన్ని అలవర్చుకోవాలని, పర్యావరణ పరిరక్షణ కార్యక్రమాల్లో చురుకుగా పాల్గొని మంచి భవిష్యత్తును నిర్మించుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో స్థానిక యువకులు, పోలీసు సిబ్బంది మరియు స్వచ్ఛంద కార్యకర్తలు పాల్గొన్నారు.

## జగ్గంపేట సర్కిల్ పోలీస్ ఆధ్వర్యంలో సైకిల్ ర్యాలీ

### ముఖ్యఅతిథిగా పాల్గొన్న గౌరవ ఎమ్మెల్యే శ్రీ జ్యోతుల నెహ్రూలిగారు




**కాకినాడ జిల్లా జగ్గంపేట జూన్ 14 (అఖండ భూమి న్యూస్):** జగ్గంపేటలో ఆదివారం ఉదయం జగ్గంపేట సిఐ బి.తిరుపతిరావు గారు ఆధ్వర్యంలో జగ్గంపేట పోలీస్ స్టేషన్ వద్ద నుంచి సైకిల్ ర్యాలీ నిర్వహించారు. ఈ ర్యాలీలో ముఖ్యఅతిథిగా జగ్గంపేట ఎమ్మెల్యే, టిటిడి బోర్డు సభ్యులు జ్యోతుల నెహ్రూ గారు హాజరై సైకిల్ ర్యాలీని ప్రారంభించారు. ఈ సందర్భంగా జగ్గంపేట సిఐ తిరుపతిరావు, జగ్గంపేట ఎస్సై రఘునాథరావు, గండేపల్లి ఎస్ఐ శివ నాగబాబు, కిర్లంపూడి ఎస్ఐ సతీష్ కుమార్ వారి యొక్క సిబ్బందితో సైకిల్ ర్యాలీ ద్వారా జగ్గంపేటలోని మెయిన్ రోడ్ , గ్రామాలగుండా పర్యటించారు. ఫిట్ ఇండియా' సైకిల్ ర్యాలీ ద్వారా ప్రజలకు ఆరోగ్యం, పర్యావరణ పరిరక్షణ, మరియు శారీరక దృఢత్వంపై అవగాహన కల్పించారు.

## వైసీపీ రాష్ట్ర కోఆర్డినేటర్ సజ్జల రామకృష్ణను సన్మానించిన వంకాయల రమేష్



**మాచవరం జూన్ 14 (అఖండ భూమి న్యూస్):** రాష్ట్ర వైసీపీ కోఆర్డినేటర్ మాజీ ప్రభుత్వ సలహాదారులు సజ్జల రామకృష్ణారెడ్డిని పిడుగురాళ్ల వ్యవసాయ మార్కెట్ యార్డ్ మాజీ చైర్మన్ మాచవరం మండలం వైసిపి సీనియర్ నాయకులు వంకాయల రమేష్ ఆదివారం వైసీపీ కేంద్ర కార్యాలయంలో మర్యాదపరంగా కలిశారు ఈరోజు వైయస్సార్ పార్టీ ఆర్యవైశ్య ఆత్మీయ సమ్మేళన కార్యక్రమం నిర్వహించారు ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా విచ్చేసిన సజ్జల రామకృష్ణ రెడ్డిని వంకాయల రమేష్ శాలువాతో ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా పలనాడులో మరియు గురజాల నియోజకవర్గంలో వైసిపి బలోపేతానికి కృషి చేయాలని అలాగే రానున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో కూడా పార్టీని ముందుకు తీసుకువెళ్లాలని సజ్జల రామకృష్ణారెడ్డి కోరారని వంకాయల రమేష్ తెలిపారు. గురజాల నియోజవర్గంలో వైసిపి ప్రభుత్వం హయంలో జరిగిన అభివృద్ధి పనులు ప్రజలు మర్చిపోలేదని రానున్న స్థానిక ఎన్నికల్లో కూడా వైసిపి విజయం సాధిస్తుందని వంకాయల సజ్జలకు తెలిపారు

## ప్రత్తిపాడు హైస్కూల్ విద్యార్థులకు ప్రతిష్టాత్మక ఐఐఐటీ (త్రిపుల్ ఐటీ)ల్లో సీట్లు





**ప్రత్తిపాడు జూన్ 14 (అఖండ భూమి న్యూస్):** రెడ్నం రామ్మూర్తి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల విద్యార్థులు ప్రతిష్టాత్మక ఐఐఐటీ (ట్రిపుల్ ఐటీ)ల్లో సీట్లు సాధించి పాఠశాల ఖ్యాతిని మరింత పెంచారు.పదో తరగతి పూర్తిచేసిన ఇద్దరు విద్యార్థులు ఉన్నత విద్యలో అడుగు పెట్టడం పట్ల గ్రామంలో హర్షం వ్యక్తమవుతోంది.చెవల శ్రవణ్ కుమార్ ఆర్కే వ్యాలీ,ఇడుపులపాయలోని ఐఐఐటీ (ట్రిపుల్ ఐటీ)లో సీటు సాధించగా,మైనపాటి నీరజ్ శ్రీకాకుళం ఐఐఐటీకి ఎంపికయ్యారు.ఈ విజయంపై పాఠశాల ప్రధానోపాధ్యాయులు సిహెచ్ జాన్ ప్రసాద్,ఉపాధ్యాయ బృందం, విద్యా కమిటీ చైర్మన్ మాదే రాజేంద్రకుమార్, కమిటీ సభ్యులు మరియు గ్రామ పెద్దలు విద్యార్థులను అభినందించారు.గ్రామస్థాయిలోనే కాకుండా రాష్ట్రస్థాయి ప్రతిష్టాత్మక విద్యాసంస్థల్లో సీట్లు సాధించడం పట్ల తల్లిదండ్రులు, గ్రామ ప్రజలు హర్షం వ్యక్తం చేశారు.

## చిల్లంగిలో ఘనంగా కర్రి అప్పల నరసింహారావు శతజయంతి వేడుకలు

### ముఖ్య అతిథులుగా ఎమ్మెల్యే గణబాబు, గవర కార్పొరేషన్ చైర్మన్ మళ్ళ సురేంద్ర




**కిర్లంపూడి, జూన్ 14 (అఖండ భూమి న్యూస్):** కాకినాడ జిల్లా కిర్లంపూడి మండలం చిల్లంగి గ్రామంలో రిటైర్డ్ ఐఏఎస్ అధికారి కర్రి వెంకటేశ్వరరావు తండ్రి కర్రి అప్పల నరసింహారావు శతజయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు.ఈ కార్యక్రమానికి ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం విప్,విశాఖ పశ్చిమ నియోజకవర్గ శాసనసభ్యులు కె గణబాబు, ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర గవర కార్పొరేషన్ చైర్మన్ మళ్ళ సురేంద్ర,విశాఖ గౌరీ సంఘం అధ్యక్షులు బుద్ధ శివాజీ ముఖ్య అతిథులుగా హాజరయ్యారు.ముఖ్య అతిథులు జ్యోతి ప్రజ్వలన చేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు.అనంతరం "నాన్నకు నూరేళ్లు" ప్రత్యేక సంచికను ఆవిష్కరించారు.ఈ సందర్భంగా కర్రి అప్పల నరసింహారావు చేసిన సేవలను ప్రముఖులు స్మరించుకుంటూ కొనియాడారు.సమాజానికి ఆయన అందించిన సేవలు స్ఫూర్తిదాయకమని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో కర్రి అప్పల నరసింహారావు కుటుంబ సభ్యులు,ఏపీ గవర కార్పొరేషన్ డైరెక్టర్ మళ్ల గణేష్,గౌరీ సంఘ పెద్దలు,గ్రామ ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## సమ్మెకు సిద్ధం. సత్య సాయిబాబా వాటర్ సప్లై కార్మికులు




**గోకవరం జూన్ 14 (అఖండ భూమి న్యూస్):** జీతాలు లేక. అవస్థలు ఆగిన సత్యసాయి మెరుగుపడని జీవితాలు తూర్పుగోదావరి జిల్లాలో శ్రీ సత్య సాయి త్రాగునీటి సిబ్బంది ఏడు నెలల జీతాలు పిఎఫ్ ఈయస్ఐ లేక ఇబ్బంది గురవుతున్న కారణంగా అలాగే ప్రాజెక్టు నీ జిల్లా పరిషత్ ద్వారా నిర్వహణ మెయింటినెన్స్ కలిపి చేయడం వల్ల సమ్మె చేస్తేనే కానీ జీతాలు వచ్చే పరిస్థితి కనబడటం లేదు పాత కాంట్రాక్టర్ జీతం ఇవ్వకుండా వదిలి వెళ్ళినారు అడిగితే నాకు సంబంధం లేదని చెప్తున్నారు ఇటీవల వచ్చిన కొత్త కాంట్రాక్టర్ మెయింటెనెన్స్ కి డబ్బులు పెట్టకపోవడం వల్ల ఎక్కడ వేసిన గొంగళి అక్కడే అన్నట్లు పరిస్థితిలో మార్పు రాలేదు దానివల్ల ప్రజలకు త్రాగునీరు అందించలేకపోతున్నామని బాధ ఒకవైపు కష్టపడి పనిచేస్తున్న జీతాలలు ఇవ్వడం లేదని మరొకవైపు రోజురోజుకు పెరుగుతున్న నిత్యవసర వస్తువులు ధరలను తట్టుకోలేక అప్పులు తెచ్చుకునీ ఇప్పటివరకు గడుపుకుంటూ రావడం జరిగింది ఇక అప్పు పుట్టే పరిస్థితి కూడా లేకపోవడం వలన దిక్కు తోచని పరిస్థితిలో ప్రభుత్వం వెంటనే నిధులు కేటాయించి ప్రాజెక్టుని పు ఆపరేషన్ మెయింటినెన్స్ సపరేట్ చేసి జీతాలు నెల నెల వచ్చే విధంగా ఏర్పాటు చేయాలని గత 20 రోజుల ముందే అధికారులకే కాంట్రాక్టర్ కి లెటర్ ఇచ్చిన స్పందన కరువు అవడం సమ్మె కి వెళ్లడం జరుగుతుందని ప్రజలు ఈ సమ్మెకు మద్దతుగా నిలబడాలని ప్రభుత్వం సత్యసాయి బాబా ఆశయాన్ని బతికించాలని వేడుకుంటూ సోమవారం నుంచి ప్రత్యక్ష పోరాటంలోకి వెళ్లడం జరుగుతుందని ప్రజా ప్రతినిధులకు అధికారులకు ప్రజలకు మీడియా ద్వారా సిబ్బంది యూనియన్ ప్రెసిడెంట్ పాటి శేషారావు, కట్టమూరు వీరబాబు, మహంతి వెంకటే, యు గణపతి, లక్ష్మీనారాయణ, రామకృష్ణ తెలియపరచడం జరుగుతుంది

అఖండ భూమి

సోమవారం 15-06-2026

## నేటి నుండి ఎస్ఐఆర్ ఓటర్ల ధృవీకరణ కార్యక్రమం

తాసిల్దార్ వైకే రామేశ్వర్ రెడ్డి



**దేవనకొండ జూన్ 14 (అఖండ భూమి న్యూస్):** మండల పరిధిలోని నేటి నుండి ఎస్ఐఆర్ ఓటర్ల ధృవీకరణ కార్యక్రమం ప్రారంభం కానుందని దేవనకొండ తహసీల్దార్ ఒక ప్రకటనలో తెలిపారు. ఈ ప్రక్రియ వచ్చే నెల 14వ తేదీ వరకు నిరంతరాయంగా కొనసాగుతుందని ఆయన పేర్కొన్నారు. ఈ కార్యక్రమం కింద ప్రతి బూత్ లెవల్ ఆఫీసర్ తమ పరిధిలోని ప్రతి ఇంటిని సందర్శిస్తారు. బూత్ లెవల్ ఏజెంట్లతో కలిసి ఓటర్ల లిస్టులో ఉన్న ప్రతి ఒక్కరి పేరును క్షుణ్ణంగా పరిశీలించి,సమగ్ర సర్వే నిర్వహిస్తారు. కావున,మండలంలోని ఓటర్లందరూ తమ ఇంటికి వచ్చే బిఎల్ఓ లకు తగిన సమాచారంతో సహకరించి, ఓటర్ల జాబితాలో తమ వివరాలను సరిచూసుకోవాలని తహసీల్దార్ వైకే రామేశ్వర్ రెడ్డి కోరారు.

## తలుపులమ్మ లోవ ధర్మకర్తల మండలి ప్రమాణ స్వీకారం



**తుని జూన్ 14 (అఖండ భూమి న్యూస్):** ప్రముఖ పుణ్యక్షేత్రం శ్రీ తలుపులమ్మ అమ్మవారి దేవస్థానం ధర్మకర్తల మండలి ప్రమాణస్వీకారం నిరాడంబరంగా జరిగింది.ఆలయ ఈవో పెన్మత్స విశ్వనాథ రాజు పర్యవేక్షణలో పెంటకోట భాస్కర సత్యనారాయణ నేతృత్వంలో నియమితులైన ధర్మకర్తలు బాధ్యతలు స్వీకరించారు.ప్రమాణ స్వీకారం చేసేందుకు వచ్చిన పాలక వర్గ సభ్యులకు ఆలయ అధికారులు ఆలయ మర్యాదలతో స్వాగతం పలికారు.తొలుత సీనీయర్ నేతలు యనమల రాజేష్,చింతంనీడి అబ్బాయి,గాడి రాజబాబు అంకంరెడ్డి బుల్లిబాబు అరిగెల నర్సింహమూర్తి తదితరులతో కలిసి ప్రధాన ఆలయానికి చేరుకున్న ధర్మకర్తల మండలి సభ్యులు అమ్మవారికి విశేష పూజలు గావించారు. అనంతరం ఆలయ ఈవో పెన్మత్స విశ్వనాథ రాజు ధర్మకర్తల మండలి సభ్యులు పెంటకోట భాస్కర సత్యనారాయణ ,అరిగెల వరలక్ష్మి,కొండవీటి రధీనా, ఆవుగొడ్డి వెంకటరమణ,గాబు మాలతి దేవి, అల్లూరి వెంకట పతి, దండెం రామకృష్ణ, కొమ్ము దేవి,ఎడ్ల కృష్ణవేణీ,బూసాల నూకరత్నం,వారధి లోవ,ఎడ్ల సూరిబాబు, బంగారు శివ లక్ష్మీల చేత ప్రమాణస్వీకారం చేయించారు.ఈసందర్బంగా పాలక వర్గ సభ్యులు, మాజీ మంత్రి యనమల రామకృష్ణుడు, ప్రభుత్వ విఫ్ యనమల దివ్య లకు కృతజ్ఞతలు తెలియచేస్తూ వారి ఆదేశాలకు అనుగుణంగా భక్తులకు సకల సదుపాయాలు కల్పించి దేవస్థానం అభివృద్ధికి కృషి చేస్తామన్నారు.

## జ్ఞానేశ్వరి కేసు: ముగిసిన పెంపుడు కుక్క పోస్టుమార్టం

నమూనాలను విశాఖ వరుణ్ సిక్ ల్యాబ్‌కు తరలించిన పశువైద్య అధికారులు










**తుని, ఎస్ అగ్రహారం (అఖండభూమి న్యూస్ జూన్ 14):** కాకినాడ జిల్లా తుని మండలం సీహెచ్ అగ్రహారం గ్రామంలో అదృశ్యమైన చిన్నారి జ్ఞానేశ్వరి కేసులో కీలక క్లూగా భావిస్తున్న పెంపుడు కుక్కకు ఆదివారం పోస్టుమార్టం నిర్వహించారు. వెటర్నరీ శాఖ అధికారుల పర్యవేక్షణలో జరిగిన ఈ ప్రక్రియను అధికారులు పూర్తి చేశారు. శనివారం మధ్యాహ్నం వరకు సాధారణంగా కనిపించిన కుక్క అకస్మాత్తుగా మృతి చెందడంతో గ్రామంలో చర్చనీయాంశంగా మారింది. జ్ఞానేశ్వరి ఆచూకీ కోసం సాగుతున్న గాలింపు చర్యల్లో ఈ కుక్కకు ప్రాధాన్యం ఉండటంతో, దాని మరణం పలు అనుమానాలకు తావిచ్చింది. కుక్క మృతికి గల అసలు కారణాలను గుర్తించేందుకు పోస్టుమార్టం అనంతరం సేకరించిన అంతర్గత అవయవాలు, ఇతర నమూనాలను విశాఖపట్నంలోని వరుణ్ సిక్ (ఖీశీతీవఅంఱఛ) ల్యాబ్‌కు పరీక్షల నిమిత్తం తరలించినట్లు పశువైద్య అధికారులు తెలిపారు. ల్యాబ్ నివేదిక వచ్చిన తర్వాతే కుక్క సహజ మరణమా, విషప్రయోగమా, లేక ఇతర కారణాల వల్ల మృతి చెందిందా అన్న విషయంపై స్పష్టత వచ్చే అవకాశం ఉందని పేర్కొన్నారు. జ్ఞానేశ్వరి అదృశ్య ఘటనపై పోలీసులు, రెవెన్యూ, అటవీ శాఖలు సంయుక్తంగా గాలింపు చర్యలు కొనసాగిస్తుండగా, కుక్క పోస్టుమార్టం నివేదిక కేసు దర్యాప్తులో కీలకంగా మారే అవకాశముందని అధికారులు భావిస్తున్నారు.హెడింగ్ సూచనలు: జ్ఞానేశ్వరి కేసులో కీలక మలుపు.. కుక్క పోస్టుమార్టం పూర్తి వరుణ్ సిక్ ల్యాబ్‌కు కుక్క నమూనాలు.. నివేదికపై ఉత్కంఠ కీలక క్లూగా భావించిన కుక్క మృతి.. ఫోరెన్సిక్ పరీక్షలకు నమూనాలు

## వివాహ వేడుకలో పాల్గొన్న ఎర్రగొండపాలెం నియోజకవర్గ టిడిపి ఇన్చార్జ్ ఎరిక్షన్ బాబు



**పెద్ద దోర్నాల జూన్ 14 (అఖండ భూమి న్యూస్):** కనిగిరి పట్టణం లో నందుస్ ఫంక్షన్ హాల్ నందు వెలిగండ్ల మండలం మొగుళ్ళూరు గ్రామ టిడిపి సీనియర్ నాయకులు నన్నేసా మనవడి వివాహ వేడుకల్లో పాల్గొని నవ వధూవరులను ఆశీర్వదించిన యర్రగొండపాలెం నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ ఇన్ చార్జ్ శ్రీ గూడూరి ఎరిక్షన్ బాబు

# నిన్ను పెంచిన చిట్టి చేతులు



**తుని ఎస్ అగ్రహారం జూన్ 14 (అఖండ భూమి న్యూస్):** ఓ ఇద్దరి స్నేహితుల కథ ఇది... కథలో రెండే పాత్రలు.. ఒకటి జ్ఞానేశ్వరి..రెండో పాత్ర ఓ చిన్న కుక్కపిల్ల.. దేవుడు ఎవరిని ఎవరితో ముడి పెడతాడో.. ఎవరిని ఎవరితో బతకాలని రాస్తాడో ఎవరికీ తెలియదు.. అలా దేవుడు ముడి పెట్టిన బంధం పాపది, కుక్కది... రెండున్నరేళ్ల జ్ఞానేశ్వరి మొదటిసారిగా ఓ బుజ్జి కుక్క పిల్లని చూసినప్పుడు తనకి ఓ నేస్తం దొరికిందని సంబరపడింది.. తన చిట్టి చేతులతో ఆ మూగ ప్రాణాన్ని ఎత్తుకుని హత్తుకున్నప్పుడు ప్రేమతో ఉప్పొంగిపోయింది.. నాకైతే అమ్మానాన్న ఉన్నారు... నీకు ఎవరూ లేరు కదా.. అందువల్ల నేనే నిన్ను చూసుకుంటా అంటూ పసిప్రాయపు ఓ ముద్దుల గుమ్మ ఆ కుక్కపిల్లకి అమ్మయ్యింది.. ఆ చిన్నారి తల్లి చేతిలో ఈ కుక్క అందాల బొమ్మయ్యింది.. పొద్దున్న లేవగానే పరుగు పరుగున వచ్చి కుక్కను ఎత్తుకునేది.. చిట్టి చేతులతో పాలు పట్టేది.. అమ్మ ఏమి పెట్టినా దానికి కూడా పెట్టేది..అమ్మ పెట్టే అన్నంలోనే కాదు నాన్న తెచ్చే పొట్లంలోనూ కుక్క పిల్లకు కొంచెం వాటా ఇవ్వాల్సిందే....40 ఎకరాల తోటలో ఓ రెండున్నరేళ్ల చిన్న పిల్లకి ఓ ఐదు నెలల కుక్క పిల్లే స్నేహితురాలైంది..తోక పట్టుకుంటే తోటంతా తిప్పే తోబుట్టువులా మారింది..కొన్నాళ్ళకు ఈ మూగ మనసుల స్నేహాన్ని చూసి కాలానికి కన్నుకుట్టింది..వేరు చేసి వేడుక చూస్తోంది..పరుగు పరుగు వెళ్లిన పాప వెనకాల అంతే పరుగున వెళ్ళిపోయిన ఆ కుక్క పిల్ల... తన నేస్తం కోసం వెతికి.. వెతికి విసిగిపోయింది. కొండల్లో, గుట్టల్లో తనకు అన్నం తినిపించిన చిట్టి చేతుల కోసం తిరిగి తిరిగి అలిసిపోయింది..మనో వేదనతో ఇంటికి తిరిగి వచ్చింది.. ఇంటి దగ్గర కూడా చిన్నారి "తల్లి" జాడ కనిపించేలేదు..ఇక అంతే.. కోపం ఏ రూపంలో చూపించాలో తెలియలేదు.. తన వేదన జనాలకు అర్థం కాలేదు.. కొంతమంది పిచ్చన్నారు, కొంతమంది జబ్బన్నారు కానీ ఆ కుక్కపిల్లకు మాత్రమే తెలుసు అది "ప్రేమని.." ఒకరు ఎక్కడ ఉన్నారో తెలియదు.. ఇంకొకరు ఈ లోకం విడిచి వెళ్లిపోయారు. చిట్టితల్లి జ్ఞానేశ్వరికి తన ప్రియమైన నేస్తం ప్రాణం విడిచిందని తెలియదు.. బహుశా అది తెలిసినా పరుగు పరుగున వచ్చి తన చిన్న నేస్తాన్ని చివరిసారిగా చూసుకునేదేమో .. చిట్టి చేతులతో మనసారా హత్తుకునేదేమో .. ఇద్దరు స్నేహితుల కథ విషాదాంతం అయ్యింది. ప్రాణానికి ప్రాణంగా బతికిన ఆ ఇద్దరి స్నేహితులు విడిపోయారు.. ఒకరు వనం విడిచి.. మరొకరు ప్రాణం విడిచి

## గ్రామాభివృద్ధికి అంకితమైన నాయకుడు ఇక లేరు

బొందిమడుగుల మాజీ సర్పంచ్ చౌడప్ప మృతి



**తుగ్గలి, జూన్ 14 (అఖండ భూమి న్యూస్):** బొందిమడుగుల గ్రామ ప్రజల అభిమానాన్ని చూరగొన్న మాజీ సర్పంచ్ చౌడప్ప ఆదివారం అనారోగ్యంతో కన్నుమూశారు. ఆయన మృతి గ్రామంలో విషాద ఛాయలు అలుముకునేలా చేసింది. ప్రజా సమస్యల పరిష్కారమే ధ్యేయంగా పనిచేసిన ఆయన మరణవార్త తెలిసి గ్రామస్తులు దిగ్భ్రాంతికి గురయ్యారు. సాధారణ కుటుంబ నేపథ్యం నుంచి ఎదిగిన చౌడప్ప ప్రజల మన్ననలు పొందిన నాయకుడిగా గుర్తింపు తెచ్చుకున్నారు. తన రాజకీయ ప్రస్థానాన్ని సీపీఐ పార్టీలో ప్రారంభించిన ఆయన, అనంతరం తెలుగుదేశం పార్టీలో చేరి గ్రామ రాజకీయాల్లో కీలక పాత్ర పోషించారు. స్థానిక సంస్థల ఎన్నికల్లో టీడీపీ మద్దతుతో సర్పంచ్‌గా ఎన్నికై గ్రామాభివృద్ధికి విశేష కృషి చేశారు. తన పదవీకాలంలో రహదారులు, తాగునీరు, పారిశుద్ధ్యం వంటి మౌలిక సదుపాయాల అభివృద్ధిపై ప్రత్యేక దృష్టి సారించారు. ప్రజల సమస్యలను ఎప్పటికప్పుడు తెలుసుకుని వాటి పరిష్కారం కోసం అధికారుల దృష్టికి తీసుకెళ్లడంలో ముందుండేవారు. పదవి లేకపోయినా గ్రామ ప్రజలకు అందుబాటులో ఉంటూ సేవలు అందించడం ఆయన ప్రత్యేకతగా నిలిచింది. అందరితో స్నేహపూర్వకంగా మెలిగే వ్యక్తిత్వం కలిగిన చౌడప్ప గ్రామ ప్రజల హృదయాల్లో చెరగని ముద్ర వేశారు. ఆయన మృతి పట్ల వివిధ రాజకీయ పార్టీల నాయకులు, ప్రజాప్రతినిధులు, గ్రామ పెద్దలు ప్రగాఢ సంతాపం వ్యక్తం చేశారు. చౌడప్ప అంత్యక్రియలు సోమవారం ఉదయం 9 గంటలకు బొందిమడుగుల గ్రామంలో నిర్వహించనున్నట్లు కుటుంబ సభ్యులు తెలిపారు.

## వాల్మీకి విద్యార్థుల ప్రతిభా పురస్కారా లు. వాల్మీకి ఉద్యోగ సంఘం అధ్యక్షు లు సాయిబాబా.




**పత్తికొండ జూన్ 14 అఖండ భూమి న్యూస్ :**వాల్మీకి విద్యార్థుల ప్రతిభా పు రస్కారాలు గుర్తించాలని పత్తికొండ తా లూకా వాల్మీకి ఉద్యోగస్తుల అడక్ బాడీ కమిటీ ప్రెసిడెంట్ సాయిబాబా అన్నారు ఆదివారం ఏర్పాటుచేసిన సమావేశంలో ముఖ్యంగా వాల్మీకి విద్యార్థుల ప్రతిభా పురస్కారాలు గురించి చర్చించడం జరి గింది ఈ కార్యక్రమాన్ని జిల్లా వ్యాప్తంగా పత్తికొండలో నిర్వహించాలని వారు నిర్ణ యించినారు.ఏర్పాట్లు చేయడానికి ఒక కమిటీ ఏర్పాటు చేసుకున్నట్లు వారు తె లియజేశారు.కమిటీ చైర్మన్గా సాయిబా బా,కార్యదర్శిగా హాస్టల్ రమేష్,వైస్ చై ర్మన్,వెంకట్ రాముడు,రవికుమార్,రామాంజనేయులు జాయింట్ సెక్రటరీగా సుధాకర్,సురేంద్ర,రామానాయుడు, ట్రె జరర్ మెడికల్ రమేష్ ,కమీటి నంబర్స్ పులిశేఖర్,శేషయ్య,కాశీ విశ్వనాధ్ లను ఎన్నుకున్నట్లు వారు తెలియజేశారు,వా ల్మీకి విద్యార్థుల ప్రతిభ పురస్కారాలు జయప్రదం చేయాల్సిన బాధ్యత కత్తి సభ్యులదే బాధ్యతని వాల్మీకి ఉద్యోగ సంఘ కమిటీ చైర్మన్ సాయిబాబా తెలి యజేశారు.

## ఏలేశ్వరంలో వెట్ ఉ డ్రై వేస్ట్ ప్లాంట్,AIIB వాటర్ సప్లై ప్రాజెక్టు పనుల పరిశీలన



**ఏలేశ్వరం, జూన్ 14 (అఖండ భూమి న్యూస్):** ఏలేశ్వరం పట్టణంలో ప్రభుత్వం మంజూరు చేసి చేపట్టిన వెట్ వేస్ట్ అండ్ డ్రై వేస్ట్ ప్రాసెసింగ్ ప్లాంట్‌తో పాటు ూ××దీ వాటర్ సప్లై ప్రాజెక్టు స్థల పరిశీలన పనుల పురోగతిని ఆదివారం పబ్లిక్ హెల్త్ ఇంజనీరింగ్ శాఖ చీఫ్ ఇంజనీర్ ఎం. ప్రభాకర్ రావు పరిశీలించారు.ఈ సందర్భంగా చీఫ్ ఇంజనీర్ ఎ. సుధాకర్,సూపరింటెండింగ్ ఇంజనీర్ ఎ. రత్నాకర్ రెడ్డి, ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ ఆర్.శేషగిరి రావు, డిప్యూటీ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ టి. బ్రహ్మతేజ, ఏఈ డి. శివగంగ, ఏఈ ఎస్. దుర్గాప్రసాద్ తదితర ఇంజనీరింగ్ అధికారులు పాల్గొన్నారు.అలాగే కాంట్రాక్టింగ్ ఏజెన్సీలైన ఐవే అసోసియేట్స్ ప్రైవేట్ లిమిటెడ్, సివిట్ ప్రాజెక్ట్స్ ప్రైవేట్ లిమిటెడ్ బృందాలు కూడా పరిశీలన కార్యక్రమంలో పాల్గొన్నాయి.పట్టణ ప్రజా ప్రతినిధులు బొదిరెడ్డి గోపి,మూది నారాయణ స్వామి కూడా స్థల పరిశీలనలో ఉన్నారు.అధికారుల బృందం చైతన్య నగర్ సమీపంలోని వెట్ ఉ డ్రై వేస్ట్ ప్రాసెసింగ్ ప్లాంట్ ప్రాంతాన్ని, సాయిబాబా మెట్ట వద్ద నిర్మాణంలో ఉన్న 800 కేఎల్, 850 కేఎల్ సామర్థ్యం గల నీటి నిల్వ ట్యాంకులను పరిశీలించింది. అలాగే ఏలేరు ప్రాజెక్టు సమీపంలోని వాటర్ ట్రీట్మెంట్ ప్లాంట్ పనుల పురోగతిని కూడా సమీక్షించారు.నిర్దేశిత గడువులోగా అన్ని పనులు పూర్తి చేయాలని చీఫ్ ఇంజనీర్ సంబంధిత అధికారులకు మరియు కాంట్రాక్టింగ్ సంస్థ ప్రతినిధులకు స్పష్టమైన సూచనలు ఇచ్చారు.

## మాచవరం మండలంలో పోలింగ్ బూత్ లను పరిశీలన

SIR కార్యక్రమాన్ని సమర్థవంతంగా నిర్వహించాలి

తహసిల్దార్ నాగమల్లేశ్వరరావు



**మాచవరం జూన్ 14 (అఖండ భూమి న్యూస్):** మాచవరం మండలంలోని పోలింగ్ బూత్ లను మాచవరం మండలం తహసిల్దార్ నాగమల్లేశ్వరరావు ఆదివారం పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయా గ్రామాల్లోని బియ్యలు వాళ్లతో సమావేశమై ఎలెక్టర్స్ మ్యాపింగ్ పురోగతిని సమీక్షించారు. మ్యాపింగ్ శాతాన్ని వేగంగా పెంచి నిర్దేశించిన గడువులోగా 100 శాతం పూర్తి చేయాలని సంబంధిత బిఎల్ఓ లను ఆదేశించారు ఇంటింటి ఓటర్ పరిశీలన ూ×= కార్యక్రమాన్ని సమర్థవంతంగా నిర్వహించాలని సూచించారు. గ్రామాల్లో ప్రతి ఇంటికి తిరుగుతూ ఓటరుకు సంబంధించిన అన్ని వివరాలను సకాలంలో నమోదు చేసి ఎటువంటి పెండింగ్ లేకుండా పనులు పూర్తి చేయాలని తహసిల్దార్ నాగమల్లేశ్వరరావు సూచించారు. సోమవారం నుండి అన్ని గ్రామాల ఓటర్ లిస్టులతో బిఎల్వోలు ఎనిమినేటర్లు గ్రామాల్లో ఇంటింటికి తిరుగుతూ 2002 ఓటర్ లిస్ట్ ల ద్వారా సమగ్ర విచారణ చేపట్టాలన్నారు ఈ కార్యక్రమాలు డిప్యూటీ తాసిల్దారు నాగమలేశ్వరరావు పంచాయతీ దెవలప్మెంట్ ఆఫీసర్ కోటేశ్వరరావు ఆర్ఐ ముక్కంటి ఆయా గ్రామాల బిఎల్వోలు యానిమినేటర్లు రెవిన్యూ సిబ్బంది పాల్గొన్నారు

## బలిజలు అన్ని రంగాలలో అభివృద్ధి సాధించాలి.:ఇటికింటి మహేష్

బలిజ విద్యార్థులకు 'కాపునాడు' ఘన సత్కారం...





**పుట్టపర్తి, ( ఎబి నెట్వర్క్ ) జూన్ 14 (అఖండ భూమి న్యూస్):** జూన్ ప్రభుత్వ పాఠశాలల్లో చదువుకుంటూ పదో తరగతి పరీక్షల్లో అత్యుత్తమ ప్రతిభ కనబరిచిన బలిజ సామాజిక వర్గ విద్యార్థులకు పుట్టపర్తి పట్టణంలో ఘనంగా ప్రతిభా పురస్కారాలు అందజేశారు. పదవ తరగతిలో 450 కి పైగా మార్కులు సాధించిన విద్యార్థిని విద్యార్థులను గుర్తించి, వారిని ప్రోత్సహించేందుకు ఈ ప్రత్యేక కార్యక్రమాన్ని నిర్వహించారు. కాపునాడు శ్రీ సత్యసాయి జిల్లా అధ్యక్షులు ఇటికింటి మహేష్ నేతృత్వంలో ఈ సన్మాన వేడుక అత్యంత వైభవోపేతంగా జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా మీనాక్షమ్మ సమ్మిళిత వికాస కేంద్రం చైర్మన్ రవికాంత్ రమణ, కాపునాడు రాయలసీమ అధ్యక్షులు శ్రీ పూల పాండురంగయ్య,జనసేన పార్టీ నాయకులు తోట్ల గంగాధర్, మరియు పుట్టపర్తి మార్కెట్ యార్డ్ చైర్మన్ పూల శివప్రసాద్ హాజరయ్యారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. ప్రభుత్వ పాఠశాలల్లో సరైన వసతులు లేకపోయినా, ప్రైవేటు స్కూళ్లకు ధీటుగా బలిజ విద్యార్థులు అత్యధిక మార్కులు సాధించడం గర్వకారణమన్నారు. ప్రతిభ చాటిన విద్యార్థులకు కాపునాడు సంస్థ తరఫున ప్రశంసా పత్రాలు, జ్ఞాపికలతో పాటు ఉన్నత చదువులకు ఉపయోగపడేలా నగదు ఆర్థిక ప్రోత్సాహకాన్ని అందజేశారు. స్వసమాజానికి చెందిన పేద, మధ్యతరగతి విద్యార్థులకు ఇలాంటి ఆర్థిక భరోసా ఇవ్వడం వల్ల వారి భవిష్యత్తుకు ఎంతో ఊతం లభిస్తుందని, సమాజ సేవలో కాపునాడు ఎల్లప్పుడూ ముందుంటుందని నిర్వాహకులు స్పష్టం చేశారు.ఈ కార్యక్రమంలో కాపునాడు పెనుగొండ హిందూపురం నియోజకవర్గ అధ్యక్షులు చందూరి నరేంద్ర రాయల్, ూ= మహేష్ కుమార్, బలిజ విశ్వనాథ్ కదిరి గవ్వల శ్రీనివాసులు, రమేష్ బాబు, కొనకం పుల్లయ్య, కైవారం రవి ధర్మవరం బలిజ సంఘం అధ్యక్షులు శ్రీరాములు పాలగిరి నాగభూషణ, శంకర చిన్న రాయల్ ప్రవీణ్ హరీష్ గాజుల కార్తీక్ పుట్టపర్తి గాజుల సురేష్ తదితరులు పాల్గొన్నారు.

# రెండేళ్ల కాలయాపన చాలు

పేదల సామాజిక పింఛన్లు వెంటనే ఇవ్వండి

పాటంశెట్టి సూర్యచంద్ర

ఇండిపెండెంట్ ఎమ్మెల్యే అభ్యర్థి



**జగ్గంపేట అఖండ భూమి న్యూస్ జూన్ 14:** జగ్గంపేట నియోజకవర్గంలో పేదల కష్టాలను వివరిస్తూ పాలకులను, అధికారులను నిలదీసిన పాటంశెట్టి సూర్యచంద్ర.పింఛన్లు రాక అవస్థలు పడుతున్న బాధితులు బూరుగుపూడి గ్రామంలో సూర్యచంద్రను కలిసి తమ కష్టాలను చెప్పి తమ సమస్య పరిష్కరించాలని కోరడంతో బాధితులకు ధైర్యం చెప్పి అండగా ఉంటామన్నారు. ఎన్నికల్లో ఇచ్చిన వాగ్దానాలు నెరవేర్చే వరకు పేదలకు పింఛన్లు, ప్రభుత్వ పథకాలు పూర్తి స్థాయిలో వచ్చే విధంగా పేదల పక్షాన పోరాడుతామని సూర్యచంద్ర స్పష్టం చేశారు.ఎన్నికల ముందు రంగురంగుల అబద్ధాలు చెప్పి, అధికారంలోకి వచ్చి రెండు సంవత్సరాలు దాటుతున్నా పేదలకు సామాజిక పింఛన్లు అందించడంలో కూటమి ప్రభుత్వం పూర్తిగా విఫలమైందని పాటంశెట్టి సూర్యచంద్ర ఆరోపించారు. జగ్గంపేట నియోజకవర్గంలో పింఛన్లు అందక నానా అవస్థలు పడుతున్న వృద్ధులు, వితంతువులు, వికలాంగుల బాధలు, కష్టాలు ప్రభుత్వానికి వివరించారు.స్థానిక ఎమ్మెల్యే, కూటమి ప్రభుత్వం ప్రజలను నిలువునా వంచించారన్నారు.ఎన్నికల ప్రచారంలో ప్రతీ పేదవాడికి పింఛన్ ఇస్తామని నమ్మబలికి ఓట్లు వేయించుకున్నారని గెలిచాక రెండేళ్లు గడుస్తున్నా అర్హులకు పింఛన్లు ఇవ్వకుండా కాలయాపన చేస్తున్నారని లబ్ధిదారుల పొట్టగొడుతూ, నిస్సిగ్గుగా విజయోత్సవాలు జరుపుకోవడం ప్రజాస్వామ్యానికే విరుద్ధమన్నారు. ఇప్పటికైనా ప్రజా సమస్యల పరిష్కారంపై దృష్టి సారించి ఎన్నికల్లో ఇచ్చిన వాగ్దానాలన్నీ నెరవేర్చాలని పాటంశెట్టి సూర్యచంద్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు

## వేసవిలో చేతులపై టాన్ పేరుకుండా.. రంగుని మెరుగుపరిచేందుకు ఈ సింపుల్ టిప్స్ ట్రై చేయండి..



వేసవిలో ముఖాన్ని జాగ్రత్తగా చూసుకోవడం ఎంత ముఖ్యమో, చేతులను జాగ్రత్తగా చూసుకోవడం కూడా అంతే ముఖ్యం. అటువంటి పరిస్థితిలో చేతులపై టాన్ ను తొలగించడానికి ఇంట్లో ఉన్న కొన్ని వస్తువులను ఉపయోగించవచ్చు. ఇది చేతుల రంగును పెంచడమే కాదు వాటికి సహజమైన మెరుపును కూడా ఇస్తుంది. కనుక ఇంట్లోనే ఏ వస్తువులతో టాన్ రిమూవల్ మాస్క్ తయారు చేసుకోవచ్చో ఈ రోజు తెలుసుకుందాం.. వేసవి కాలం చాలా సమస్యలను తెస్తుంది. ముఖ్యంగా చర్మ సంరక్షణ విషయానికి వస్తే తీవ్రమైన సూర్యకాంతి, వేడి గాలుల కారణంగా చర్మం టాన్ అవ్వడం సర్వసాధారణం. దీంతో ముఖ సంరక్షణపై ఎక్కువ శ్రద్ధ చూపించే మనం.. చేతుల విషయంలో కేరింగ్ ను విస్మరిస్తాము. అయితే చేతులకు కూడా జాగ్రత్త అవసరం. ప్రత్యక్షంగా సూర్య కిరణాలు తాకడం వలన చేతుల రంగును మారుస్తాయి. అవి పొడిగా, ముదురు రంగులో కనిపిస్తాయి. టానింగ్ తొలగించడానికి మార్కెట్లో అనేక ఉత్పత్తులు అందుబాటులో ఉన్నాయి. అయితే కొన్నిసార్లు అవి ఖరీదైనవి, కొన్నిసార్లు రసాయనాల కారణంగా ప్రజలు వాటిని ఉపయోగించడానికి ఇష్టపడరు. అటువంటి పరిస్థితిలో సురక్షితమైన, సులభమైన పరిష్కారం వంటింటి చిట్కాలు. ఇంట్లో దొరికే పదార్థాలతో తయారుచేసిన మాస్కులు టానింగ్‌ను తగ్గించడమే కాదు చర్మానికి పోషణనిచ్చి, స్కిన్ కు సహజ మెరుపును తిరిగి ఇస్తాయి. కనుక వేసవిలో టానింగ్ వల్ల ప్రభావితమైన చేతుల రంగును మెరుగుపరచడంలో సహాయపడే కొన్ని సులభమైన, ప్రభావవంతమైన ఇంట్లో తయారుచేసే మాస్కుల గురించి ఈ రోజు తెలుసుకుందాం.. శనగపిండి, పసుపు, పెరుగు మాస్క్ వేసవిలో చేతులపై వచ్చే టానింగ్‌ను తొలగించడానికి శనగపిండి మాస్క్ ఒక అద్భుతమైన నివారణ. దీని కోసం 2 చెంచాల శనగపిండి, 1 చిటికెడు పసుపు , 1 చెంచా పెరుగు కలిపి పేస్ట్ తయారు చేసుకోవాలి. దీని తర్వాత దానికి కొన్ని చుక్కల నిమ్మరసం కలపండి. ఈ మిశ్రమాన్ని చేతులకు రాసుకుని 20 నిమిషాల తర్వాత చేతులు కడుక్కోవాలి. ఈ మాస్క్ ట్యానింగ్‌ను తొలగించడమే కాదు చర్మాన్ని తేమగా కూడా ఉంచుతుంది.

## కంటి నిండా నిద్ర పట్టట్లేదా..? ఇలా ఎందుకు జరుగుతుందో తెలుసా..?



నిద్రలేమి సమస్య ఈ రోజుల్లో చాలా మందిని వేధిస్తోంది. సరిపడా నిద్ర లేకపోతే ఆరోగ్యంపై చాలా చెడు ప్రభావాలు పడతాయి. ఈ నిద్రలేమికి ప్రధాన కారణాలు ఏంటో ఇప్పుడు తెలుసుకుందాం. ప్రతిరోజూ ఒకే సమయానికి పడుకుని, ఒకే సమయానికి లేవడం శరీరానికి చాలా మంచిది. కానీ ఈ సమయాలను తరచూ మార్చడం వల్ల శరీరం గందరగోళానికి గురై నిద్ర పట్టకపోవచ్చు. అందుకే ఒకే సమయానికి నిద్రపోవడం అలవాటు చేసుకోవాలి. చాలా మంది పడుకునే ముందు ఫోన్ ను ఎక్కువగా చూస్తుంటారు. ఇది మెదడును నిద్ర మోడ్ లోకి వెళ్లనివ్వదు. మొబైల్ స్క్రీన్ నుండి వచ్చే నీలి రంగు కాంతి నిద్రకు సహాయపడే హార్మోన్ల ఉత్పత్తిని తగ్గిస్తుంది. కాబట్టి పడుకునే ముందు కనీసం ఒక గంట పాటు మొబైల్ కు దూరంగా ఉండటం మంచిది. రాత్రిపూట కాఫీ, టీ వంటి కెఫిన్ ఉన్న డ్రింక్ లు తాగడం వల్ల నిద్రకు ఆటంకం కలుగుతుంది. కెఫిన్ మెదడును చురుకుగా ఉంచి నిద్రను దూరం చేస్తుంది. అందుకే సాయంత్రం తర్వాత ఈ డ్రింక్ లను తగ్గించుకోవడం మంచిది. రాత్రి సమయంలో ఎక్కువగా తింటే అజీర్తి సమస్యలు వస్తాయి. ఇది నిద్రకు భంగం కలిగిస్తుంది. నిద్రపోవడానికి కనీసం రెండు గంటల ముందు తేలికపాటి భోజనం చేయడం ఉత్తమం. రోజూ కొంత సమయం వ్యాయామానికి కేటాయించడం వల్ల శరీరం ఆరోగ్యంగా ఉంటుంది. వ్యాయామం ఒత్తిడిని తగ్గించి మంచి నిద్ర పట్టడానికి సహాయపడుతుంది. వాకింగ్, యోగా, స్విమ్మింగ్ వంటివి మనసుకు, శరీరానికి విశ్రాంతినిస్తాయి. పగటిపూట ఎక్కువ గంటలు నిద్రపోతే రాత్రిపూట నిద్ర పట్టదు. మధ్యాహ్నం కాసేపు విశ్రాంతి తీసుకోవాలనుకుంటే, 15 నుండి 20 నిమిషాలకు మించి నిద్రపోవద్దు. సాయంత్రం 3 గంటల తర్వాత పడుకోవడం మంచిది కాదు. ప్రస్తుత బిజీ లైఫ్‌లో పని ఒత్తిడి, వ్యక్తిగత ఒత్తిడి నిద్రను దెబ్బతీస్తున్నాయి. ఒత్తిడిని తగ్గించుకోవడానికి మెదడుకు విశ్రాంతినిచ్చే పనులు చేయాలి. ధ్యానం, యోగా, పాటలు వినడం, పుస్తకాలు చదవడం వంటివి మనసుకు ప్రశాంతతను ఇస్తాయి. నిద్రపోయే గది చాలా చల్లగా గానీ, చాలా వేడిగా గానీ ఉండకూడదు. గాలి బాగా వచ్చేలా చూసుకోవాలి. అలాగే పడుకునే మంచం కూడా సౌకర్యవంతంగా ఉండాలి. ఇవి నిద్రకు ఆటంకం లేకుండా చేస్తాయి. మద్యం సేవించడం, పొగ త్రాగడం, జంక్ ఫుడ్ తినడం వంటి అలవాట్లు నిద్రను దెబ్బతీస్తాయి. వీటిని తగ్గించి తాజా పండ్లు, కూరగాయలు, తేలికపాటి రాత్రి భోజనం వంటి ఆరోగ్యకరమైన ఆహారపు అలవాట్లను పాటించడం వల్ల నిద్ర మెరుగుపడుతుంది. నిద్రలేమిని చిన్న సమస్యగా తీసిపారేయకూడదు. ఇది ఇతర ఆరోగ్య సమస్యలకు దారితీయవచ్చు. ఈ చిన్న చిన్న కారణాలను గుర్తించి వాటిని సరిచేసుకుంటే మళ్లీ చక్కటి నిద్రను పొందవచ్చు.

## కామ్రేడ్ మాదలవలసరావు ఆశయ సాధనకు కృషి చేద్దాం

మండల సిపిఐ కార్యదర్శి "ఉల్లి సూరిబాబు"

**కొయ్యూరు అల్లూరి జిల్లా జూన్ 14 (అఖండ భూమి న్యూస్):** భారత కమ్యూనిస్టు పార్టీ సీనియర్ నాయకులు స్వర్గీయ మాదలవలసరావు ఆశయ సాధనకు కృషి చేసినప్పుడే ఘనమైన నివాళి అర్పించినట్టు అవుతుందని మండల సిపిఐ కార్యదర్శి ఉల్లి సూరిబాబు అన్నారు. ఆదివారం మండలంలో నడింపాలెం గ్రామంలో మాదలవలసరావు స్థూపం వద్ద 18వ వర్ధంతి సందర్భంగా చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. అనంతరం ఉల్లి సూరిబాబు మాట్లాడుతూ వలసరావు లేని లోటు ఈ ప్రాంతానికి భారత కమ్యూనిస్టు పార్టీకి తీరని లోటని ఆయన అభిప్రాయపడ్డారు. గిరిజన సమస్యలపై పలు ఉద్యమాల్లో పాల్గొని సమస్యలను పరిష్కరించేందుకు ముందుండే వారిని కొనియాడారు ఈ కార్యక్రమంలో ఏపీ రైతు సంఘం జిల్లా కార్యదర్శి ధన్యంరాజు కనకరాజు మాజీ సర్పంచ్ కూడా చిన్న తల్లి, కూడా రాజబాబు కమ్యూనిస్టు పార్టీ సీనియర్ నాయకులు కొడుకు సూరిబాబు అచ్చిరాజు తదితరులు పాల్గొన్నారు

## నర్సీపట్నంలో అట్టహాసంగా ప్రారంభమైన సురభి నాటక ప్రదర్శనలు



**నర్సీపట్నం జూన్ 14 (అఖండ భూమి న్యూస్):** శ్రీ వినాయక నాట్యమండలి, సురభి సంస్థల సంయుక్త ఆధ్వర్యంలో రెండు రోజుల పాటు నిర్వహించనున్న పౌరాణిక నాటక ప్రదర్శనలు అట్టహాసంగా ప్రారంభమయ్యాయి. ఆంధ్రప్రదేశ్ శాసనసభాపతి చింతకాయల అయ్యన్నపాత్రుడు గారు ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసి జ్యోతి ప్రజ్వలన చేసి ప్రదర్శనలను ఘనంగా ప్రారంభించారు. ఈ సందర్భంగా స్పీకర్ అయ్యన్నపాత్రుడు మాట్లాడుతూ.. ఆధునిక కాలంలో నేటి తరానికి నాటకాల విశిష్టత పెద్దగా తెలియడం లేదన్నారు. సురభి వారు ప్రత్యేకంగా ఏర్పాటు చేసిన 'మాయాబజార్' నాటకం అచ్చం సినిమా సెట్టింగ్స్ తరహాలో అద్భుతంగా ప్రదర్శించారని ఆయన ప్రశంసించారు. కళాకారులను ఆదరించడం మనందరి బాధ్యతని ఆయన గుర్తుచేశారు. సురభి కళాబృందం ప్రదర్శనలను ప్రజలు వీక్షించి సద్వినియోగం చేసుకోవాలని ఆయన పిలుపునిచ్చారు. సోమవారం 'శ్రీనివాస కళ్యాణం' నాటక ప్రదర్శన ఉంటుందని, ప్రజలందరూ కుటుంబ సమేతంగా పిల్లలతో సహా విచ్చేసి ఈ నాటకాన్ని వీక్షించాలని కోరారు. ఈ కార్యక్రమంలో స్పీకర్ సతీమణి చింతకాయల పద్మావతి, టీడీపీ పట్టణ అధ్యక్షుడు చింతకాయల రాజేష్, ఇతర కుటుంబ సభ్యులు తదితరులు పాల్గొని నాటక ప్రదర్శనను ఆసాంతం ఆసక్తిగా వీక్షించారు.

## కాలేయాన్ని ఆరోగ్యంగా ఉంచడానికి ఉత్తమ వ్యాయామాల గురించి మీకు తెలుసా..?



వేయించిన ఆహారాలు, ఒత్తిడి క్రమంగా కాలేయాన్ని బలహీనపరుస్తాయని చెబుతున్నారు నిపుణులు. మందుల సహాయం తీసుకునే ముందు కాలేయాన్ని లోపలి నుండి బలోపేతం చేసే కొన్ని వ్యాయామాల గురించి తెలుసుకుందాం. మీ కాలేయం సంవత్సరాల తరబడి ఫిట్‌గా, చురుగ్గా ఉండాలని మీరు కోరుకుంటే, ఉత్తమ.. శరీరంలోని ప్రతి భాగం చాలా ముఖ్యమైనది. కానీ ఈ యంత్రం ఇంజిన్ బలహీనంగా మారితే ఏం జరుగుతుంది? మన శరీరంలో కాలేయం ఎంతో ముఖ్యమైది. ఇది శరీరంలోని అతి ముఖ్యమైన, కష్టపడి పనిచేసే అవయవాలలో ఒకటి. కాలేయం ఆహారాన్ని జీర్ణం చేయడంలో సహాయపడటమే కాకుండా శరీరం నుండి విషపూరిత అంశాలను తొలగించడానికి కూడా పనిచేస్తుంది.

### కపాలభాతి ప్రాణాయామం

ఇది కాలేయానికి అత్యంత ప్రభావవంతమైన యోగా ఆసనం అని భావిస్తారు. ఈ ప్రాణాయామంలో వేగంగా గాలి వదులుతూ కడుపు లోపలికి, బయటకు కదిలిస్తూ ఉంటుంది. ఇది కాలేయాన్ని శుభ్రపరుస్తుంది. కొవ్వు పేరుకుపోకుండా నిరోధిస్తుంది. రోజూ 5-10 నిమిషాలు కపలాభతి చేయడం వల్ల కాలేయ పనితీరు మెరుగుపడుతుంది. కపలాభతి అనేది ఒక శక్తివంతమైన ప్రాణాయామం, దీనిలో శ్వాసను వదులుతున్నప్పుడు ఉదర కండరాలు వేగంగా సంకోచిస్తూ సడలిస్తుంటాయి. ఇది కేవలం శ్వాస ప్రక్రియ మాత్రమే కాదు, ఒక రకమైన డీటాక్స్ కూడా.

### కాలేయానికి ఎలా ఉపయోగపడుతుంది?

కొవ్వు పేరుకుపోకుండా నిరోధిస్తుంది: కపలాభతి కడుపులోని అంతర్గత అవయవాలను సక్రియం చేస్తుంది. ఇది కాలేయంపై పేరుకుపోయిన కొవ్వును తగ్గిస్తుంది. రక్త ప్రసరణను మెరుగుపరుస్తుంది: ఈ ప్రాణాయామం కాలేయం వైపు రక్త ప్రవాహాన్ని పెంచుతుంది. కణాలు ఎక్కువ ఆక్సిజన్‌ను అందించడానికి, మెరుగ్గా పనిచేయడానికి వీలు కల్పిస్తుంది. డీటాక్స్‌లో సహాయపడుతుంది: కపలాభతి శరీరం నుండి విషపూరిత అంశాలను తొలగిస్తుంది. కాలేయం పనిని సులభతరం చేస్తుంది. ఒత్తిడిని తగ్గిస్తుంది: మానసిక ఒత్తిడి కాలేయ ఆరోగ్యంపై చెడు ప్రభావాన్ని చూపుతుంది. కపలాభతి మనస్సును ప్రశాంతపరుస్తుంది. మరియు హార్మోన్లను సమతుల్యంగా ఉంచుతుంది. మీ కాలేయం ఆరోగ్యంగా ఉండాలని, జీవితాంతం వ్యాధులకు దూరంగా ఉండాలని మీరు కోరుకుంటే, ప్రతి ఉదయం కేవలం 10 నిమిషాలు కపలాభతి ప్రాణాయామం చేయడం అలవాటు చేసుకోండి. యోగ ఒక బహుమతి లాంటిది. ఇది ఎటువంటి ఖర్చు లేకుండా మిమ్మల్ని అంతర్గతంగా ఆరోగ్యంగా చేస్తుంది.

## రాత్రి పూట వెల్లుల్లి తింటే ఆరోగ్యానికి ఎన్ని లాభాలో తెలుసా..?



వెల్లుల్లి ఒక అద్భుతమైన ఔషధ గుణాలు కలిగిన పదార్థం. రాత్రి పడుకునే ముందు పచ్చి వెల్లుల్లిని తినడం వల్ల ఎన్నో ఆరోగ్య ప్రయోజనాలు లభిస్తాయి. ఇది ఒత్తిడిని తగ్గించడంతో పాటు నిద్రను మెరుగుపరుస్తుంది. గుండె ఆరోగ్యం, షుగర్, కొలెస్ట్రాల్, బరువు నియంత్రణలోనూ సహాయపడుతుంది. వెల్లుల్లిని రాత్రి పడుకునే ముందు తింటే మన శరీరానికి ఎన్నో లాభాలు కలుగుతాయి. వెల్లుల్లిలో ఉండే సహజ గుణాలు శరీరాన్ని శుభ్రం చేసి ఆరోగ్యాన్ని మెరుగుపరుస్తాయి. పచ్చి వెల్లుల్లి మన శరీరాన్ని, మనసును రిలాక్స్ చేస్తుంది. ఒత్తిడిని తగ్గించి నిద్ర సమస్యలను దూరం చేస్తుంది. మెదడు నాడీ వ్యవస్థపై మంచి ప్రభావం చూపి గాఢమైన నిద్ర పట్టేలా చేస్తుంది. నిద్రలేమితో బాధపడే వారికి ఇది చాలా ఉపయోగపడుతుంది. వెల్లుల్లి శరీరంలోని గ్లూకోజ్ స్థాయిలను బ్యాలెన్స్ చేస్తుంది. ఇన్సులిన్ పనితీరును మెరుగుపరుస్తుంది. షుగర్ ఉన్నవారికి ఇది సహజ ఔషధంలా పని చేస్తుంది. రోజూ తగిన మోతాదులో తీసుకుంటే రక్తంలో చక్కెర స్థాయిలు అదుపులో ఉంటాయి. పచ్చి వెల్లుల్లి తినడం వల్ల అధిక కొలెస్ట్రాల్ సమస్య తగ్గుతుంది. ఇది చెడు కొలెస్ట్రాల్ ను తగ్గించి శరీరానికి అవసరమైన మంచి కొలెస్ట్రాల్ ను పెంచుతుంది. దీనివల్ల గుండె జబ్బుల నుంచి రక్షణ లభిస్తుంది. వెల్లుల్లిలో యాంటీబాక్టీరియల్, యాంటీవైరల్, యాంటీఫంగల్ గుణాలు ఉంటాయి. ఇవి శరీరాన్ని రోగాల నుంచి కాపాడతాయి. తరచుగా జలుబు, దగ్గు, జ్వరం వచ్చే వారికి ఇది ఒక రక్షణ కవచంలా పని చేస్తుంది. పచ్చి వెల్లుల్లి శరీరంలోని కొవ్వును వేగంగా కరిగించడానికి సహాయపడుతుంది. ఇది మెటబాలిజంను పెంచి బరువు తగ్గాలనుకునే వారికి ఉపయోగపడుతుంది. ఆకలిని నియంత్రించడం వల్ల ఎక్కువగా తినే అలవాటు తగ్గుతుంది. ప్రతిరోజూ రాత్రి పడుకునే ముందు ఒకటి లేదా రెండు వెల్లుల్లి రెబ్బలు తినడం వల్ల మన ఆరోగ్యానికి ఎన్నో లాభాలు కలుగుతాయి. ఇది పూర్తిగా సహజమైన పద్ధతి. అయితే ఏవైనా అనూహ్య లక్షణాలు కనిపిస్తే వెంటనే నిపుణుల సలహా తీసుకోవాలి.

## జామకాయ అనుకునేరు.. కానేకాదు! ఇదోక ప్రకృతి వరం.. క్యాన్సర్, ఊబకాయంకి దివ్యౌషధం..



ఆరోగ్యానికి మేలు చేసే కూరగాయలలో చయోటే అదేనండీ సీమ వంకాయ ఒకటి. దీనిని ఆహారంలో చేర్చుకోవడం వల్ల అనేక ఆరోగ్య ప్రయోజనాలు ఉన్నాయంటున్నారు ఆరోగ్య నిపుణులు. బాటిల్ గోర్డ్ లేదా సోరకాయ జాతికి చెందిన ఈ కూరగాయ.. పోషకాలకు మూలం. ఇది ఊబకాయం, ప్రాణాంతక క్యాన్సర్‌లను నివారించడంలో బలేగా సహాయపడుతుంది.. ప్రతిరోజూ మనం వంట కోసం వివిధ రకాల కూరగాయలను ఉపయోగిస్తుంటాం.. అవి నాలుకకు రుచికరంగా ఉండటమే కాకుండా, ఆరోగ్యానికి కూడా చాలా మేలు చేస్తుంటాయి. అలాంటి కూరగాయలలో చయోటే అదేనండీ సీమ వంకాయ ఒకటి. దీనిని ఆహారంలో చేర్చుకోవడం వల్ల అనేక ఆరోగ్య ప్రయోజనాలు ఉన్నాయంటున్నారు ఆరోగ్య నిపుణులు. బాటిల్ గోర్డ్ లేదా సోరకాయ జాతికి చెందిన ఈ కూరగాయ.. పోషకాలకు మూలం. ఇది ఊబకాయం, ప్రాణాంతక క్యాన్సర్‌లను నివారించడంలో బలేగా సహాయపడుతుంది. మరి వీటిని తినడం వల్ల కలిగే ఆరోగ్య ప్రయోజనాలు ఏమిటో ఇక్కడ తెలుసుకుందాం..

### గుండె ఆరోగ్యానికి సప్లిమెంట్

సీమ వంకాయలలో ఫైటోకెమికల్స్ అధికంగా ఉంటాయి. ఇవి రక్త ప్రవాహాన్ని మెరుగుపరచడంలో, రక్తపోటును నియంత్రించడంలో సహాయపడతాయి. అలాగే ఇందులో ఉండే మైరిసెటిన్ కొలెస్ట్రాల్, వాపు, గుండె జబ్బులు, క్యాన్సర్ వంటి ప్రాణాంతక వ్యాధులను నివారించడంలో సహాయపడుతుంది.

### చర్మ క్యాన్సర్ నివారణకు దివ్యౌషధం

సీమ వంకాయ లోప, బయటి తొక్కలో క్యాన్సర్‌ను నివారించగల యాంటీఆక్సిడెంట్లు పుష్కలంగా ఉంటాయి. ఇది చర్మ క్యాన్సర్‌ను నివారించడంలో ప్రభావవంతంగా పనిచేస్తుంది.

### హిందీ సప్లిమెంటరీ పరీక్షకు ఒకేఒక్కడు.. ఇన్విజిలేటర్లేమో ముగ్గురు!

శరీరంలో చక్కెర స్థాయిలను నియంత్రించడం శరీరంలో చక్కెర స్థాయిలను నియంత్రించడానికి సీమ వంకాయ ఒక గొప్ప ఆహారం. ఇందులో ఫైబర్ అధికంగా ఉంటుంది. ఇది టైప్ 2 డయాబెటిస్ రోగులు తినడానికి ఉత్తమమైన కూడా.

### లివర్ ఆరోగ్యాన్ని కాపాడుతుంది

సీమ వంకాయకు కాలేయంలో అనవసరమైన కొవ్వు పేరుకుపోకుండా నిరోధించే సామర్థ్యం ఉంది. గర్భిణీ స్త్రీల ఆరోగ్యాన్ని మెరుగుపరచడానికి ఇది మంచి ఆహారం. ఎందుకంటే దీనిలోని %దీ%9 ప్రోటీన్ పిండం అభివృద్ధికి, ముఖ్యంగా మెదడు, వెన్నుపాము అభివృద్ధికి సహాయపడుతుంది. ఇది అకాల జనన అవకాశాలను తగ్గిస్తుంది. అధ్యయనాల ప్రకారం సీమ వంకాయలో లుకేమియా, గర్భాశయ క్యాన్సర్ వంటి కొన్ని క్యాన్సర్ కణాల పెరుగుదలను నెమ్మదింపజేసే ముఖ్యమైన పోషకాలు ఉన్నాయి. వంకాయలోని యాంటీఆక్సిడెంట్లు మరియు పోషకాలు కణాల నష్టాన్ని నివారించడంలో సహాయపడతాయి. ఇది శరీరం యొక్క వృద్ధాప్య ప్రక్రియను నెమ్మదిస్తుందని అనేక అధ్యయనాలు చూపించాయి. అలాగే, ఈ వంకాయ వాపుకు దివ్యౌషధం. విటమిన్ సి సమృద్ధిగా ఉండే ఈ కూరగాయ వర్షాకాలం, శీతాకాలంలో సాధారణంగా కనిపించే వివిధ బాక్టీరియల్, వైరల్ ఇన్ఫెక్షన్లతో పోరాడటానికి భలేగా సహాయపడుతుంది.

## ఇలాంటి గుణాలున్నావారు నిత్య అసంతృప్తి వాదులు.. వీరు సుఖంగా ఉండరు.. ఎదుటివారు ఉంటే ఓర్వలేరు..



మహాభారతంలోని ముఖ్యమైన పాత్రలలో ఒకరు విదురుడు. అంబిక దాసికి, వ్యాసుడికి జన్మించినవాడు విదురుడు. అతని తెలివితేటల కారణంగా ప్రజలు ఇప్పటికీ విదురుడిని గుర్తుంచుకుంటారు. విదురుడు తన జ్ఞానం, అనుభవం ద్వారా ధృతరాష్ట్రునికి చెప్పిన నీతులను విదుర నీతిగా ప్రసిద్ధిగంచాయి. వీటిని పాటించడం వల్ల జీవితం అత్యున్నత స్థాయిలో ఉంటుందని పండితులు చెబుతారు. అదే విధంగా మనిషి జీవితంలో ముందుకు సాగాలంటే సరైన మార్గదర్శకత్వం అవసరం.. అని విదుర్ నీతిలో అనేక విషయాలు చెప్పబడ్డాయి. మనిషి జీవితంలో ముందుకు సాగాలంటే ప్రతికూల ఆలోచనలు వదిలి సానుకూల ఆలోచనలు చేయాలి. మంది గొప్ప వ్యక్తుల జీవితాలు, ఆలోచనల నుంచి ప్రేరణ పొందవచ్చు. అలాంటి ఆలోచనలు జీవితంలో ముందుకు సాగడానికి ప్రతి ఒక్కరికీ సహాయపడతాయి. మహాభారతంలోని ముఖ్యమైన పాత్రలలో మహాత్మా విదురుడు ఒకరు. అతని తెలివితేటలు, జ్ఞానం, కృష్ణ భక్తీ వలన విదురుడిని నేటికీప్రజలు గుర్తుంచుకుంటారు. మహాత్మా విదురుడు చెప్పిన విధానాలను విదుర నీతి అంటారు. మహాత్మా విదురుడు ఎప్పుడూ అసంతృప్తిగా ఉండే వ్యక్తుల గురించి తన నీతి శాస్త్రంలో చెప్పాడు. వీరు ఎప్పుడు సంతోషంగా ఉండరు.. దుఃఖ పడుతూనే జీవితాన్ని గడిపెస్తారని అన్నారు. అసూయ విదుర నీతి ప్రకారం ఇతరుల పురోగతిని చూసి అసూయపడే వ్యక్తి తన జీవితంలో ఎప్పుడూ విచారంగా ఉంటాడు. ఈ రకమైన గుణం అంటే అసూయ గుణం వ్యక్తులకు ఆత్మవిశ్వాసం తక్కువగా ఉంటుంది. అసూయతో జీవించే వ్యక్తి అవతలి వ్యక్తిలో ప్రతికూలత ఆలోచనలను కూడా పెంచుతాడు. ద్వేషించే గుణం ద్వేషం లేదా అసహ్యం అనేది మిమ్మల్ని లోపలి నుంచి దహించి వేసే భావన . ఇతరుల పట్ల అకారణ ద్వేషం ఉన్న వ్యక్తి చివరికి ప్రతికూలత ను ఒంటరితనాన్ని ఎంచుకుంటాడు. అది తప్ప వీరికి మరేమీ మిగలదు. ఇతరులను ద్వేషించే వ్యక్తి తన దగ్గరి బంధువుల నుంచి కూడా దూరం అవుతాడు.

### గబ్బిలాల నుంచి వీటిని నేర్చుకుంటే.. జీవితంలో ఎప్పటికీ బాధపడరు.

అసంతృప్తి జీవితంలో సంతోషంగా ఉండాలంటే ఉన్నదానితో సంతృప్తి చెందాలి. విదుర నీతి ప్రకారం తనకి ఉన్న దానితో సంతృప్తి చెందని వ్యక్తి ఎల్లప్పుడూ అసంతృప్తిగా ఉంటాడు. అలాంటి వారికి ఆనంద సాధనాలు ఉన్నప్పటికీ వారు ఎప్పుడూ సంతోషంగా ఉండరు.

### కోపం- అనుమానం

కోపంగా ఉన్న వ్యక్తి జీవితంలో ఎప్పుడూ దుఃఖం ఉంటుందని మహాత్మా విదురుడు అన్నాడు. అధికంగా కోపం తెచ్చుకునే వ్యక్తి జీవితంలో సంబంధాలపై ప్రభావం చూపిస్తుంది. సంబంధాలను కూడా పాడు చేస్తుంది. ఇంకా విదుర నీతిలో ప్రతి చిన్న విషయాన్ని అనుమానించి, తన జీవితాన్ని నిత్యం సందేహంతో గడిపే వ్యక్తి జీవితం దుఃఖించదాంతోనే గడిచిపోతుందని చెప్పాడు. ఇతరులపై ఆధారపడి ఉండటం కష్టపడి పనిచేయడం ద్వారానే విజయం లభిస్తుంది. కష్టపడి పనిచేయడం మానేసి ఇతరులపై ఆధారపడే వ్యక్తికి సమాజంలో తగినంత గౌరవం లభించదు. అలాంటి వ్యక్తి ఎల్లప్పుడూ సంతోషంగా ఉండదు.

# ఐటీఆర్ దాఖలు చేసే ముందు ఈ రెండు పనులు చేయండి.. లేకుంటే మీకు రీఫండ్ రాదు!




ఫారం 26 అనేది మీ పాన్ నంబర్ నుండి ఎంత పన్ను తగ్గించబడిందో, ఎంత పన్ను జమ అవుతుందో చూపించే పన్ను క్రెడిట్ స్టేట్‌మెంట్. ఇందులో జీతం, బ్యాంకు వడ్డీ, ఆస్తి కొనుగోలు, మ్యూచువల్ ఫండ్ పెట్టుబడి వంటి సమాచారం ఉంటుంది. ఇందులో ఏదైనా ఎంట్రీ తప్పిపోతే.. ప్రతి సంవత్సరం ఆదాయపు పన్ను రిటర్న్ (ఐటీఆర్) దాఖలు చేసే సమయం వచ్చినప్పుడు చాలా మంది పన్ను చెల్లింపుదారులు తొందరపడి తమ రిటర్న్‌లను దాఖలు చేస్తారు. కానీ మీరు ఆదాయపు పన్ను శాఖ నుండి నోటీసు అందుకోకూడదనుకుంటే లేదా మీ పన్ను వాపసు నిలిచిపోయినట్లయితే, దాఖలు చేసే ముందు, ఖచ్చితంగా ఫారమ్ 26%వార్షిక సమాచార ప్రకటన తనిఖీ చేయండి. ఫారం 26% అనేది మీ పాన్ నంబర్ నుండి ఎంత పన్ను తగ్గించబడిందో, ఎంత పన్ను జమ అవుతుందో చూపించే పన్ను క్రెడిట్ స్టేట్‌మెంట్. ఇందులో జీతం, బ్యాంకు వడ్డీ, ఆస్తి కొనుగోలు, మ్యూచువల్ ఫండ్ పెట్టుబడి వంటి సమాచారం ఉంటుంది. ఇందులో ఏదైనా ఎంట్రీ తప్పిపోతే, మీరు పన్ను క్రెడిట్ పొందడంలో సమస్యను ఎదుర్కోవలసి ఉంటుంది. అందువల్ల రిటర్న్ దాఖలు చేసే ముందు అన్ని ఎంట్రీలు సరిగ్గా నమోదు అయ్యాయో నిర్ధారించుకోవడం ముఖ్యం.

**ఫారమ్ 26% ని తనిఖీ చేయాలి:**

అనేది ఫారం 26% కంటే ఎక్కువ సమాచారాన్ని అందించే వివరణాత్మక పత్రం. ఇది బ్యాంకు నుండి పొందిన వడ్డీ, డివిడెండ్, షేర్లు, మ్యూచువల్ ఫండ్ల కొనుగోలు, అమ్మకం, అద్దె, విదేశీ లావాదేవీలు, క్రెడిట్ కార్డ్ ఖర్చుల గురించి సమాచారాన్ని కలిగి ఉంటుంది. అనేది మీ మొత్తం ఆర్థిక ప్రొఫైల్ బ్లూప్రింట్, ఇది పన్ను శాఖ వద్ద అందుబాటులో ఉంటుంది. మీరు మీ ఐటీఆర్‌లో ఎటువంటి సమాచారాన్ని పూరించకపోయినా, అదిలో నమోదు చేయబడితే, మీకు తర్వాత ఆదాయపు పన్ను శాఖ నుండి నోటీసు రావచ్చు. అందువల్ల ని తనిఖీ చేయడం చాలా ముఖ్యం. అలాగే ఏదైనా వ్యత్యాసం గమనించినట్లయితే, పోర్టల్‌లో అభిప్రాయాన్ని అందించండి.

**ఎప్పటి వరకు ఐటీఆర్ దాఖలు చేయవచ్చు?**

2025-26 అసెస్‌మెంట్ సంవత్సరానికి ఐటీఆర్ దాఖలు చేయడానికి చివరి తేదీ జూలై 31, 2025 (ఆడిట్ కాని సందర్భాలలో). ఫారమ్‌లు ఇంకా పూర్తిగా అప్‌డేట్ చేసినప్పటికీ.. మీరు ఫారమ్ 26% ని తనిఖీ చేయడం ద్వారా మీ ఐటీఆర్ ని ఇప్పుడే ప్రారంభించవచ్చు. ఫారమ్ 26% ని తనిఖీ చేయడం ఒక చిన్న దశ కానీ చాలా ముఖ్యమైన దశ. ఇది మీ రిటర్న్‌ను సరిగ్గా ఉంచడమే కాకుండా, పన్ను వాపసులో జాప్యం, నోటీసు వంటి సమస్యలను కూడా నివారించవచ్చు.

# ప్రపంచంలో అత్యధిక బంగారు నిల్వలు కలిగిన టాప్ 5 దేశాలు.. ఈ జాబితాలో భారతదేశం ఉందా?









అతిపెద్ద బంగారు గని నిల్వలు కలిగిన టాప్ 5 దేశాలు: ప్రపంచంలోనే అత్యంత విలువైన లోహాలలో బంగారం ఒకటి. పురాతన కాలం నుండి బంగారాన్ని వివిధ ప్రయోజనాల కోసం ఉపయోగిస్తున్నారు. ఈ లోహాన్ని కనీసం 5,000 సంవత్సరాల క్రితం పురాతన ఈజిప్టు నుండి ఉపయోగించారు. అక్కడ దీనిని సమాధులు, దేవాలయాలు, ఇతర వస్తువులను అలంకరించడానికి ఉపయోగించారు. ఆధునిక కాలంలో కూడా బంగారాన్ని కరెన్సీ, ఆభరణాలు, ఎలక్ట్రానిక్స్‌లో ఉపయోగిస్తున్నారు. ప్రపంచంలో అత్యధిక బంగారు నిల్వలు కలిగిన మొదటి ఐదు దేశాల గురించి తెలుసుకుందాం. అతిపెద్ద బంగారు గని నిల్వలు కలిగిన టాప్ 5 దేశాలు: ప్రపంచంలోనే అత్యంత విలువైన లోహాలలో బంగారం ఒకటి. పురాతన కాలం నుండి బంగారాన్ని వివిధ ప్రయోజనాల కోసం ఉపయోగిస్తున్నారు. ఈ లోహాన్ని కనీసం 5,000 సంవత్సరాల క్రితం పురాతన ఈజిప్టు నుండి ఉపయోగించారు. అక్కడ దీనిని సమాధులు, దేవాలయాలు, ఇతర వస్తువులను అలంకరించడానికి ఉపయోగించారు. ఆధునిక కాలంలో కూడా బంగారాన్ని కరెన్సీ, ఆభరణాలు, ఎలక్ట్రానిక్స్‌లో ఉపయోగిస్తున్నారు. ప్రపంచంలో అత్యధిక బంగారు నిల్వలు కలిగిన మొదటి ఐదు దేశాల గురించి తెలుసుకుందాం.

1 / 6

ఆస్ట్రేలియా జియోలాజికల్ సర్వే డేటా ప్రకారం, ఆస్ట్రేలియా ప్రపంచంలోనే అతిపెద్ద బంగారు నిల్వలను కలిగి ఉంది. 10,000 టన్నులు, ఎనర్జీ నివేదించింది. 2019లో, చైనా, భారతదేశం తర్వాత ఆస్ట్రేలియా రెండవ అతిపెద్ద బంగారు ఉత్పత్తిదారుగా నిలిచింది. దాని ఉత్పత్తి స్థాయిని 2018లో 315 టన్నుల నుండి 330 టన్నులకు పెంచింది. న్యూ సౌత్ వేల్స్‌లోని న్యూక్రెస్ట్‌లో ఉన్న కాడియా వ్యాలీ గని ప్రపంచంలోని అతిపెద్ద బంగారు నిక్షేపాలలో ఒకటి. ప్రపంచంలోనే అతిపెద్ద మైనింగ్ కంపెనీ అయిన ప్రధాన కార్యాలయం మెల్‌బోర్న్‌లో ఉంది. రెండవ అతిపెద్ద కంపెనీ రియో ??టింటో, ఆస్ట్రేలియాలో అనేక గనులను కలిగి ఉంది. ఆస్ట్రేలియా-జియోలాజికల్ సర్వే డేటా ప్రకారం, ఆస్ట్రేలియా ప్రపంచంలోనే అతిపెద్ద బంగారు నిల్వలను కలిగి ఉంది. 10,000 టన్నులు, ఎనర్జీ నివేదించింది. 2019లో, చైనా, భారతదేశం తర్వాత ఆస్ట్రేలియా రెండవ అతిపెద్ద బంగారు ఉత్పత్తిదారుగా నిలిచింది. దాని ఉత్పత్తి స్థాయిని 2018లో 315 టన్నుల నుండి 330 టన్నులకు పెంచింది. న్యూ సౌత్ వేల్స్‌లోని న్యూక్రెస్ట్‌లో ఉన్న కాడియా వ్యాలీ గని ప్రపంచంలోని అతిపెద్ద బంగారు నిక్షేపాలలో ఒకటి. ప్రపంచంలోనే అతిపెద్ద మైనింగ్ కంపెనీ అయిన ప్రధాన కార్యాలయం మెల్‌బోర్న్‌లో ఉంది. రెండవ అతిపెద్ద కంపెనీ రియో ??టింటో, ఆస్ట్రేలియాలో అనేక గనులను కలిగి ఉంది.

2 / 6

రష్యా జాబితా ప్రకారం.. ప్రపంచంలోనే అతిపెద్ద బంగారు నిల్వలు కలిగిన దేశాల జాబితాలో రష్యా 5,300 టన్నులతో రెండవ స్థానంలో ఉంది. 2019లో రష్యా మూడవ అతిపెద్ద బంగారు ఉత్పత్తిదారుగా నిలిచింది. రష్యాలోని తూర్పు సైబీరియాలోని క్రాస్నోయార్స్క్ ప్రాంతంలో ఉన్న పాలియస్ గోల్డ్ ఒలింపియాడా బంగారు గని, ప్రపంచంలోనే మూడవ అతిపెద్ద ఆపరేటింగ్ బంగారు గని. రష్యా- %ఖు+టా% జాబితా ప్రకారం.. ప్రపంచంలోనే అతిపెద్ద బంగారు నిల్వలు కలిగిన దేశాల జాబితాలో రష్యా 5,300 టన్నులతో రెండవ స్థానంలో ఉంది. 2019లో రష్యా మూడవ అతిపెద్ద బంగారు ఉత్పత్తిదారుగా నిలిచింది. రష్యాలోని తూర్పు సైబీరియాలోని క్రాస్నోయార్స్క్ ప్రాంతంలో ఉన్న పాలియస్ గోల్డ్ ఒలింపియాడా బంగారు గని, ప్రపంచంలోనే మూడవ అతిపెద్ద ఆపరేటింగ్ బంగారు గని.

3 / 6

దక్షిణాఫ్రికా- 3,200 టన్నుల బంగారు నిల్వలతో దక్షిణాఫ్రికా అతిపెద్ద బంగారు గనుల నిల్వల జాబితాలో మూడవ స్థానంలో ఉంది. 2006 వరకు, దక్షిణాఫ్రికా ప్రపంచంలోనే అత్యధికంగా బంగారం ఉత్పత్తి చేసే దేశంగా ఉండేది. 1970లో, దక్షిణాఫ్రికా ఇప్పటివరకు అత్యధికంగా 995 టన్నుల బంగారు ఉత్పత్తిని ఉత్పత్తి చేసింది. దీని ఉత్పత్తి 2018లో 117 టన్నుల నుండి 2019లో 90 టన్నులకు తగ్గింది. దక్షిణాఫ్రికా- 3,200 టన్నుల బంగారు నిల్వలతో దక్షిణాఫ్రికా అతిపెద్ద బంగారు గనుల నిల్వల జాబితాలో మూడవ స్థానంలో ఉంది. 2006 వరకు, దక్షిణాఫ్రికా ప్రపంచంలోనే అత్యధికంగా బంగారం ఉత్పత్తి చేసే దేశంగా ఉండేది. 1970లో, దక్షిణాఫ్రికా ఇప్పటివరకు అత్యధికంగా 995 టన్నుల బంగారు ఉత్పత్తిని ఉత్పత్తి చేసింది. దీని ఉత్పత్తి 2018లో 117 టన్నుల నుండి 2019లో 90 టన్నులకు తగ్గింది.

4 / 6

అమెరికా- యునైటెడ్ స్టేట్స్ 3,000 టన్నుల బంగారు నిల్వలను కలిగి ఉంది.ప్రపంచంలో నాల్గవ స్థానంలో ఉంది. దీని ఉత్పత్తి స్థాయి 2018లో 226 టన్నుల నుండి 2019లో 200 టన్నులకు పడిపోయింది. న్యూమాంట్ నెవాడాలో కార్లిన్ ట్రెండ్ గనిని కలిగి ఉంది. ఉత్పత్తి స్థాయిలు తగ్గినప్పటికీ, అమెరికా నాల్గవ స్థానంలో ఉంది. అమెరికా యునైటెడ్ స్టేట్స్ 3,000 టన్నుల బంగారు నిల్వలను కలిగి ఉంది.ప్రపంచంలో నాల్గవ స్థానంలో ఉంది. దీని ఉత్పత్తి స్థాయి 2018లో 226 టన్నుల నుండి 2019లో 200 టన్నులకు పడిపోయింది. న్యూమాంట్ నెవాడాలో కార్లిన్ ట్రెండ్ గనిని కలిగి ఉంది. ఉత్పత్తి స్థాయిలు తగ్గినప్పటికీ, అమెరికా నాల్గవ స్థానంలో ఉంది.

5 / 6

ఇండోనేషియా- ప్రపంచంలోనే అతిపెద్ద బంగారు నిల్వలు కలిగిన దేశాల జాబితాలో ఇండోనేషియా 2,600 టన్నులతో ఐదవ స్థానంలో ఉంది. ఇండోనేషియా ప్రపంచంలో ఆరవ అతిపెద్ద బంగారు ఉత్పత్తిదారు, ఇక్కడ ఉత్పత్తి 2018లో 135 టన్నుల నుండి 2019లో 160 టన్నులకు పెరిగింది. ప్రపంచంలో రెండవ అతిపెద్ద ఆపరేటింగ్ బంగారు గని ఇక్కడ ఉంది. ఇండోనేషియా ప్రపంచంలోనే అతిపెద్ద బంగారు నిల్వలు కలిగిన దేశాల జాబితాలో ఇండోనేషియా 2,600 టన్నులతో ఐదవ స్థానంలో ఉంది. ఇండోనేషియా ప్రపంచంలో ఆరవ అతిపెద్ద బంగారు ఉత్పత్తిదారు, ఇక్కడ ఉత్పత్తి 2018లో 135 టన్నుల నుండి 2019లో 160 టన్నులకు పెరిగింది. ప్రపంచంలో రెండవ అతిపెద్ద ఆపరేటింగ్ బంగారు గని ఇక్కడ ఉంది.



# విమానం అత్యవసరంగా ల్యాండింగ్ అయినప్పుడు వేగం ఎంత? ఎన్ని రకాల ల్యాండింగ్స్

రన్‌వే లేకపోతే, విమానం పొలం, నేల, గడ్డి లేదా నీటిపై ల్యాండ్ అవుతుంది. విమానం ఆగిన వెంటనే, అత్యవసర స్లయిడ్‌లను తెరిచి, ప్రయాణికులను త్వరగా ఖాళీ చేయిస్తారు. అగ్నిమాపక దళం, వైద్య బృందం వెంటనే సంఘటనా స్థలానికి చేరుకుంటాయి.. మే 21న ఢిల్లీ నుండి శ్రీనగర్‌కు ఇండిగో ఎయిర్‌లైన్స్ విమానంలో 227 మంది ప్రయాణికులకు ఆ ప్రయాణం మరపురాని అనుభవంగా మారింది. విమానం గాల్లో ఎత్తుకు చేరుకోగానే వాతావరణం మారిపోయింది. అలాగే అకస్మాత్తుగా భారీ వడగళ్ల తుఫాను, బలమైన అల్లకల్లోలం. అంటే గాలులు విమానాన్ని కుదిపేశాయి. పరిస్థితి చాలా తీవ్రంగా మారింది. పైలట్ విమానాన్ని అత్యవసరంగా ల్యాండింగ్ చేయాల్సి వచ్చింది. అంటే, విమానం షెడ్యూల్ చేసిన గమ్యస్థానానికి ముందే సమీపంలోని విమానాశ్రయంలో సురక్షితంగా ల్యాండ్ అయింది. అత్యవసర ల్యాండింగ్ అంటే ఏమిటి? దాని విధానం ఏమిటి? అటువంటి పరిస్థితిలో పైలట్ ఏం చేస్తారో తెలుసుకుందాం.

**అత్యవసర ల్యాండింగ్ ఎప్పుడు జరుగుతుంది?**

విమానం అకస్మాత్తుగా సాంకేతిక సమస్యను ఎదుర్కొన్నప్పుడు లేదా ఇంజిన్ వైఫల్యం, ఇంధన లీక్, క్యాబిన్ ఒత్తిడి కోల్పోవడం, ల్యాండింగ్ గేర్ సమస్యలు లేదా వైద్య అత్యవసర పరిస్థితి వంటి నిరంతర విమాన ప్రయాణాన్ని ప్రమాదకరంగా మార్చే ప్రమాదాన్ని ఎదుర్కొన్నప్పుడు పైలట్ అత్యవసర ల్యాండింగ్ అవసరం అవుతుంది.

**ఎన్ని రకాల అత్యవసర ల్యాండింగ్‌లు ఉన్నాయి?**

ఫెడరేషన్ ఏవియేషన్ అడ్మినిస్ట్రేషన్ నివేదిక ప్రకారం.. అత్యవసర ల్యాండింగ్‌లు ప్రధానంగా మూడు రకాలుగా ఉంటాయి.

బలవంతంగా ల్యాండింగ్ ఇంజిన్ అకస్మాత్తుగా ఆగిపోయినప్పుడు, వెంటనే ల్యాండ్ చేయవలసి వచ్చినప్పుడు.

ముందు జాగ్రత్త ల్యాండింగ్ ఇంధనం అయిపోవడం వంటి స్పష్టమైన ప్రమాదం ఉన్నప్పుడు పైలట్ ముందు జాగ్రత్త చర్యగా ల్యాండింగ్ చేస్తాడు.

ల్యాండింగ్ విమానం భూమిపై కాకుండా నీటిపై (నది, సరస్సు లేదా సముద్రం) దిగవలసి వచ్చినప్పుడు.

అత్యవసర ల్యాండింగ్ సమయంలో విమానం వేగం ఎంత?



సాధారణంగా సాధారణ ల్యాండింగ్‌లో విమానం వేగం గంటకు 240 నుండి 300 కి.మీ. కానీ అత్యవసర ల్యాండింగ్ సమయంలో పైలట్ వేగాన్ని తగ్గిస్తాడు. ఇది సాధారణంగా గంటకు 150 నుండి 200 కి.మీ.ల మధ్య ఉంటుంది. ఎందుకంటే ఎక్కువ వేగంతో ఆపడానికి ఎక్కువ దూరం అవసరం.

**అత్యవసర పరిస్థితుల్లో పైలట్ ఏమి చేస్తాడు?**

పైలట్ ప్రమాద సంకేతం అందుకున్న వెంటనే, అతను త్వరగా కొన్ని దశలను అనుసరిస్తాడు.

"మేడే" అని పిలవడం: ముందుగా, పైలట్ "మేడే మేడే మేడే" అని పిలవడం ద్వారా ఎయిర్ ట్రాఫిక్ కంట్రోల్ కి హెచ్చరిక చేస్తాడు.

ల్యాండింగ్ సైట్‌ను ఎంచుకోవడం: పైలట్ సురక్షితమైన ప్రదేశాన్ని ఎంచుకుంటాడు. సమీప రన్‌వే, హైవే, ఓపెన్ ఫీల్డ్.

వేగం, ఎత్తును నియంత్రించడానికి: ఫ్లాప్‌లు, ల్యాండింగ్ గేర్‌లను ఉపయోగించి, విమానం గాలిలో నిలిచిపోకుండా వేగం, ఎత్తును తగ్గిస్తారు.

గాలి దిశను పరిగణనలోకి తీసుకోవాలి: విమానం సహజంగా నెమ్మదించేలా ల్యాండింగ్ ఎల్లప్పుడూ గాలికి వ్యతిరేకంగా జరుగుతుంది.

ఇంజిన్ లేదా వ్యవస్థను ఆపివేయడం: ఇంజిన్‌కు మంటలు లేదా ప్రమాదం ఉంటే ఇంధన సరఫరా, విద్యుత్ వ్యవస్థను నిలిపివేస్తుంది.

ప్రయాణికులు సిద్ధం కావాలి: క్యాబిన్ సిబ్బంది ప్రయాణికులను "బ్రేస్ పొజిషన్" తీసుకోవాలని, సీట్ బెల్టులు బిగించుకోవాలని, మాస్క్‌లు ధరించాలని కోరుతున్నారు.

రన్‌వే లేకపోతే, విమానం పొలం, నేల, గడ్డి లేదా నీటిపై ల్యాండ్ అవుతుంది. విమానం ఆగిన వెంటనే, అత్యవసర స్లయిడ్‌లను తెరిచి, ప్రయాణికులను త్వరగా ఖాళీ చేయిస్తారు. అగ్నిమాపక దళం, వైద్య బృందం వెంటనే సంఘటనా స్థలానికి చేరుకుంటాయి.

# ఉబర్‌లో అడ్వాన్స్‌డ్ టిప్స్ ఫీచర్.. సెంట్రల్ కన్స్యూమర్ నోటీసు జారీ!




కేంద్ర వినియోగదారుల వ్యవహారాలు, ఆహార, ప్రజా పంపిణీ మంత్రి ప్రహ్లాద్ జోషి కూడా ఈ విషయంపై ఆందోళన వ్యక్తం చేశారు. ముందస్తు టిప్ వంటి పద్ధతులు చాలా ఆందోళన కలిగిస్తున్నాయని ఆయన సోషల్ మీడియా ప్లాట్‌ఫామ్ లోని ఒక పోస్ట్‌లో .. ఉబర్ తన అడ్వాన్స్‌డ్ టిప్ ఫీచర్‌కు సంబంధించి సెంట్రల్ కన్స్యూమర్ ప్రొటెక్షన్ అథారిటీ నోటీసు జారీ చేసింది. ఈ ఫీచర్ కింద, వేగవంతమైన సేవ పేరుతో కస్టమర్ల నుండి టిప్స్ తీసుకుంటున్నారు. దీనిని అన్యాయమైన వ్యాపార పద్ధతిగా వర్గీకరించింది. ఈ ఫీచర్‌పై ఉబర్ నుండి వివరణ కోరింది. అలాగే ఇది అదనపు ఛార్జీల కోసం కస్టమర్లపై ఒత్తిడి తెస్తున్నట్లుగా పేర్కొంది. కేంద్ర వినియోగదారుల వ్యవహారాలు, ఆహార, ప్రజా పంపిణీ మంత్రి ప్రహ్లాద్ జోషి కూడా ఈ విషయంపై ఆందోళన వ్యక్తం చేశారు. ముందస్తు టిప్ వంటి పద్ధతులు చాలా ఆందోళన కలిగిస్తున్నాయని ఆయన సోషల్ మీడియా ప్లాట్‌ఫామ్ %శ% లోని ఒక పోస్ట్‌లో పేర్కొన్నారు. వేగవంతమైన సర్వీస్ పేరుతో కస్టమర్లను ముందస్తుగా టిప్ ఇవ్వమని బలవంతం చేయడం లేదా ప్రేరేపించడం అనైతికమైనది.. దోపిడీకి దారితీస్తుందని పేర్కొన్నారు. ఈ ప్రవర్తన స్పష్టంగా అన్యాయమైన వాణిజ్య పద్ధతి. ఈ విషయంపై %జజఖాా% దృష్టి సారించింది. ఆ తర్వాత అధికారం ఉబర్‌కు నోటీసు పంపి సమాధానం కోరిందని మంత్రి చెప్పారు. కస్టమర్ సంబంధిత సేవలన్నింటిలోనూ న్యాయంగా, పారదర్శకంగా, జవాబుదారీగా ఉండేలా చూసుకోవాలని ఆయన అన్నారు.

# బ్యాంకింగ్ మోసాలకు చెక్.. త్వరలో అన్ని సేవలకు ఒకటే నెంబర్?




ఇటీవల కాలంలో బ్యాంకింగ్ రంగంలో పెరిగిన టెక్నాలజీ కారణంగా ప్రజలు ఎక్కువగా తమ సొమ్మును బ్యాంకుల్లోనే నిల్వ ఉంచుకుంటున్నారు. ఈ నేపథ్యంలో మంచి ఉన్న చోటే చెడు ఉందనే చందాన బ్యాంకింగ్ రంగంలో మోసాలు కూడా పెరిగాయి. ఈ నేపథ్యంలో మోసాలపై కంప్లైంట్ చేయడానికి ఒక్కో బ్యాంక్ ఒక్కో నెంబర్ పెడుతుంది. ఇది వినియోగదారులకు ఇబ్బందిగా ఉండడంతో అన్ని బ్యాంకులు ఒకే నంబర్ వాడేలా చర్యలు తీసుకోబోతున్నారు. భారతదేశంలో త్వరలో బ్యాంకులు ఇన్‌కమింగ్ కాల్ సామర్థ్యాలతో వ్యక్తిగత జాతీయ కాలింగ్ నంబర్‌లను ఉపయోగించే అవకాశం ఉందని పలు నివేదికలు వెల్లడిస్తున్నాయి. ఈ చర్యలు ద్వారా అధికారిక కాల్స్‌ను కస్టమర్‌లు సులభంగా గుర్తించవచ్చు. అలాగే బ్యాంకింగ్ రంగ మోసాలు కూడా తగ్గే అవకాశం ఉందని నిపుణులు స్పష్టం చేస్తున్నారు. ప్రస్తుతం బ్యాంకులు "1600%ఇఇ%" సిరీస్‌లోని మల్టీ అవుట్‌బౌండ్-ఓన్లీ నంబర్‌లను ఉపయోగిస్తున్నాయి. అయితే ఇవి ఇన్‌కమింగ్ కాల్స్‌కు మద్దతు ఇవ్వవు. కాబట్టి ప్రస్తుతం బ్యాంకులు ప్రతి బ్యాంకుకు ఒక ప్రత్యేకమైన జాతీయ నంబర్‌ను కేటాయించే వ్యవస్థను ప్రతిపాదించాయి. ముఖ్యంగా 1600%ఇఇ% సిరీస్‌లో ఉండే నంబర్ ద్వారా ఇన్‌కమింగ్, అవుట్ గోయింగ్ సామర్థ్యాలతో వస్తుంది. ప్రతి బ్యాంకుకు ఒక జాతీయ నంబర్, అలాంటి నంబర్లకు ఇన్‌బౌండ్ కాల్‌లను అనుమతించడం వల్ల కస్టమర్ భద్రత, అనుభవం మరింత మెరుగుపడుతుందని నిపుణులు స్పష్టం చేస్తున్నారు. ఇప్పటికే బ్యాంకులు రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా, కేంద్ర ప్రభుత్వంతో చర్చలు జరిపాయని, త్వరలోనే సానుకూల నిర్ణయం తీసుకునే అవకాశం ఉందని పేర్కొంటున్నారు. అయితే రుణ రికవరీ కోసం ఈ నంబర్లనే ఉపయోగించే అవకాశం ఉందని చెబుతున్నారు. కానీ ఈ విధానాన్ని కొన్ని బ్యాంకులు వ్యతిరేకిస్తున్నాయి. ముఖ్యంగా బ్యాంకులు తమ రికవరీ ప్రక్రియలను అవుట్‌సోర్స్ చేస్తున్నందున మూడో పార్టీ ఏజెంట్లు కూడా 1600%ఇఇ% సిరీస్‌ను ఉపయోగించాల్సి ఉంటుందా. లేదా? అనే దానిపై అనిశ్చితి ఉంది. ఈ విషయంపై ఆర్బీఐ, టెలికం రెగ్యులేటరీ అథారిటీ ఆఫ్ ఇండియా (ట్రాయ్) నుంచి స్పష్టత కోరుతున్నట్లు పలువురు నిపుణులు స్పష్టం చేస్తున్నారు. అదనంగా బ్యాంకులు 1600%ఇఇ% నంబర్‌ల వాడకంపై స్పష్టమైన మార్గదర్శకాలను, సంప్రదించడానికి ముందస్తు అనుమతి ఇచ్చిన క్లయింట్‌లకు మినహాయింపులను అభ్యర్థిస్తున్నాయని పేర్కొంటున్నారు.

# మాస్‌కు మత్తెక్కించే ఎలక్ట్రిక్ బైక్.. ఫీచర్లు, సామర్థ్యం వివరాలివే..!




ఎలక్ట్రిక్ వాహనాల మార్కెట్ లో అనేక కొత్త మోడళ్లు సందడి చేస్తున్నాయి. స్టైల్, రేంజ్, పికప్ తదితర వాటిలో ఒకదానితో ఒకటి పోటీ పడుతున్నాయి. గతంలో ఎలక్ట్రిక్ విభాగంలో స్కూటర్లు మాత్రమే విడుదలయ్యేవి. వాటికి ఆదరణ బాగున్నా.. బైక్ లంటే ఇష్టపడేవారు మాత్రం దూరంగా ఉండేవారు. ఇప్పుడు స్కూటర్లతో పాటు బైక్ ల విభాగంలోనూ ఎలక్ట్రిక్ వాహనాలు విడుదలవుతున్నాయి. ప్రస్తుతం బెంగళూరుకు చెందిన జెనో అనే ఎలక్ట్రిక్ మొబిలిటీ స్టార్టప్ కంపెనీ.. ఎమారా పేరుతో మోటారు సైకిల్ ను విడుదల చేసింది. ఇది దేశంలోనే మొదటి స్పోర్ట్ యుటిలిటీ ఎలక్ట్రిక్ మోటారు సైకిల్ (ఎస్ యూఈఎమ్) అని చెబుతోంది. ఈ నేపథ్యంలో ఆ బైక్ ప్రత్యేకతలు, ఇతర వివరాలను తెలుసుకుందాం. జెనో ఎమారా ఎలక్ట్రిక్ బైక్ ప్రత్యేకతల్లోకి వెళితే.. ఈ బండి సుమారు 250 కిలోల బరువు మోస్తుంది. మిగిలిన ఈవీలతో పోల్చితే రెట్టింపు సామర్థ్యం కలిగి ఉంది. దీనిలోని 4 కేడబ్ల్యూహెచ్ ఆన్ బోర్డ్ బ్యాటరీని 8 కేడబ్ల్యూహెచ్ వరకూ విస్తరించుకోవచ్చు. సింగిల్ చార్జింగ్ పై సుమారు వంద కిలోమీటర్ల రేంజ్ ఇస్తుంది. గంటకు గరిష్టంగా 95 కిలోమీటర్ల వేగంతో పరుగులు తీస్తుంది. మాస్ మార్కెట్ ను లక్ష్యంగా చేసుకుని ఈ బండిని తయారు చేశారు. మల్టీ మోడల్ చార్జింగ్ ఎకో సిస్టమ్ తో జెనో బైక్ ను అందుబాటులోకి తీసుకువచ్చారు. బ్యాటరీ స్వాపింగ్, ఫాస్ట్ చార్జింగ్, హోమ్ చార్జింగ్ లను వినియోగదారులు ఎంపిక చేసుకోవచ్చు. దీని ద్వారా చార్జింగ్ విషయంలో వినియోగదారులకు పూర్తి స్వేచ్ఛ లభిస్తుంది. ఈ ఏడాది చివరి నాటికి దేశంలోని కీలక ప్రాంతాల్లో చార్జింగ్ సదుపాయాలను కల్పించాలని జెనో లక్ష్యంగా పెట్టుకుంది. 2029 నాటికి దేశమంతటా 20 వేలకు వాటిని విస్తరించనుంది. జెనో ఎమారా బైక్ ను ప్రజలందరికీ అందుబాటులో ధరలో తీసుకురానున్నారు. వినియోగదారులు ఆ బైక్ ను బ్యాటరీతో కొనుగోలు చేయవచ్చు. లేదా బ్యాటరీ యూజ్ ఏ సర్వీస్ (బాస్) విధానాన్ని ఎంచుకోవచ్చు. బ్యాటరీతో పాటు బైక్ ను రూ.1,19,000కు కొనుగోలు చేసుకోవచ్చు. ముందుగా ఆర్డర్ చేసుకున్న 5 వేల మందికి రూ.లక్షకే అందజేస్తారు. ఆ తర్వాత ఐదువేల ఆర్డర్లకు రూ.1,04,000కు అందిస్తారు. పదివేల నుంచి 20 వేల వరకూ వచ్చిన ఆర్డర్లకు రూ.1,09,000 చొప్పున తీసుకుంటారు. బాస్ విధానంలో బైక్ ప్రారంభ ధర రూ.64 వేల నుంచి మొదలవుతుంది. సబ్ స్క్రైబర్లు ప్రీ పెయిడ్ ఎనర్జీ ప్లాన్లను తీసుకోవచ్చు. 48 కేడబ్ల్యూహెచ్ కి నెలకు రూ.1500, అలాగే 120 కేడబ్ల్యూహెచ్ కు నెలకు రూ.2500, లేదా కేడబ్ల్యూహెచ్ కి రూ.52 చొప్పున పోస్టు పెయిడ్ ఆప్షన్ తో వెళ్లవచ్చు. బాస్ విధానంలో మొదటి 5 వేల మందికి రూ.64 వేలు, ఆ తర్వాత ఐదువేల మందికి రూ.69 వేలు, అనంతరం మరో పది మందికి రూ.74 వేలకు బండిని అందజేస్తారు. ఎమారా బైక్ కోసం ముందుగా ఆర్డర్ చేసుకోవచ్చు. జెనో వెబ్ సైట్, మొబైల్ యాప్ ద్వారా రూ.935 చెల్లించి బుక్కింగ్ చేసుకునే అవకాశం ఉంది. వీరికి ప్రత్యేక తగ్గింపు ధర, డెలివరీ స్లాట్లు లభిస్తాయి. 2026లో ఈ బైక్ డెలివరీలు జరుగుతాయి.

అఖండ భూమి

సోమవారం 15-06-2026

# రామ్ చరణ్ పెద్ది.. తెలుగులో ర్యాంపేజ్ ఎలా ఉంది?



మెగా పవర్ స్టార్ రామ్ చరణ్ హీరోగా తెరకెక్కిన పెద్ది సినిమా తొలి రోజు నుంచే బాక్సాఫీస్ వద్ద తన సత్తా చాటుతోంది. ముఖ్యంగా ఏపీ, తెలంగాణ రాష్ట్రాల్లో ఈవెనింగ్ షో బుకింగ్స్ చూస్తే ప్రేక్షకులు సినిమాను ఎంతగా ఆదరిస్తున్నారో క్లియర్ గా కనిపిస్తోంది. విడుదల రోజే అనేక నగరాలు, పట్టణాల్లో షోలు సోల్డ్ అవుట్ కావడం అందరినీ ఆశ్చర్యానికి గురిచేస్తోంది. హైదరాబాద్ లో భారీ రేంజ్ లో షోలు అందుబాటులో ఉన్నప్పటికీ వాటిలో దాదాపు అన్నీ ఫాస్ట్ ఫిల్లింగ్ లేదా సోల్డ్ అవుట్ స్టేజ్ కు చేరాయి. మెట్రో సిటీలో ఆ రేంజ్ లో రెస్పాన్స్ రావడం సినిమాపై ఉన్న అంచనాలు, చరణ్ క్రేజ్ కు ఎగ్జాంపుల్ అనే చెప్పాలి. అయితే ఆంధ్రప్రదేశ్ లో పరిస్థితి మరింత జోష్ తో కనిపిస్తోంది. విశాఖపట్నం, విజయవాడ వంటి ప్రధాన నగరాల్లో అందుబాటులో ఉన్న అన్ని ఈవెనింగ్ షోలు దాదాపు నిండిపోయాయి. కాకినాడ, రాజమండ్రి, నెల్లూరు, విజయనగరం, ఏలూరు, భీమవరం వంటి ప్రాంతాల్లో కూడా పూర్తి స్థాయి ఆక్యుపెన్సీ నమోదైంది. ఈ నగరాల్లో టికెట్లు దొరకడం కష్టంగా మారిందని తెలుస్తోంది. గుంటూరు, తిరుపతి, కర్నూలు, శ్రీకాకుళం, చిత్తూరు వంటి సెంటర్స్ లోనూ పరిస్థితి దాదాపు అదే విధంగా ఉంది. చాలా షోలు ఇప్పటికే హౌస్ ఫుల్ కాగా, మిగిలినవి కూడా వేగంగా నిండుతున్నాయి. అనంతపురం, ఒంగోలు, కడప వంటి ప్రాంతాల్లో కూడా బుకింగ్స్ స్ట్రాంగ్ గా కొనసాగుతున్నాయి. తెలంగాణలో వరంగల్, ఖమ్మం, హనుమకొండ కేంద్రాల్లో ప్రేక్షకుల రెస్పాన్స్ ప్రత్యేకంగా కనిపిస్తోంది. ముఖ్యంగా ఖమ్మంలో అన్ని షోలు ఫుల్ అవ్వడం గమనార్హం. వరంగల్, హనుమకొండలో కూడా భారీ ఆక్యుపెన్సీ నమోదవుతోంది. కరీంనగర్ లోనూ మంచి రెస్పాన్స్ కనిపిస్తోంది. అయితే పెద్ది బుకింగ్ ట్రెండ్ లో మరో ముఖ్యమైన అంశం ఏమిటంటే.. భారీ రెస్పాన్స్ కేవలం పెద్ద నగరాలకు మాత్రమే పరిమితం కాలేదు. మదనపల్లె, తణుకు, భీమవరం వంటి టౌన్స్ లో కూడా షోలు సోల్డ్ అవుట్ కావడం సినిమాకు మాస్ ఆడియన్స్ నుంచి వస్తున్న ఆదరణ చూపిస్తోంది. సాధారణంగా స్టార్ హీరోల సినిమాలకు తొలి రోజు భారీ బుకింగ్స్ కనిపిస్తాయి. కానీ పెద్ది విషయంలో ఏ, బీ, సీ, డీ సెంటర్లలో కూడా ఒకే రేంజ్ జోష్ కనిపించడం విశేషం. తొలి రోజు సాయంత్రానికే ఈ స్థాయి ఆక్యుపెన్సీ నమోదవడం కలెక్షన్లపై నేరుగా ప్రభావం చూపే అవకాశం ఉంది. పాజిటివ్ టాక్ కొనసాగితే నైట్ షోలు, వీకెండ్ బుకింగ్స్ మరింత పెరిగే అవకాశాలు ఉన్నాయి. ఇప్పటికే అనేక సెంటర్స్ లో హౌస్ ఫుల్ బోర్డులు కనిపిస్తుండటంతో పెద్దికి స్ట్రాంగ్ ఓపెనింగ్స్ దక్కాయనే అభిప్రాయం వ్యక్తమవుతోంది. ఏదేమైనా విడుదల రోజే ఏపీ- తెలంగాణలోని ప్రధాన నగరాల నుంచి చిన్న పట్టణాల వరకు ప్రేక్షకులు పెద్దికి గ్రాండ్ వెల్ కమ్ చెప్పారు. ఈవెనింగ్ షోస్ బుకింగ్ ట్రెండ్ చూస్తుంటే రామ్ చరణ్ మరోసారి తన బాక్సాఫీస్ స్టామినా ప్రూవ్ చేసుకున్నట్లే.





# రైస్ విత్ ఐస్ క్రీమ్.. ఆ మజాయే వేరంటున్న స్టార్ హీరోయిన్!

మృణాల్ తన నటన ప్రస్తానాన్ని సీరియల్ ద్వారా మొదలుపెట్టింది. ఆ తర్వాత 2014లో వచ్చిన విట్టి దండు అనే మరాఠీ చిత్రం ద్వారా ఇండస్ట్రీకి పరిచయమైన ఈమె.. బాలీవుడ్ లో సినిమాలు చేస్తూ ప్రేక్షకులను ఆకట్టుకుంది.



కొంతమందికి ఊహించని ఆహారపు కాంబినేషన్లు ఇష్టంగా మారుతూ ఉంటాయి. సాధారణంగా వారి ఆహారపు అలవాట్లు ఎదుటి వారికి ఆశ్చర్యంగా అనిపించినా.. ట్రై చేస్తే తప్పకుండా మీరు కూడా ఇష్టపడతారు అంటూ కొంతమంది సెలబ్రిటీలు చెబుతూ ఉంటారు. కొంతమందికి కాఫీలోకి పల్లీలు వేసుకుని తినడం ఇష్టమైతే.. మరికొంతమందికి అదే కాఫీలోకి ఇడ్లీ అద్దుకొని తినడం ఇష్టం.. ఇలా ఎవరికి వారు తమ ఇష్టాలను బయటపెడుతూ ఉంటారు. అయితే ఇక్కడ ఒక హీరోయిన్ ఏకంగా రైస్ తో ఐస్ క్రీమ్ కలిపి తీసుకోవడం ఇష్టం అని.. అలా తింటే ఆ మజాయే వేరు అని చెబుతోంది. మరి ఆమె ఎవరో? ఆమెకు ఈ అలవాటు ఎప్పుడు? ఎక్కడ? ఎలా వచ్చిందో ? మనం ఒకసారి చూద్దాం. ఐస్ క్రీమ్ తో అన్నం.. ఆమె ఎవరో కాదు ప్రముఖ బాలీవుడ్ బ్యూటీ మృణాల్ ఠాకూర్. అందం, అభినయంతో ప్రేక్షకులను ఆకట్టుకుంటూ బాలీవుడ్ మొదలుకొని టాలీవుడ్ వరకు పలు చిత్రాలలో నటిస్తూ ప్రేక్షకులను ఆకట్టుకుంటున్న ఈమె.. ఇటీవల ఒకానొక సందర్భంలో ఇలా ఐస్ క్రీమ్ తో రైస్ కలిపి తీసుకోవడం గురించి మాట్లాడింది. మృణాల్ మాట్లాడుతూ.." నేను ఒకసారి నా ఫ్రెండ్ ఐస్ క్రీమ్ తో రైస్ కలుపుకొని తింటూ ఎంజాయ్ చేయడం చూసి.. నేను కూడా ట్రై చేశాను. అలా ఐస్ క్రీమ్, రైస్ కలిపి తింటే ఆ టేస్ట్ చాలా కొత్తగా, భిన్నంగా అద్భుతంగా ఉంది" అంటూ చెప్పుకొచ్చింది . మొత్తానికైతే మృణాల్ ఠాకూర్ చేసిన ఈ కామెంట్లు సోషల్ మీడియాలో వైరల్ అవుతుంటే.. ఐస్ క్రీమ్ తో అన్నం కలుపుకొని తినడం ఏంటి అంటూ కొంతమంది ఆశ్చర్యంగా కామెంట్ చేస్తున్నారు. మరి కొంతమంది మనం కూడా ఎందుకు ట్రై చేయకూడదు అంటూ ట్రై చేస్తున్నట్లు సమాచారం. సీరియల్ నుండి సినిమా వరకు.. మృణాల్ కెరియర్.. మృణాల్ తన నటన ప్రస్తానాన్ని సీరియల్ ద్వారా మొదలుపెట్టింది. ఆ తర్వాత 2014లో వచ్చిన విట్టి దండు అనే మరాఠీ చిత్రం ద్వారా ఇండస్ట్రీకి పరిచయమైన ఈమె.. బాలీవుడ్ లో సినిమాలు చేస్తూ ప్రేక్షకులను ఆకట్టుకుంది. తెలుగులో మాత్రం సీతారామం అనే సినిమా ద్వారా తెలుగు ప్రేక్షకులను పలకరించింది. హను రాఘవపూడి దర్శకత్వంలో దుల్కర్ సల్మాన్ హీరోగా వచ్చిన ఈ సినిమా ఈమెకు ఊహించని విజయాన్ని అందించింది. మొదటి సినిమాతోనే సీతామహాలక్ష్మి పాత్రతో చూపరుల దృష్టిని ఆకట్టుకుంది ఈ ముద్దుగుమ్మ. డెకాయిట్ తో మళ్లీ నిలబడ్డ మృణాల్.. సీతారామం సినిమా తర్వాత హాయ్ నాన్న సినిమా చేసి మంచి విజయాన్ని అందుకున్న ఈమె.. ఆ తర్వాత ది ఫ్యామిలీ స్టార్ సినిమాతో డిజాస్టర్ ను చవిచూసింది. ఈ సినిమా ఫలితంతో మళ్లీ ఈమెకు అవకాశం లభించలేదు. అయితే డెకాయిట్ సినిమాలో శృతిహాసన్ వల్లే ఈమెకు అవకాశం లభించింది. అడివి శేష్ హీరోగా నటించిన ఈ సినిమాలో మొదట శృతిహాసన్ హీరోయిన్ గా ఎంపికయింది. కొంత భాగం షూటింగ్ అయిన తర్వాత కొన్ని కారణాల వల్ల సినిమా నుండి తప్పుకోవడంతో ఆ స్థానంలోకి ఈమె వచ్చి చేరింది. ఇందులో తన అద్భుతమైన నటనతో అందరి దృష్టిని ఆకర్షించింది ఈ ముద్దుగుమ్మ. మృణాల్ ప్రస్తుత సినిమాలు.. ఇక ప్రస్తుతం అట్లీ దర్శకత్వంలో అల్లు అర్జున్ హీరోగా నటిస్తున్న రాకా సినిమాలో కీలక పాత్ర పోషిస్తుంది. అలాగే హిందీలో హై జవానీతో ఇష్క్ హోనా హై అనే సినిమాలో కూడా నటించింది ఈ ముద్దుగుమ్మ . ఇక ప్రస్తుతం పూజా మేరీ జాన్ అనే మరో హిందీ చిత్రంలో నటిస్తోంది.

# బీచ్‌లో మధురిమ బికినీ రచ్చ.. నెటిజన్లు ఫిదా!

టాలీవుడ్‌లో అల్లరి నరేష్ సరసన 'సరదాగా కాసేపు' సినిమాలో హీరోయిన్‌గా నటించి మెప్పించిన అందాల భామ మధురిమ గుర్తుంది కదా! ఆమె అసలు పేరు నైరా బెనర్జీ. సౌత్‌లో స్టార్ హీరోయిన్‌గా రాణించలేకపోయినా, ప్రస్తుతం బాలీవుడ్, ఓటీటీ ప్లాట్‌ఫారమ్‌లలో బిజీగా ఉంటోంది. సోషల్ మీడియాలో ఎప్పుడూ యాక్టివ్‌గా ఉండే ఈ బ్యూటీ, తాజాగా ఇన్‌స్టాగ్రామ్‌లో షేర్ చేసిన కొన్ని బికినీ ఫోటోలు ఇప్పుడు ఇంటర్నెట్‌ను షేక్ చేస్తున్నాయి. ఆ హాట్ ఫోటోల ముచ్చట్లు, ఇప్పుడు చూద్దాం.. టాలీవుడ్ జర్నీ గుర్తుందిగా: నైరా బెనర్జీ తెలుగు ప్రేక్షకులకు 'మధురిమ'గానే బాగా పరిచయం. 2009లో 'ఆ ఒక్కడు' సినిమాతో ఎంట్రీ ఇచ్చింది. ఆ తర్వాత ఆరెంజ్, షాడో, కొత్త జంట, టెంపర్ లాంటి పెద్ద సినిమాల్లో క్రేజీ క్యారెక్టర్స్ చేసింది. 2015లో దోచేయ్ సినిమాలో ఒక స్పెషల్ సాంగ్‌లో మెరిసిన తర్వాత ఈమె టాలీవుడ్‌కు కాస్త దూరమైంది. కానీ, హిందీ ఇండస్ట్రీలో మాత్రం వరుస ఆఫర్లతో దూసుకుపోతోంది. ఆకట్టుకుంటున్న బికినీ లుక్: తాజాగా నైరా గోవా బీచ్‌లో దిగిన కొన్ని కిల్లర్ ఫోటోలను ఇన్‌స్టాలో పోస్ట్ చేసింది. రంగురంగుల ఫ్లోరల్ ప్రింట్ ఉన్న హాల్టర్ స్టైల్ బికినీ టాప్, దానికి మ్యాచ్ అయ్యే స్ట్రింగ్ బాటమ్స్ వేసుకుని ఇసుక తిన్నెలపై అద్దాల నటిలా మెరిసిపోయింది. ఇక తడిసిన జుట్టును వెనక్కి వేసి, సన్ కిస్డ్ గ్లామర్‌తో ఆమె ఇచ్చిన పోజులు కుర్రాళ్ల గుండెల్లో రైళ్లు పరిగెత్తిస్తున్నాయి. క్యాప్షన్ అదిరింది బాసూ: ఈ హాట్ పిక్స్ పోస్ట్ చేస్తూ ఆమె పెట్టిన క్యాప్షన్ కూడా తెగ వైరల్ అవుతోంది. "మషూకా హూ!!! హ్యాండిల్ చేయడం కష్టం కాదు కానీ, మర్చిపోవడం చాలా కష్టం. రెడ్ ఫ్లాగ్ ఆ.. లేక రిలేషన్‌షిప్ గోలా?" అంటూ ఒక క్రేజీ లైన్ రాసుకొచ్చింది. ఇక దీనికి నెటిజన్లు "నువ్వు ఎప్పటికీ రిలేషన్‌షిప్ గోల్స్ క్వీన్‌వే" అంటూ హార్ట్, ఫైర్ ఎమోజీలతో కామెంట్ల వర్షం కురిపిస్తున్నారు. బాలీవుడ్‌లో బ్యాక్ టు బ్యాక్ హిట్స్: ~ాశ్రీంశీ =ఘుఎ - రామ్ చరణ్ పెద్ది.. తెలుగులో ర్యాంపేజ్ ఎలా ఉంది? నైరా కేవలం గ్లామర్ షోకే పరిమితం కాకుండా నటిగానూ ప్రూవ్ చేసుకుంటోంది. రీసెంట్‌గా అశుతోష్ రాణా, అభిమన్యు సింగ్‌లతో కలిసి ఆమె నటించిన బాలీవుడ్ యాక్షన్-కామెడీ మూవీ 'వన్ టూ చా చా చా' రిలీజ్ అయి మంచి హిట్ కొట్టింది. అలాగే 'మై వైఫ్ రెంటెడ్ మీ అవుట్' అనే మినీ టీవీ సిరీస్‌తో పాటు, 'ఖాకీ 2' లాంటి పాపులర్ వెబ్ సిరీస్‌లలో కూడా నటిస్తూ ఓటీటీలో ఫుల్ బిజీగా గడుపుతోంది. ఏదేమైనా, సినిమాల్లో ట్రెడిషనల్ లుక్స్‌తో అలరించిన ఈ మధురిమ.. ఇప్పుడు నైరా బెనర్జీగా బాలీవుడ్‌లో గ్లామర్ అండ్ యాక్టింగ్‌తో సెకండ్ ఇన్నింగ్స్ సూపర్బ్‌గా లీడ్ చేస్తోంది. ఇక వెండితెరపైనే కాదు, సోషల్ మీడియాలోనూ ఈమె రేంజ్ రోజురోజుకూ పెరిగిపోతోంది. మరి ఈ ముద్దుగుమ్మ ముందు ముందు మరిన్ని మంచి ప్రాజెక్టులతో తెలుగులోకి కూడా రీఎంట్రీ ఇవ్వాలని ఆశిద్దాం.

# భక్తితో నిండిన క్షణాలు..తమన్నా ఇంటి ప్రత్యేక పూజ వైరల్!

మిల్కీ బ్యూటీ తమన్నా భాటియా కేవలం వెండితెరపైనే కాదు, నిజ జీవితంలోనూ తన పద్ధతితో అందరి మనసులు గెలుచుకుంటున్నారు. గ్లామర్ ప్రపంచంలో ఫుల్ బిజీగా ఉండే ఈ ముద్దుగుమ్మ.. ఆధ్యాత్మికతకు, భక్తి మార్గానికి కూడా అంతే ప్రాధాన్యత ఇస్తుంటారు. తాజాగా ముంబైలోని తన ఇంట్లో అత్యంత భక్తిశ్రద్ధలతో ఒక ప్రత్యేక పూజను నిర్వహించారు. దీనికి సంబంధించిన ఫోటోలను, ఆ సమయంలో తనకు కలిగిన ఒక మ్యాజికల్ ఫీలింగ్‌ను ఇన్‌స్టాగ్రామ్‌లో పంచుకోగా, అవి ఇప్పుడు నెట్టింట విపరీతంగా వైరల్ అవుతున్నాయి. ఆ విశేషాలేంటో చూసేద్దాం ముంబై వేడిని మాయం చేసిన వర్షం: తమన్నా తన పోస్ట్‌లో ఒక ఆసక్తికరమైన విషయాన్ని పంచుకున్నారు. గత కొన్ని రోజులుగా ముంబైలో ఎండలు దంచికొడుతున్నాయట. దాంతో ఇంట్లో పూజకు వచ్చే బంధువులు, స్నేహితులు అంత వేడిలో ఎలా కూర్చుంటారో అని తమన్నా ఫ్యామిలీ కాస్త కంగారు పడింది. కానీ విచిత్రంగా పూజ జరిగే రోజు తెల్లవారుజామున తమన్నా విండోలోంచి చూసేసరికి వాతావరణం మొత్తం మారిపోయింది. ఇక చల్లని గాలి, చెట్లు ఊగడం, ఒక్కసారిగా వర్షం పడటంతో ముంబైలోని వేడి అంతా మాయమైపోయింది. దీపారాధన చేయకముందే, వర్షం రూపంలో దేవి తమ ఇంటికి వచ్చేసిందని తమన్నా ఎంతో ఎమోషనల్‌గా రాసుకొచ్చారు. లింగ భైరవి దేవి పుణ్య పూజ: ఇషా యోగా సెంటర్‌కు చెందిన వారి ఆధ్వర్యంలో తమన్నా ఇంట్లో 'లింగ భైరవి దేవి పుణ్య పూజ' చాలా ప్రశాంతంగా జరిగింది. పూజ పూర్తయి, మంత్రాలూ ఆగిపోయి, వచ్చిన వాళ్లంతా వెళ్ళిపోయినా.. దేవి విగ్రహం పక్కనే కూర్చుని ఆ ప్రశాంతతను అనుభవించానని తమన్నా చెప్పారు.ఇక ఒక ఆధ్యాత్మిక ప్రక్రియ ఇంట్లోకి వస్తే కేవలం పూజ చేసిన వాళ్లకే కాదు, ఆ ఇంటికి వచ్చే ప్రతి ఒక్కరికీ ఆ పాజిటివ్ ఎనర్జీ తాకుతుందని ఆమె తన భక్తిని చాటుకున్నారు. ట్రెడిషనల్ లుక్‌లో మెరిసిపోయిన మిల్కీ బ్యూటీ: ఈ పూజ కోసం తమన్నా ముంబై వాతావరణానికి తగ్గట్టుగా ఎంతో పద్ధతిగా, సాంప్రదాయ దుస్తుల్లో రెడీ అయ్యారు. ఆమె మెజెంటా-పింక్ కలర్ చేనేత పట్టు శారీ కట్టుకున్నారు. బంగారు జరి బోర్డర్‌తో ఉన్న ఆ చీరలో తమన్నా మహాలక్ష్మిలా మెరిసిపోయారు. ఇక దానికి మ్యాచింగ్ బ్లౌజ్ వేసుకుని.. చేతులకు ఎర్రటి గాజులు, చెవులకు ముత్యాల బుట్టలు పెట్టుకుని సింపుల్‌గా, ఎంతో అందంగా కనిపించారు. ఈ ఫోటోలు చూసిన ఫ్యాన్స్ 'అచ్చమైన తెలుగు లక్ష్మిలా ఉన్నావు' అంటూ కామెంట్స్ పెడుతున్నారు. కెరీర్‌తో పాటు ఆధ్యాత్మికత: సినిమాల్లో ఎంత బిజీగా ఉన్నా కూడా ప్రశాంతత కోసం ఆలయాలను సందర్శించడం, పూజలు, ధ్యానం చేయడం తన జీవితంలో ఒక భాగమని తమన్నా ఎప్పుడూ చెబుతుంటారు. పెద్ద పెద్ద స్టార్స్ లగ్జరీ లైఫ్‌కే ప్రాధాన్యత ఇస్తున్న ఈ రోజుల్లో.. తమన్నా ఇలా సింపుల్‌గా ఇంట్లోనే పూజలు చేస్తూ, భక్తి పారవశ్యంలో మునిగిపోవడం చూసి నెటిజన్లు ఆమెను అభినందిస్తున్నారు. స్టార్ హీరోయిన్ హోదాలో ఉంటూ కూడా భక్తిని, సంస్కృతిని కాపాడుకుంటూ వస్తున్న తమన్నా నిజంగా గ్రేట్. వర్షం రూపంలో దేవి తన ఇంట్లోకి అడుగుపెట్టిందంటూ ఆమె పెట్టిన పోస్ట్ చదువుతుంటేనే మనసుకు ఎంతో ప్రశాంతతను ఇస్తుంది. కొత్త ప్రాజెక్టులతో బిజీగా ఉన్న తమన్నా.. ఈ దేవి ఆశీస్సులతో కెరీర్‌లో మరిన్ని విజయాలు అందుకోవాలని మనమూ కోరుకుందాం.







Editor, Printed, Published and Owned by"MASAPOGU ESWARAIAH ,"H.No - 77/1361-E-2-2-E, Faruk Nagar, (Srinivasa Nagar), Aditya Nagar, Kallur Estate, Kallur(M), Kurnool Dist-518003, Andhra Pradesh, R N I , APTEL 2 0 2 2 / 8 4 0 4 2"Printed at SK PUBLICATIONS, S.NO-46-683-A, BUDHAWARA PETA, KURNOOL DIST-518002, AP. E-mail : akhandabhoomitelugudaily@gmail.com, Cell : +91 9440912389, 9490315559